RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :100 || హైదరాబాద్ || ఆదివారం, మే 18, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# మహిళలే దేశానికి ఆదర్శం

- ఆడ బిడ్డలకు అప్పు ఇస్తే పురోగతి
- కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే మా లక్ష్యం
- "మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు
- రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి
- మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం
- ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం
- అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం
- మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం.



హైదరాబాద్

1971 లో పాకిస్థాన్ తో యుద్ధం జరిగినపుడు, ఇండియా-చైనా యుద్ధం జరిగినపుడు అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని, దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన చిఇ ఊబీఎ విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదు. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. దేశానికి మహిళలు ఆదర్శం. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. మహాలక్ష్మి స్కీమ్ ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం - మిగతా3లో



బిన్‌లాడెన్ హతం తరహాలో

## ఆపరేషన్ సిందూర్

- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు
- భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసింది
- ఉగ్రమూకలకు మాత్రమే నష్టం వాటిల్లింది
- 2011, మే 2న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయి
- "ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది




జూన్ మొదటి వారంలో

## మంత్రివర్గ విస్తరణ

- మంత్రివర్గ విస్తరణపై మహేష్ గౌడ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను కొంతమంది కావాలనే వక్రీకరించారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యం

హైదరాబాద్

మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈనెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో - మిగతా3లో



ఆమ్ ఆద్మీ పార్టీకి

## గట్టి దెబ్బ

- 13 మంది కౌన్సిలర్లు రాజీనామా..
- కొత్త పార్టీ ఏర్పాటు చేస్తామని ప్రకటన
- "ఇంద్రప్రస్థ వికాస్ పార్టీ" పేరుతో కొత్త పార్టీ
- సీనియర్ కౌన్సిలర్ ముఖేష్ గోయెల్ ఈ పార్టీకి సారథ్యం వహించే అవకాశం

## పార్టీ కార్యక్రమాలు జూన్ నుంచి విస్తృతం



- పార్టీ నేతలకు విజయ్ కీలక ఆదేశాలు
- ఈ నెలాఖరులోపు పార్టీ పరంగా కమిటీలు, పదవుల భర్తీ ప్రక్రియలన్నీ పూర్తి
- ఎన్నికలకు మరికొన్ని నెలలు ఉన్న దృష్ట్యా, ఇక ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణ

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ



హైదరాబాద్

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో ట్యాంక్ బండ్ రోడ్డులో శనివారం(మే 17వతేదీ) సాయంత్రం సమయంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు యువత, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తాయి. దీనిలో భాగంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. 'వీరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జై జైలు కొట్టాలి. ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువు, ఆర్థిక శక్తి భారతదేశం. గొప్ప శక్తి ఉన్నప్పటికీ ఏ దేశం పై యుద్ధానికి కాలు - మిగతా3లో

2017 నాటి కేసు.. మంత్రి శ్రీధర్ బాబుపై

## కేసు కొట్టివేత



- కాళేశ్వరం భూ సేకరణ వివాదం కేసులో మంత్రి శ్రీధర్‌బాబుకు ఊరట
- శ్రీధర్‌బాబు సహా 13 మందిపై నమోదైన కేసును కొట్టివేసిన నాంపల్లి కోర్టు
- 2017లో కాంగ్రెస్ నేతలపై కేసు నమోదు చేసిన గత ప్రభుత్వం
- న్యాయమే గెలిచిందని, ఇది రైతుల విజయమని శ్రీధర్‌బాబు వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన వివాదంలో నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. ఆయనతో పాటు మరో 12 మంది కాంగ్రెస్ నాయకులపై 2017లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ తీర్పు వెలువడిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ, ఇది రైతుల విజయమని, చివరికి న్యాయమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. - మిగతా3లో



# సంపాదకీయం

## వారసత్వ సంపదకు నిలయాలు మ్యూజియంలు

### మే 18...అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం

అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం, ప్రతి సంవత్సరం మే 18న నిర్వహించ బడుతోంది. అంతర్జాతీయ స్థాయిలో, సమాజ అభివృద్ధిలో మ్యూజియంల పాత్రపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సంగ్రహాలయం లేదా మ్యూజియం అంటే సమాజా వసరాలకోసం, జన బాహుళ్యానికి ప్రవేశ సదుపాయం కలిగిన సంస్థ. ఇది కళాఖండాలు, కళాత్మక, సాంస్కృతిక, చరిత్రాత్మక లేదా ఇతర వస్తువుల సేకరణ గావి స్తుంది. సంగ్రహాలయాలు మానవ జాతికి సంబంధించిన దృశ్య, అదృశ్య వారసత్వ సంపద విషయాలను భద్రపరుస్తాయి. సేకరించిన వస్తువులను శాశ్వత మైన లేదా తాత్కాలికమైన ప్రదర్శనల ద్వారా ప్రజల వీక్షణకు అందుబాటులో ఉంచుతాయి. మ్యూజియం అనేది మొత్తం ప్రపంచం, పరిణామం, నగరాల సంస్కృతి అభివృద్ధి, మొత్తం దేశాల జీవితం, శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతి, కళ మరియు చరిత్రను గుర్తించగల ఒక ప్రత్యేక భాగం. మ్యూజియంలు మానవ జాతి చరిత్ర, దాని విలువలు మరియు సాంస్కృతిక వారసత్వం యొక్క సంరక్షణ కేంద్రాలు. ఒక నిర్దిష్ట కాలంలో నివసించిన, సృష్టించిన, నాశనం చేయబడిన ప్రతిదీ మ్యూజియం ప్రదర్శనల రూపంలో జాగ్రత్తగా భద్రపరచ బడుతుంది. ప్రజలకు వివిధ అంశాలలో అవగాహన కల్పించ డానికి మ్యూజియం ఒక మార్గంగా నిలుస్తుంది. వాస్తవానికి మ్యూజి యం అనేది లాభాపేక్షలేని, సమాజం, దాని అభివృద్ధికి సేవ చేసే శాశ్వత సంస్థ, ఇది ప్రజలకు ప్రజలకు అందుబాటులో ఉండి, వివిధ అపూర్వ, అపురూప వస్తువులను సేకరిస్తుంది, సంరక్షిస్తుంది, పరిశోధిస్తుంది, వారసత్వాన్ని అందిస్తుంది. ప్రాచీన గ్రీకులు, రోమన్లు ??కళలు, వస్తువులను సేకరించి ప్రదర్శిం చారు. పురాతన కాలంలో లైబ్రరీలు మరియు మ్యూజియంల మధ్య చాలా తక్కువ భేదం ఉండేది.ప్రారంభ సంగ్రహాలయాలు సంపన్న వ్యక్తులు, కుటుంబాలు లేదా కళాసంస్థలు, అరుదైన లేదా ఆసక్తికరమైన సహజ వస్తువులు, కళాఖండాల ప్రైవేట్ సేకరణలుగా ప్రారంభమయ్యాయి. ఒకనాటి రాజభవనాలు కళలు, వారు స్వాధీనం చేసుకున్న ప్రాంతాల నుండి వస్తువులు, ఇతర రాజ్యాల రాయబారుల బహుమతులతో రూపొందించబడిన ఒక రకమైన మ్యూజియంగా కూడా పని చేశాయి. ఫ్రాన్స్‌లో, మొదటి పబ్లిక్ మ్యూజియం పారిస్‌లోని లౌవ్రే మ్యూజియం, 1793 లో ఫ్రెంచ్ విప్లవం సమయంలో ప్రారంభించ బడింది. బ్రిటీష్ మ్యూజియం 19వ శతాబ్దంలో బాగా ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వ సెలవు దినాలలో బ్రిటిష్ మ్యూజియాన్ని సందర్శించే అవకాశం కల్పించారు. నెపోలియన్ ఐరోపాలోని గొప్ప నగరాలను జయించగా , ఆయన అక్కడి కళా వస్తువులను స్వాధీనం చేసు కున్నాడు. అలా సేకరణలు పెరిగాయి. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభా నికి ముందే యునైటెడ్ స్టేట్స్‌లో విశ్వ విద్యాలయాలు వినూత్న పరిశోధనలకు ప్రాథమిక కేంద్రాలుగా మారాయి. అనేక దేశాలలో ప్రకృతి వైపరీత్యాలు , యుద్ధం , తీవ్రవాద దాడులు లేదా ఇతర పరిస్థితుల కారణంగా మ్యూజియం లలో నిల్వ చేయబడినసాంస్కృతిక ఆస్తికి ముప్పు వాటిల్లింది. 1946లో కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ "ఐ కామ్" (%×జూవీ%) అనే ప్రత్యేక సంస్థ స్థాపించబడింది. వందకు పైగా దేశాల ప్రతినిధులు ఇందులో చేరారు. అప్పుడు, 11వ సాధారణ సమావేశంలో, సోవి యట్ ప్రతినిధి బృందం అంతర్జా తీయ మ్యూజియం దినోత్సవాన్ని మే 18న జరుపుకావాలని నిర్ణయించారు. సోవియట్ యూనియన్ తో సహా 115 కంటే ఎక్కువ దేశాల ప్రతినిధులు వెంటనే కౌన్సిల్ చేరాయి. సోవియట్ యూనియన్ చొరవతో ఐకామ్ 1977లో ప్రపంచ మ్యూజియం దినోత్సవాన్ని నిర్వహించింది. 1978లో తొలిసారిగా వేడుకలు ప్రపంచం లోని 150 దేశాలలో విస్తృతంగా జరిగాయి. ప్రజల మధ్య సాంస్కృ తిక మార్పిడి, పరస్పర సహకారం, శాంతి పట్ల అవగాహన కల్పించేం దుకు ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ (ఐకామ్) సర్వప్రతినిధి సభ తీర్మానం ప్రకారం ఏటా మే నెల 18వ తేదీని అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంగా జరుపుకోవాలని 1977లో నిర్ణయించారు. మ్యూజియం నిపుణులు ప్రజలను కలవడానికి, మ్యూజియంలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారిని తెలియ చేయడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడింది. 1978 నుండి, అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని రష్యాతో సహా, ఉక్రెయిన్, బెలారస్, జర్మనీ, ఫ్రాన్స్, గ్రేట్ బ్రిటన్‌తో సహా ప్రపంచంలోని 150 కంటే ఎక్కువ దేశాలలో మే 18 న అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం జరుపు కుంటున్నారు. 2009లో ఎక్కువ మందిని దృష్టిని ఆకర్షించింది. 2009లో జరిగిన అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం వేడుకల్లో 90కి పైగా దేశాలలో 20,000 మ్యూజియంలు వివిధ కార్యక్రమా లను నిర్వహించింది. 2010లో 98 దేశాలు, 2011లో 100 దేశాలు, 2012లో 129 దేశాలలో 30,000 మ్యూజియంలు ఈ వేడుకలో పాల్గొన్నాయి. 2011లో ఈ దినోత్సవ అధికారిక పోస్టర్ 37 భాషలలోకి అనువదించ బడింది. 2012 నుండి ఈ సంఖ్య 38కి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్ట్ మ్యూజియంలు,నేచురల్ హిస్టరీ మ్యూజియంలు, సైన్స్ మ్యూజి యంలు, వార్ మ్యూజియంలు, పిల్లల మ్యూజియం లతో సహా అనేక రకాల మ్యూజియంలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియమ్స్ ఐకామ్ ప్రకారం , 202 దేశాలలో 55,000 కంటే ఎక్కువ మ్యూజియంలు ఉన్నాయి.

# నీటి పారుదల రంగానికి కె.ఎల్.రావు ఎనలేని సేవలు

### -మే 18... డాక్టర్ కానూరి లక్ష్మణరావు వర్ధంతి



నీటిపారుదల రంగంలో అపర భగీరథుడిగా కీర్తించబడే తెలుగు ప్రజలు గర్వించ దగిన డా. కానూరి లక్ష్మణరావు (జూన్ 6, 1902 – మే 18, 1986) భారత దేశం లోనే గాక ప్రపంచ వ్యాప్తంగా నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన పనులు చేసిన గొప్ప ఇంజనీరు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తర్వాత గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. 1902 జూలై 14న కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామంలో జన్మించిన కె.ఎల్.రావు మద్రాసు విశ్వ విద్యాలయములో ఇంజ నీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఇంజ నీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ జిల్లా బోర్డు అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేశారు. తదనంతరం రంగూన్ కూడా ఉద్యోగం చేశారు. కొంత కాలం తర్వాత రావు గారు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధ కుడిగా చేరారు. ఇంగ్లండ్ లోని బర్మింగ్ హెూమ్ విశ్వ విద్యాలయం నుండి 1939 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. కొంత కాలం పాటు ఇంగ్లాండ్ లో ప్రొఫెసర్ గా పనిచేసిన ఆయన 1946లో భారత దేశం తిరిగి వచ్చి మద్రాసు ప్రభుత్వంలో డిజైన్ ఇంజనీర్ గా చేరారు. 1950 – 54 మధ్యకాలంలో భారత ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్ గా పని చేశారు. ప్రభుత్వంలో ఇంజనీర్ గా పని చేస్తున్న సమయాన, దేశం లోని అనేక నీటిపారుదల ప్రాజెక్టు లకు నమూనాలు తయారు చేశారు. నాగార్జునసాగర్, పులిచింతల, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ఎన్నో సుప్రసిద్ధ నీటిపారుదల పథకాలకు రూపకల్పన చేశారు. గంగా, బ్రహ్మపుత్ర తదితర నదుల వరదల నివారణకై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. అందులో భాగంగానే గాంధీ సాగర్ , జవహర్ సాగర్ రాణాప్రతాప్ సాగర్ వంటి నిర్మాణాలు సిద్ధం చేశారు. . నాటి ప్రభుత్వం నాగార్జున సాగర్, భాక్రానంగల్ ప్రాజెక్ట్, హిరాకుడ్ ప్రాజెక్ట్ విషయంలో పిలిపించిన విదేశీ ఇంజనీర్లు కూడా రావు ను సంప్రదించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. ఇంజనీరింగ్ విషయాలకు సంబంధించి ఈయన రాసిన "ఇండియాస్ వాటర్ వెల్త్" అనే పుస్తకం నేటి తరాల శాస్త్రవేత్తలకు ప్రామాణిక గ్రంథంగా ఉంది. ఉద్యోగ విరమణ అనంతరం నాటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి పిలుపు మేరకు 1962, 1967 ,1971 లో విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలిచారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ, నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా పని చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే గంగా బ్రహ్మపుత్ర నదిలో వర్షాకాలంలో చేరుతున్న నీటిని నిల్వ ఉంచి భారతదేశంలో క్షామ ప్రాంతాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నీటి సౌకర్యం కల్పించే "నేషనల్ వాటర్ గ్రిడ్" పథకానికి రూపకల్పన చేశారు. 1963లో పద్మభూషణ్, రూర్కీ, ఆంధ్రా మరియు జే ఎన్ టీ విశ్వ విద్యాలయాల డాక్టరేట్లు పొందారు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్, అలాగే ఆల్ ఇండియా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సాయిల్ మెకానిక్స్ అండ్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్ (ఆసియా) వైస్ ప్రెసిడెంట్ గా, రంగూన్ (బర్మా, ఇప్పుడు మయన్మార్)లో ప్రొఫెసర్‌గా, యునైటెడ్ కింగ్‌డమ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. ఇంజనీరుగా చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కా రం లభించింది. ఆయన జ్ఞాపకార్థం పులిచింతల ప్రాజెక్టుకు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామ కరణము చేయబడింది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇదే ప్రథమం. 1986 మే 18 న 84 సంవత్సరాల వయసులో మృతి చెందారు.

# హెచ్ఐవి-ఏయిడ్స్‌కు టీకా వచ్చిందా !

### (18 మే "ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం" సందర్భంగా)

ఏయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో–డెఫిసియన్సీ సిండ్రోమ్) వ్యాధికి కారణమైన హెచ్ఐవి (హూమన్ ఇమ్యూనో వేరస్) వైరస్ బయట పడి 30 ఏండ్లు అయ్యింది. హెచ్ఐవి–ఏయిడ్స్‌కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం సత్యదూరంగానే కనిపిస్తున్నది. హెచ్ఐవి–ఏయిడ్స్ నేటికీ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీజిస్తున్నది. నేటికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్ఐవి–ఏయిడ్స్ రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విషవలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి. నేడు హెచ్ఐవి సోకిన వారికి "ఆంటీ–రిట్రో వైరల్ థెరపీ" అందుబాటులో ఉన్నప్పటికీ పూర్తి స్థాయి హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా మాత్రం నేటికీ అందుబాటులోకి రాలేదు. ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం: హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా ప్రాధాన్యాన్ని గుర్తించిన నాటి అమెరికన్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ చొరవతో 1998 నుంచి ప్రతి ఏట 18 మే రోజున "ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం" లేదా "ప్రపంచ హెచ్ఐవి టీకా అవగాహన దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. 18 మే ఒక ప్రపంచ ఏయిడ్స్ టీకా దినమా కాదు, హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడానికి మరోసారి పునరంకితం కావలసిన సందర్భమనివతెలుసుకోవాలి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా సుసాధ్యం కావడానికి పరిశోధకులు, వైద్య వృత్తి నిపుణులు, క్లినికల్ రడపరీక్షల విభాగాలు, పౌర సమాజం సమైక్యంగా నిలువవలసిన అవసరాన్ని గుర్తు చేస్తున్న ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం మన సహకారాన్ని కోరుతున్నది. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించే ప్రయత్నాలు – ప్రధాన సవాళ్లు: నేటికీ హెచ్ఐవి–ఏయిడ్స్ రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్సియా, పార్కిన్సన్, అస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు, ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్‌కు టీకాను రూపొందించడానికి ప్రధాన అడ్డుగా నిలుస్తున్నది హెచ్ఐవి వైరస్ త్వరగా మ్యుటేషన్ కావడమనే లక్షణమే అని గమనించాలి. అయినప్పటికీ ఎంఆర్ఎన్ఎ, బిఎన్ఎబిఎస్, మెసాయిక్, విఆర్‌సి01, ఎఎంపి ట్రయల్స్ లాంటి పద్ధతుల ద్వారా హెచ్ఐవి–ఏయిడ్స్ ఆరోగ్య సమస్యకు టీకాలను రూపొందించా ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి. శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, హెచ్ఐవి–ఏయిడ్స్ పట్ల నెలకొన్న అపోహలను రూపు మాపడం, రోగులకు భరోసా కల్పించడం, హెచ్ఐవి–ఏయిడ్స్ పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి. హెచ్ఐవి–ఏయిడ్స్‌కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు లేదా టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం ఇవ్వడం జరుగుతోంది. నేడు శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు, క్లనికల్ పరీక్షల విభాగాలకు సవాళుగా నిలుస్తున్న హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా కలలు త్వరలోనే సుసాధ్యం కావాలని, హెచ్ఐవి–ఏయిడ్స్ మరణాలు లేని ప్రపంచం రావాలని కోరుకుందాం, మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్ఐవిని అడ్డుకొని, ఏయిడ్స్‌కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం.

# తెలుగులో తొలి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త కొమర్రాజు

### మే 18... కొమర్రాజు లక్ష్మణరావు జయంతి



తెలుగు పాఠకులలో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని గురించి వినని వారుండరు. చారిత్రక గ్రంథ రచనకు అనేక మందిని ప్రోత్సహించిన, వెలువరించిన సంస్థ అది. ఆ సంస్థకు వ్యవస్థాపకుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు. బహుభాషా పండిత్యానికి, మేధోనైశిత్యానికీ, చారిత్రక పరిశోధనకీ, పరిశీలనా దృష్టికీ ఆయన నిలువుటద్దం. యావజ్జీవితాన్ని చారిత్రక పరిశోధనకు ఆయన అంకితం చేసిన కృషీ వలుడు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877 – జూలై 12, 1923) తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త, విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన విజ్ఞానవేత్త. ఎందరో సాహితీ మూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన గొప్ప వ్యక్తులలో లక్ష్మణరావు ఒకడు. లక్ష్మణరావు సంఘ సంస్కరణాభిలాషి, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహం, భోగం మేళాల నిషేధం, అస్పృశ్యతా నివారణ, సముద్రయానం, అంతశ్శాఖా వివాహం వంటి వాటిని ప్రోత్సహించాడు. స్త్రీలలో విద్యాభివృద్ధికి తన సోదరి అచ్చమాంబతో కలసి ప్రయత్నించాడు. రాత్రిళ్ళ హరిజనులకు విద్య నేర్పే కార్యక్రమంలో పాల్గొన్నాడు. 1877 మే 18న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలలో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యను భువనగిరిలో పూర్తిచేశాడు. అక్కా, బావల వద్ద నాగపూరులో ఉంటూ మరాఠీ భాషను నేర్చుకున్నాడు. 1900 సంవత్సరంలో బి.ఎ. పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఎ.లో ఉత్తీర్ణుడ య్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఆంగ్లం, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్య తను సంపాదించాడు. విద్యాభ్యాస మైనాక మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించగా, రాజా ప్రోత్సాహం వల్ల సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, ఆర్థిక సహాయాన్ని పొంది, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయ గలిగాడు. కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి వంటివారితో కలసి హైదరాబాదు లోని నాటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగృహంలో 1901 సెప్టెంబర్ 1 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమును స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగుపరచడమే ముఖ్యోద్దేశ్యంగా అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. అలాగే లక్ష్మణరావు, నాయని వేంకటరంగారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రావిచెట్టు రంగారావు వంటివారు 1906 లో హైదరాబాదులో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపించారు. తద్వారా 1906 – 1910 మధ్యకాలంలో మండలి 30 పైగా గ్రంథాలను ప్రచురించడం జరిగింది. గ్రంథాలన్నింటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు పాత్ర మరువ లేనిది. 1922 డిసెంబర్ 27 న హైదరాబాదులో లక్ష్మణరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు కలసి ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించారు. తెలంగాణ శాసనాలు, షితాబుఖాను చరిత్ర మొదలైన గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించింది. తరువాత దీనిని లక్ష్మణరాయ పరిశోధక మండలిగా మార్చారు. 1916 కొవ్వూరులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించినవారిలో లక్ష్మణరావు ఒకడు. మొదటినుండి యావజ్జీవ సభ్యుడుగా ఉండడమే కాకుండా, కొంతకాలం దానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒకయెత్తు, విజ్ఞాన సర్వస్వం ఒక్కటీ ఒకయెత్తు. బ్రిటిష్ ఎన్సైక్లోపీడియా తరహాలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగువారికి పంచాలని, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912–13 కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకొన్నాడు. తాను ప్రధాన సంపాదకునిగానే కాదు, ప్రధాన రచయితగా కూడా పనిచేశాడు. లక్ష్మణరావే ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతివిషయాన్ని కూలంకషంగా పరిశోధించి, సమగ్రమైన స్వతంత్ర వ్యాసంగా వ్రాసేవాడు. మొదట 'అ'కారాదిగా నెలకు నూరు పేజీల చొప్పున దీనిని వెలువరించారు. రేయింబవళ్ళు శ్రమించి, మూడు సంపుటములు ప్రచురించారు. ఇందులో విజ్ఞాన శాస్త్రము, భాష, ఖగోళ శాస్త్రము, చరిత్ర, కళ వంటి వివిధ విషయాలపై ఉన్న నూరు వ్యాసాలలో ఆయన స్వయంగా 40 వ్యాసాలను కూర్చాడు. అథర్వవేదం, అద్వైతం, అభిజ్ఞాన శాకుంతలం, అలంకారాలు, అష్టాదశ మహాపురాణాలు, అట్ట బైండు, అష్టాధ్యాయి వంటి ఎన్నో వైవిధ్యమైన విషయాలపై ఆయన వ్యాసాలు వ్రాశాడు. "అ"కారంతో మూడు సంపుటాలు పూర్తిచేసిన తరువాత "ఆంధ్ర" సంపుటాన్ని తయారు చేసే పనిలో లక్ష్మణరావు రాత్రింబవళ్ళు శిలాశాసనాలు, ఇతర గ్రంథాల పరిశోధనలో గడిపాడు. ఆ సమయంలో ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉధృతమై, మదనపల్లెలో కొంతకాలం విశ్రాంతి తీసుకొని మళ్ళీ మద్రాసు వచ్చాడు. ఆంధ్ర సంపుటం వ్రాయడానికి శాసనాలు పరిశీలిస్తూనే 1923 జూలై 12 న 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు మరణించిన ఇంటిలో, అదే గదిలో లక్ష్మణరావు కూడా మరణించడం గమనార్హం.

# మహిళలకు స్ఫూర్తి ప్రదాత సూర్యదేవర రాజ్యలక్ష్మి

### మే 18...సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి జయంతి




శతాబ్దాల శ్వేత జాతీయుల పాలనలో అష్టకష్టాలు అనుభవించి, ఆంగ్లేయుల దాస్య శృంఖలాలను తెంచుకునేందుకు ఎందరో పోరాట పటిమను, తెగువను చూపించారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. తమ సర్వస్వం స్వాతంత్ర సాధనకోసం త్యాగం చేసిన వారు ఎందరో ఉండగా, మగవారితో సమానంగా కొంతమంది మహిళలు కూడా తెగించి స్వేచ్ఛా భారతం కోసం పోరాటం సల్పిన ఘన చరిత్ర ఉంది. సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు అధిక ప్రాముఖ్యత ఇచ్చే రోజుల్లో మహిళలు స్వతంత్ర పోరాటంలో పాల్గొని భారతదేశ పౌరుషాన్ని చాటిన సందర్భాలు మరచ పోలేనివి. తాము అబలలము కామని, త్యాగాలకు వెరవమని నిరూపించి, తెగించి బ్రిటీషర్లతో పోరాడారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాము లయ్యారు. అలాంటి వారిలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సేవకురాలు సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి ముఖ్యులు. సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి (మే 18, 1914 – ఆగష్టు 8, 2010) కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరుల పాడులో మే 18, 1914లో వాసిరెడ్డి సీతారామయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ఆమె గురువు అతను కవి, పండితుడు జంగా హనుమయ్య చౌదరి ఉత్తమ విషయ పరిజ్ఞానాన్ని బోధించి, విద్వత్తు కలిగించారు. సూర్య దేవర నాగయ్యతో రాజ్యలక్ష్మి దేవికి పదేళ్ళ వయస్సులో వివాహమై, ఆమెక 16 ఏళ్ళకు అత్తవారింటికి వచ్చేవరకు విద్యా వ్యాసంగాలు కొనసాగించారు. వీరులపాడులో గ్రంథాలయాన్ని వినియోగించుకుని, తాపీధర్మారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, త్రిపురనేని రామస్వామి చౌదరి వంటి సంఘ సేవకులు రచించిన గ్రంథాలను రాజ్యలక్ష్మీదేవి ప్రతి రోజూ తెచ్చుకుని చదివి అవగాహన చేసుకునేవారు. ఇవన్నీ ఆమెలో స్వతంత్ర్య భావాలను, స్వేచ్ఛాభిలాషను పెంచాయి. 1920లో గాంధీజీ ఇచ్చిన పిలుపు విని దేశసేవకు నడుం బిగించారు. 1930లో ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొనాలని అనుకున్నా, ఆమె జెట్కలుశిక్ష అనుభవించటానికి, సత్యాగ్రహం చేయటానికి భర్త, ఇంట్లో పెద్దలు అంగీకరించలేదు. రాట్నంపై నూలు వడకటం, హిందీ నేర్చుకోవటం, ఖాదీధారణ అక్కడ పరిపాటి. ఉద్యమం ప్రచారం చేస్తూ రాజ్యలక్ష్మీదేవి దగ్గర బంధువెట్కన అన్నపూర్ణమ్మతో శాసనోల్లంఘన చేయతల పెట్టారు. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ శాసనధిక్కార నినాదాలు ఊరేగింపుగా వెళ్లగా పోలీసులు అరెస్టు చేశారు. శిక్ష గురించి న్యామూర్తుల ఇళ్ళలో సైతం స్త్రీలు వీరికి అండగా నిలవడంతో ఆ శిక్ష రద్దు చేసి నామమాత్రపు శిక్షను విధించగా, రాజ్యలక్ష్మీదేవిని రాయవేలూరు జెట్కలుకు తరలించారు. రాజ్యలక్ష్మి ఖాదీ ప్రచారం, మహిళా ఉద్యమం, రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కష్టపడి చదివి రాష్ట్రభాష పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అస్పృశ్యతా నివారణ కోసం ఆమె తన వంతు కృషి చేశారు. హరిజన స్త్రీలను అందరితో పాటు గౌరవించేవారు. 1940లో వ్యక్తి సత్యాగ్రహం ఆరంభమైంది. గుంటూరు జిల్లాలో ఆ సత్యా గ్రహం చేయడానికి అనుమతి లభించిన తొలిస్త్రీ రాజ్యలక్ష్మి. 1941 జనవరి 30లో బాపట్ల తాలూకాలోని బ్రాహ్మణ కోడూరులో ఆమె సత్యాగ్రహం చేశారు. పోలీసులు అరెస్ట్ చేసి, రెండు నెలల జెట్కలు శిక్ష, వందరూపాయల జరిమానా విధించారు. ఆమె జెట్కల నుండి విడుదలెట్క మద్రాసులోని ఆంధ్ర మహిళా సభకు చేరుకున్నారు. తరువాత తెనాలి వెళ్ళి ట్యుటోరియల్ కాలేజిలో చేరి బెనారస్ మెట్రిక్యు లేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఆమె చేబ్రోలు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉండి మహిళా భ్యున్నతికి దేశాభ్యు దయానికి పాటు పడ్డారు. క్విట్ఇండియా ఉద్యమంలో రాజ్యలక్ష్మీదేవిని శాసనధిక్కార శాఖ సభ్యురాలిగా నియమించారు. ఆమె రహస్యంగా జిల్లాలన్నీ తిరిగి ప్రజలచే శాసన ధిక్కారం చేయించారు. పోలీసుల నుండి ఆమెను దేశభక్తులు కాపాడేవారు. రాజ్యలక్ష్మీదేవి 1941లో చేబ్రోలులో జాతీయ మహిళా విద్యాలయాన్ని స్థాపించా రు. ఆ తరువాత అక్టోబరు 1945లో ఆంధ్ర రాష్ట్ర మహిళా రాజకీయ పాఠశాలను ప్రారంభించారు. భారత దేశానికి 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం సిద్ధించినా, నెట్కజాము ఏలుబడిలో ఉన్న వారికి విముక్తి కలగలేదు. రాజ్యలక్ష్మీదేవి విరాళాలు, చందాలు పోగుచేసి నెట్కజాం వ్యతిరేక పోరాట నాయకు లకు తమ సంఘీభావాన్ని తెలిపా రు. రాజ్యలకీదేవి వ్యక్తి గతంగా నెట్కజాం వెళ్ళి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాదు సంస్థానం స్వతంత్ర భారత దేశంలో విలీనమయ్యే వరకు ఆమె అక్కడి వారితో కలసి పోరాటం సాగించారు. 1950లలో తెలుగు దేశం అనే పత్రిక నడిపారు. మహిళాభ్యుదయ సంస్థలో మల్లాది సుబ్బమ్మ తదితరులతో కలిసి మద్యపానానికి వ్యతిరేకముగా పోరాటం చేశారు. రాజ్యలక్ష్మి ఆగష్టు 8, 2010 న మరణించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

**-సన్నధాన్యం దిగుమతిలో ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్స్ పై చర్యలు.**
**-ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిసిఓ నీరజ.**



ఖానాపురం మే 17 (వుదయం ప్రతినిధి) రోజురోజుకు మారుతున్న వాతావరణంతో పాటు ముందస్తుగా వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిసిఓ నీరజ కొనుగోలు ఇన్చార్జిలను ఆదేశించారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యాడ్ ఆవరణలోని కొనుగోలు కేంద్రాన్ని డిసిఓ సందర్శించి మాట్లాడుతూ కొనుగోలు వేగవంతం చేయాలని కాంటాలు అయినా వరి ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కొనుగోలు ఇన్చార్జిలను ఆదేశించారు. వరి ధాన్యం దిగుమతిలో శ్రీనివాస పారాబైల్ రైస్ మిల్ తో పాటు మరి కొంతమంది రైస్ మిల్లర్స్ రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్నారకం ధాన్యం దిగుమతిలో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు డిసిఓ దృష్టికి సొసైటీ సీఈవో ఆంజనేయులు తీసుకెళ్లారు. రైతుల వరి ధాన్యం దిగుమతిలో ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్స్ పై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే విధంగా చేస్తానని డిసిఓ కొనుగోలు ఇన్చార్జిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సీనియర్ ఇన్స్పెక్టర్ మనోహర్, సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, సిబ్బంది వినయ్, వీరేశ్ రైతులు మగ్రి రామస్వామి, పెంతల కొమురయ్య, హమాలీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతి. శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.



ఖానాపురం మే 17 (వుదయం ప్రతినిధి) మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోయిన శీను(45) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకుబ్ పాషా, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు నేలమగ్రి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జి వేల్పుల లింగయ్య, నాయకులు ఎగ్రబెల్లి మల్లయ్య, సీమల సత్య%శీ%, వల్లెపు కుమార్, బత్తిని నరసయ్య, వంగ మల్లేష్, బోయిన వినోద్ కుమార్, గుండు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన లింగాల కమల్ రాజు



మధిర, మే 17 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో పలువురిని పరామర్శించిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్,మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు. శనివారంపట్టణంలోని గ్రంధి స్వామి,మోదుగు నారాయణ అనారోగ్యంతో ఉండగా వారిని పరామర్శించారు. అనంతరం పసుపులేటి నాగరాజు కుమారుడు సాయి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మధిర మాజీ జెడ్పిటిసి మూడు ప్రియాంక వారి అత్త ఇటీవల అనారోగ్యంతో ఉండటంతో పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్తవరపు ప్యారి లంకె మల్ల నాగేశ్వరరావు వీరంశెట్టి సీతారామయ్య నాగులవంచ రామారావు ఎస్ కే సైదా చీదిరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ శిబిరం



నాగర్ కర్నూల్ మే 17(వుదయం ప్రతినిధి) రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం నాడు పారా లీగల్ వాలంటీర్లకు జిల్లా కోర్టు ప్రాంగణంలో శిక్షణ శిబిరం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డి రమాకాంత్ హాజరై మాట్లాడుతూ మీరు మన నాగర్ కర్నూల్ జిల్లాలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు సమాజానికి అన్యాయం జరిగే సందర్భాల్లో మీరు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తరఫున అవగాహన కల్పించాలని అన్నారు మన జిల్లాలో చాలావరకు గ్రామీణ ప్రాంత ప్రజలు ఉన్నారు సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే మా సంస్థ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తాం అన్నారు మారుమూల గ్రామం వరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని మా సంస్థకు తెలియజేయగలరు జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ అథారిటీ నసీం సుల్తానా మాట్లాడుతూ మనది వ్యవసాయ ఆధారిత ప్రాంతం రైతుల్లో ఎరువులు విత్తనాలు పురుగుమందులు మార్కెటింగ్ మొదలైన విషయాల్లో రైతులకు తగు సూచనలు ఇవ్వవలసిందిగా కోరారు కొన్ని సందర్భాల్లో మైనర్ బాలికలకు వివాహాలు జరుగుతున్నాయి అటువంటి వాటిని మా సంస్థ దృష్టికి తీసుకు వస్తే తగు చర్యలు తీసుకుంటాం అని అన్నారు 14 సంవత్సరాలు నిండే వరకు ప్రతి బాల బాలికలు బడిలో చదివే విధంగా కృషి చేయాలి అన్నారు కొంతమంది తల్లిదండ్రుల పోషణను పట్టించుకోని కుమారుల గురించి మా సంస్థకు దరఖాస్తు ఇస్తే వారికి తగిన న్యాయం చేస్తామని అన్నారు ఏమైనా న్యాయ సంబంధ సమస్యలు ఉన్నట్లయితే 15100 కు ఫోన్ చేస్తే తగిన సలహాలు ఇస్తామన్నారు ఈ కార్యక్రమంలో ప్యారా లీగల్ వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# రెస్టారెంట్ బేకరీలు టిఫిన్ సెంటర్లలో తనిఖీలు జరిమానాలు...

**-ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు...**
**-మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్**



కోరుట్ల మే 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో గల పలు రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లలో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీనపరచుకొని సుమారు 23 వేల రూపాయల జరిమానా విధించడంతోపాటు పొట్ట సంచులు వాడాలని తెలిపారు అనంతరం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్ ను పట్టణంలో పూర్తిస్థాయిలో నిషేధించాలని లేనియెడల భారీ జరిమాణాలు విధించడంతోపాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని తెలిపారు వ్యాపార కార్యకలాపాలలో వెలువడిన చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం 2019 చట్టప్రకారం జరిమానా విధించబడునన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ బాలె అశోక్ రికార్డ్ అసిస్టెంట్ జగదీష్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ జి మహేష్ మున్సిపల్ సిబ్బంది రాజు జవాన్ రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి మే 17(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్, పలిమెల మండలాలకు సంబంధించిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహాదేవపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండల రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పలిమెల మండల రైతులు రైతు వేదిక భవనంలో కొనసాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ సేవలు అందుకోవాలని కోరారు రైతు వారిగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని దేశంలోని ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు గుర్తింపు ఇచ్చినట్టుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్యలో యూనిక్ కోడ్ ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటరైజ్ చేయాలనే సంకల్పంతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు భూమి ఉన్న ప్రతి రైతు తనకున్న భూములకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడుత లబ్ది పొందుటకు ప్రమాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తప్పనిసరిగా వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

# రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు...



జగిత్యాల మే 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొమ్ములేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు జగిత్యాల మున్సిపల్ పరిధిలో నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక సదుపాయాల కల్పనకు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ వినతి మేరకు నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో విద్యుత్ సదుపాయం డ్రైనేజీ సెప్టిక్ ట్యాంక్ తాగునీటి సదుపాయం కల్పించిన సందర్భంగా మంత్రిని శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి ధన్యవాదాలు తెలిపిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో రాజు వరుణ్ భూషణం జగదీష్ గంగాధర్ వేణు గోపాల్ లావణ్య తిరుమల సుజాత తదితరులు పాల్గొన్నారు

# దొరికిన గోల్డ్ చైన్ తిరిగి అప్పగింత...

**-మానవతా దృక్పథంతో దొరికిన గోల్డ్ చైన్ అందజేత**
**-గోల్డ్ చైన్ తిరిగి ఇచ్చిన స్వప్నని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన విడిసి సభ్యులు**



కోరుట్ల మే 17 (వుదయం ప్రతినిధి) ఇటీవల జరిగిన దుంపేట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి జాతర మహోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన వ్యక్తి గోల్డ్ చైన్ మిస్ అయింది చింతకుంట కి చెందిన లోక స్వప్న కు ఇట్టి గోల్డ్ చైన్ దొరకడంతో వారు మంచి మనసుతో కథలాపూర్ పోలీస్ శాఖ విడీసీ సభ్యుల ఆధ్వర్యంలో తిరిగి ఇవ్వడం జరిగింది దొరికిన గోల్డ్ చైన్ను తిరిగి ఇచ్చిన స్వప్నకు దుంపేట బీడీసీ సభ్యులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు చింతకుంట మాజీ సర్పంచ్ బైర మల్లేష్ యాదవ్ కోదూరి రాజన్న ఉద్దుల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణారావు



కోరుట్ల మే 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జగిత్యాల పట్టణ వైద్య కళాశాల అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# మే 19న జరిగే రైతాంగ సదస్సు ను జయప్రదం చేయండి: తెలంగాణ రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య



మధిర మే 17 (వుదయం ప్రతినిధి) ఎగ్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూరైతంగ సమస్యలు పరిష్కారం కోసం ఈనెల మే19న ఉదయం 10 గంటలకుఎగ్రుపాలెం మండల%శీ% స్థానిక సర్దార్ జమలాపురపు కేశవరావు మెమోరియల్ జూనియర్ కాలేజి నందు నిర్వహిస్తున్నామని ఈ సదస్సు కు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధినేని రమేష్ ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి బోంతు రాంబాబు, రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్,రైతు సంఘం నాయకులు మడిపల్లి గోపాలరావు హాజరవుతున్నారు. కావున రైతంగం రాజకీయ పార్టీలకు అతీతంగా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గామసు జోగయ్య, వెంకట రామయ్య,వేముల నాగేశ్వరావు, వెంకటేశ్వరరావు, గౌగ్రాజు రాములు, విరంకి శ్రీను, సామ్రాజ్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# బైక్ పై జిల్లా కలెక్టర్ ఎస్పీ ట్రాఫిక్ నియంత్రణలో నిమగ్నమై సేవలు





జయశంకర్ భూపాలపల్లి మే 17(వుదయం ప్రతినిధి) రాకపోకల అంతర్యం ఏర్పడడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ట్రాఫిక్ నియంత్రణలో నిమగ్నమై ప్రజలకు సేవలందించారు సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మూడో రోజున కాళేశ్వరానికి భక్తుల రద్దీ తీవ్రంగా పెరిగింది. వీకెండ్స్ కావడంతో వాహనాల్లో భారీగా భక్తులు కాళేశ్వరం చేరుకుంటున్నారు. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం మధ్య లో గల రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ లు బైకుపై తిరుగుతూ వాహనాలను పంపించే పనిలో నిమగ్నం అయ్యారు వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకుంటున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి ఈదురు గాలులు రావడంతో పుష్కర ఘాట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతులను పునరుద్దరించే పనిలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు నిమగ్నం అయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించారు. అర్ధరాత్రి వచ్చిన ఈదురు గాలుల కారణంగా టెంట్లు నేలకూలిపోగా వాటిని సవరించే పనులను అర్ధరాత్రి నుండి ప్రత్యక్షంగా కలెక్టర్, ఎస్పీలు హాజరయ్యారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయన్న సమాచారం అందుకున్న జిల్లా ఉన్నతాధికారులు ఇద్దరు తమ కాన్వాయిలను పక్కన పెట్టి బైకుపై తిరుగుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టించారు. శని, ఆది వారాల్లో భక్తుల రద్దీ తీవ్రంగా ఉంటుందని అంచనా వేసి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మరోవైపు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే తమ కాన్వాయ్ లను పక్కకు పెట్టి ద్విచక్ర వాహనంపై ట్రాఫిక్ నియంత్రిస్తూ అందించిన సేవలకు భక్తులతో పాటు ప్రజలు కలెక్టర్ ఎస్పీ సేవలను అభినందించారు.

# పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన కార్యవర్గ ఏర్పాటు.

**-అధ్యక్షుడిగా అరుణ ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు.**



పరకాల మే 17 (వుదయం ప్రతినిధి): పరకాల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్స్ పేస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీని, కోశాధికారి గా మల్లికార్జున ట్రేడర్స్ ఎగ్ర లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనఅధ్యక్షులు గందే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నా మీద నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లు కి ఎల్లవేళలా రుణపడి ఉంట్టు తను నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను శిరసా వహిస్తూ వరంగల్ జిల్లా మరియు పరకాల పట్టణ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నాతోటి వ్యాపారస్తులకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలయ జేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం మరియు పరకాల పట్టణ ఫర్టిలైజర్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# వుదయం కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి మే 17(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం లో జరిగే సరస్వతి పుష్కరాలకు సంబంధించి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు సాధువులకు తప్పని ప్రవేశ రుసుము.? అనే కథనం వుదయం పత్రిక లో శనివారం ప్రచురణ కావడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించారు సరస్వతి పుష్కరాలు సందర్భంగా కాలేశ్వరం విచ్చేసే భక్తుల వాహనాలకు టోల్గేట్ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వాహనాల నుంచి ఎలాంటి టోల్ గేట్ వసూలు చేయొద్దని ఆయన ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరంలో టోల్ గేట్ చెల్లించొద్దని సూచించారు. వాహనాలు రద్దీ నియంత్రణకు టోల్ గేట్ రద్దు చేసినట్లు ఆయన వివరించారు. అదే కాకుండా పుష్కరాలలో దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసే విధంగా అధికారులను ఆదేశించి చర్యలు చేపట్టారు

# భగవంతుని ప్రతిష్ఠ పై అధికారుల చిత్తశుద్ధి ఏది.?



జయశంకర్ భూపాలపల్లి మే 17(వుదయం ప్రతినిధి) భగవంతుని ప్రతిష్టపై అధికారుల చిత్తశుద్ధి ఏది అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బెంబిరి దేవరావు ప్రశ్నిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం పవిత్ర గోదావరి త్రివేణి సంగమ తీరంలో వెలసి భక్తుల కోరికలు తీర్చి ముక్తి దామంగా విలసిల్లుతున్న దేవాలయం అని గోదావరిలో అంతర్వాహిని గా ప్రవహించే సరస్వతి నదికి సంబంధించి మే 15వ తేదీ నుండి పుష్కర శోభ ప్రారంభమైందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లలో రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతుల పాదాల వద్ద స్వామివారి అమ్మవారి చిత్రాలను ముద్రించారని ఆవేదన వ్యక్తం చేస్తూ దేవాలయం తో పాటు భగవంతుని ప్రతిష్ట దిగజారే విధంగా వ్యవహరించారు అని మండిపడ్డారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి దంపతుల పాదాల వద్ద స్వామివారి అమ్మవారి చిత్రాలను ముద్రించిన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారని సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు సైతం దానిని గమనించి ఆవేదన చెందుతున్నారని వాపోయారు ఫ్లెక్సీ ని తొలగించాలని సంబంధిత శాఖ అధికారులను కోరినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు వెంటనే భగవంతుని ప్రతిష్ట భంగం కలిగించే విధంగా ఉన్న ఫ్లెక్సీని తొలగించి బాధ్యతారహితంగా వ్యవహరించిన సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ తరపున డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ ఆస్తులు మున్సిపల్ నిధులతో నిర్మాణం

**-ప్రభుత్వ స్థలంలో పర్మనెంట్ స్ట్రక్చర్ నిర్మించినట్లయితే ప్రజలకు విద్యార్థులకు ఎప్పటికీ ఉండిపోతుంది...**
**-సాధారణ నిధులు మున్సిపల్ అధికారులు వెచ్చించారో తెలియదు...**
**-ఎజెండాలో అంశాలను పొందుపరిచి కౌన్సిల్ తప్పుదోవలు పట్టించి మున్సిపల్ అధికారులు**
**-మున్సిపల్ అధికారుల తీరిపై జిల్లా కలెక్టర్ కు లేఖ...**
**-35 వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ**



జగిత్యాల మే 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపాలిటీ సాధారణ నిధులతో ప్రైవేట్ ఆస్తి కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కేడీసీసీ లో గ్రంథాలయం కు సంబంధించిన సిసి ఫ్లోరింగ్ జిఐ షెడ్ కొరకు భూమి పూజ చేశారు మున్సిపల్ సాధారణ నిధులను అత్యవసరంగా ఉండే రోడ్లు మురికి కాలువల నిర్మాణానికి వాటర్ సప్లై శానిటేషన్ విభాగాలకు వాడాల్సిన నిధులను ప్రైవేటు ఆస్తులలో వాడడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఈ మొత్తాన్ని ప్రభుత్వ స్థలంలో పర్మినెంట్ స్ట్రక్చర్ నిర్మించినట్లయితే ప్రజలకు విద్యార్థులకు ఎప్పటికీ ఉండిపోతుందని ఈ బ్యాంకు వారి వద్ద తాత్కాలికంగా కొద్ది రోజుల కొరకు గ్రంథాలయం కొరకు తీసుకొని దాన్లో నిర్మాణాలు చేపట్టినట్లయితే ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు అవుతుంది ఈ చర్య మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 124 (బడ్జెట్ నిధుల కేటాయింపు) సెక్షన్ 276 (ప్రజా ఆస్తుల పరిరక్షణ) కు వ్యతిరేకంగా ఉంటుంది మున్సిపల్ అధికారులు కూడా మున్సిపల్ కౌన్సిల్ను తప్పుదోవ పట్టించి ఎజెండాలో పొందుపరచడం వల్ల ఈరోజు కౌన్సిల్కు కూడా చెడ్డ పేరే రావడం జరిగింది ఈ రకంగా మున్సిపల్ ఉద్యోగులు సాధారణ నిధులను ఎక్కడెక్కడ వెచ్చించారో తెలియదు కావున సాధారణ నిధులను ప్రజలు కట్టిన టాక్స్ ద్వారా వచ్చిన నిధులు కావున ప్రజల సౌకర్యార్థం పట్టణంలో ప్రభుత్వం సంబంధించిన ఆస్తులలో మాత్రమే ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలందరి పక్షాన కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ కు లేఖ రాసినట్లు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ తెలిపారు

# వృత్తి నైపుణ్యం పెంపుదలకై ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





నల్గొండ మే 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): వృత్తి నైపుణ్యం పెంపుదలకై ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈనెల 13 నుండి జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలలో ఇస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ లకు, అలాగే జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నారు. ఈనెల 13 నుండి 17 వరకు మొదటి విడత, 20 నుండి 24 వరకు రెండవ విడత 27 నుండి 30 వరకు మూడవ విడత, మొత్తం మూడు విడతలలో శిక్షణ కార్యక్రమాలను ఇవ్వనుండగా, జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరులోపు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు ఆయా పాఠశాలల పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంగ్లీషు, సోషల్ స్టడీస్ ,బయోసైన్స్, ఫిజికల్ సైన్స్, తెలుగు సబ్జెక్టులపై సెయింట్ ఆల్ఫాన్సెస్ లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయటం, ముఖ్యంగా ఆయా సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ కింద బోధనా ప్రక్రియలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. టీచింగ్ లెర్నింగ్ మెథడ్ తోపాటు, 3 డి పద్ధతిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి వాటి పట్ల వీరికి శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని స్థాయిలలో ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కోర్స్ డైరెక్టర్లు నల్గొండ ఎంఈఓ అరుంధతి, నకిరేకల్ ఎంఈఓ నాగయ్య, చిట్యాల ఎంఈఓ సైదయ్య, తదితరులు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ నిధులపై విచారణ చేపట్టాలిలి

**-బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి**



కొత్తగూడ మే 17(వుదయం ప్రతినిధి ):సిఎంఆర్ఎఫ్ నిధులపై విచారణ చేపట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి అన్నారు.స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ కొనాపురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ లో జరిగినటువంటి అవకతవకలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు స్థానికంగా ఉన్నటువంటి కొందరు కాంగ్రెస్ నాయకులు సీఎం సహాయ నిధికి సంబంధించిన చెక్కులను వేరే బినామీ పేర్లతో డ్రా చేయించి వారికి ఎంతో కొంత ముట్టచెప్పి మిగతా డబ్బులు కాజేస్తున్నారని ఆరోపించారు దీనిపై అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని ఇదే విషయాన్ని నిన్న గాక మొన్న మంత్రి కొండ సురేఖ వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు. అంతే కాకుండా దీనిపై స్థానిక మంత్రివర్యులు సీతక్క వెంటనే స్పందించి వారి యొక్క సచీలతను నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు తొటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి బోడ నవీన్ నాయక్, శిరబోయిన యకయ్యా, గూగులోతు స్వామి నాయక్, వజ్జా రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హైపర్ టెన్షన్ డే సందర్భంగా అవగాహన సదస్సు...

**-ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 17 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఐఎంఏ హాల్లో ప్రపంచ హైపర్ టెన్షన్ డే సందర్భంగా జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మే 17 అనేది ప్రపంచ హైపర్ టెన్షన్ డే గా జరుపుకోవాలని దీని లక్ష్యం రక్తపోటు (హైపర్ టెన్షన్) గురించి అవగాహన కల్పించడం దాని నివారణ నియంత్రణ గురించి ప్రజలను చైతన్య పరచడమేనన్నారు వ్యాయామం మంచి ఆహార అలవాట్లతో రక్తపోటును నివారించవచ్చునన్నారు జగిత్యాల ఉచిత వైద్య శిబిరాలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ ఐ ఎం ఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ ట్రెజరర్ సుధీర్ కుమార్ వైద్యులు వైద్య సిబ్బంది వాకర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డెంగ్యూ అవగాహన రాలి...



మెట్ పల్లి మే 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం వేంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ అవగాహన సమావేశం ఏర్పాటు చేసి డెంగ్యూ ర్యాలీ నిర్వహించారు మండల వైద్యాధికారి అజిత్ రెడ్డి అధ్యక్షతన సబ్ యూనిట్ ఆఫీసర్ మీర్జా విలాయత్ బిగ్ హెచ్ఈఓ రమేష్ లు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో భాగస్వామ్యమై డెంగ్యూను నివారించాలన్నారు నిర్మూలించడం దోమకాట నుండి రక్షించడం అని పిలుపునిచ్చారు ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడేగా పాటించి నిల్వ ఉన్న నీటిని తొలగించి ఆరబెట్టి మళ్లీ నీటిని నింపుకోవాలని తెలిపారు ఇళ్లలోని కుండీలలో నిల్వ ఉన్న నీళ్లను టైర్లలో కూలర్లలో ఉన్న నీటిని తొలగించాలన్నారు ఇంటి పక్కన నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అజిత్ రెడ్డి సబ్ యూనిట్ ఆఫీసర్ మీర్జా విలాయత్ బేగ్ డాక్టర్ నాగార్జున హెచ్ఈఓ రమేష్ సూపర్వైజర్ అచ్యుత్ రావు సువర్ణ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో కొమిరెడ్డి దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**-తెలంగాణ రాష్ట్రంలో అరుదైన దంపతులు...**
**-విగ్రహాల ఏర్పాటుకు ఒక కమిటీని నియమించాలి...**
**-కమిటీ ద్వారానే ఆ అరుదైన దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి...**
**-సి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు**



కోరుట్ల మే 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో అరుదైన దంపతులు కొమిరెడ్డి దంపతులు అని కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఆ పుణ్య దంపతుల కాంస్య విగ్రహాలను కోరుట్ల నియోజకవర్గంలో తేదీ 8 9 2025 రోజున నిర్వహించే కొమిరెడ్డి జ్యోతక్క వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యతతో ఇట్టి పుణ్య దంపతుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు ఇట్టి విగ్రహాల ఏర్పాటుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి సముచితమైన స్థలం చూడాలని విగ్రహాల తయారీ ప్రక్రియ త్వరలోనే ప్రారంభించే విధంగా అట్టి కమిటీ బాధ్యతలు తీసుకోవాలని సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత తెలంగాణ ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస్ రావు కోరారు ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని నియోజకవర్గ ప్రజల కోరిక అని అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన మహనీయులు కావున వారి విగ్రహాల ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజల కోరిక మేరకే తన అభిప్రాయాన్ని వ్యక్తపరచానన్నారు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త కృషి కొమిరెడ్డి దంపతుల విగ్రహాలను చేయాలని కోరుకుంటున్నారన్నారు కావున కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కొమిరెడ్డి దంపతుల విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరుకుంటున్నానన్నారు

# కొత్తపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన



జన్నారం, మే 17(వుదయం విలేకరి) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు.జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన శనివారం రోజున మధ్యాహ్నం పరిశీలించారు.బెస్మెట్ లెవెల్ పూర్తి చేసిన 8 మంది లబ్ధిదారులకు వారి వారి ఖాతాలలో లక్ష రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ఆత్రం నాగు ఇంటిని పరిశీలించి ఆయన నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# సీనియర్ సిటీజేన్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



జగిత్యాల మే 17 (వుదయం విలేఖరి) సీనియర్ సిటీజేన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి ని సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి పట్టు శాలువా సన్మానించిన తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు ఈసందర్భంగా సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తమ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ఆధ్వర్యంలో కోరుతున్న సమస్యలను విన్నవించారు సీనియర్ సిటీజన్స్ కు ప్రత్యేకంగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీనియర్ సిటీజన్స్ సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అలాగే అన్ని జిల్లా కేంద్రాల్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ భవనాల కోసం ప్రభుత్వ స్థలం నిర్మాణంల కోసం నిధులు మంజూరు చేయించాలని ఆర్టీసీ బస్సుల్లో 60 ఏళ్ళు దాటిన వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలని వృద్దాశ్రమాలలు లేని జిల్లాల్లో ప్రభుత్వం తరపున వృద్దాశ్రమాలు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను విన్నవించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జిల్లా గౌరవ సలహాదారు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు కే సత్యనారాయణ జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చిరెడ్డి జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నక్క ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు మహా అన్నప్రసాద వితరణ.

**-దాతలు మామిడి శెట్టి రవీందర్ సౌజన్య..**



పరకాల మే 17 (వుదయం ప్రతినిధి): పరకాల మల్లక్క పేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్ ఆధ్వర్యంలో పరకాల పట్టణానికి చెందిన ఎరువులు పురుగు మందులు విత్తనాల రవితేజ ట్రేడర్స్ ప్రొప్రైటర్ మామిడి శెట్టి రవీందర్ సౌజన్య మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ఆలయ చైర్మన్ మరియు శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథచార్యుల పర్యవేక్షణలో హనుమాన్ మాలాధారణ దీక్ష స్వీకరణలో ఉన్న హనుమాన్ స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మామిడి శెట్టి రవీందర్ మాట్లాడుతూ.. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అలాంటి అవకాశాన్ని కల్పించిన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ అంబీర్ రవీందర్ కి ఆలయ అర్చకులకు సహకరించిన ఆలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్వామివారి సన్నిధానంలో నిత్య అన్నదానం ను తలపించే విధంగా దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని స్వామివారి అన్నప్రసాదం స్వీకరిస్తూ స్వామివారి కృపకు ప్రాప్తులు కావాలని కోరారు.

# సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది

**రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



జయశంకర్ భూపాలపల్లి మే 17(వుదయం ప్రతినిధి) సరస్వతి నది అంతరవాహిని అయినటువంటి త్రివేణి సంగమంలో ఘనంగా సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషమని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న మంత్రి త్రివేణి సంగమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, భూపాలపల్లి, రామగుండం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ లతో పుష్కర స్నానం ఆచరించి సరస్వతి మాతను దర్శించుకున్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని సరస్వతి పుష్కరాలు సందర్భంగా స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులు సరస్వతి పుష్కరాల్లో పుణ్య స్నానాలు ఆచరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం. మొట్ట మొదటి పుష్కరాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను కూడా సరస్వతి పుష్కరాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రం లో పెద్ద ఎత్తున నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎలాంటి ఆలస్యం లేకుండా పనులన్నీ ఇప్పటి నుండే చేపట్టి త్వరిత గతిన పూర్తి చేసుకుని గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు మంత్రి స్పష్టం చేశారు. సరస్వతి. పుష్కరాలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు ఈ సందర్భంగా అర్చకులు అధికారులు ఆలయ మర్యాదలతో, వేద మంత్రాలతో ఘన స్వాగతం పలికి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీఓ రవి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై జారి పడిన నాగపురి శ్రీను కు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం



రాయపర్తి మే 17 (వుదయం ప్రతినిధి):మండలం మొరిపిరాల రెవెన్యూ గ్రామ. కాలనీ చెందిన నాగపురి శ్రీను గౌడ్ తన వృత్తిలో భాగంగా నిన్న సాయంత్రం ప్రాంతంలో తాటిచెట్టు పైకి ఎక్కి కల్లు తీస్తుండగా అకస్మాత్తుగా మోకు జారడంతో తాటి చెట్టు పై నుండి జారుతూ కింద పడిపోయాడు తీవ్ర గాయాలు అయినటువంటి శ్రీను తొర్రూర్ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో హనుమకొండ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.శ్రీను కుటుంబ సభ్యుల పరామర్శించిన గౌడ సంఘం నాయకులు.ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా శ్రీను ను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌడ సంఘం అధ్యక్షులు అంజయ్య గౌడ్.ఎల్లగౌడ్. నాగపురి. సోమయ్య . యాకయ్య గౌడ్. నాగపురి అశోక్ గౌడ్. తాళ్లపల్లి మల్లేష్ గౌడ్. నాగపురి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని అమ్మవారిని కోరుకున్న

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





జయశంకర్ భూపాలపల్లి మే 17(వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని అమ్మవారిని కోరుకున్న అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.సరస్వతి పుష్కరాల్లో భాగంగా శనివారం ఉదయం సరస్వతి ఘాట్ లో సోదరుడు మల్లు ప్రసాద్ తో కలిసి పెద్దలకు పిండప్రదానం నిర్వహించారు. అనంతరం సరస్వతి పుష్కర ఘాట్ లో స్నానమాచరించి కాళేశ్వర శివాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, శాసన సభ్యులు మక్కన్ సింగ్, గండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు బాగా చేశారని తెలిపారు. ప్రతి రోజు లక్షలాది మంది భక్తులు వచ్చి ఈ పవిత్రమైన పుష్కర స్నానాలను ఆచరిస్తూ, సరస్వతి అమ్మవారిని దర్శించుకుని కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలకు లక్షలల్లో భక్తులు కాళేశ్వరం వచ్చి పవిత్రమైనటువంటి స్నానం చేస్తున్నారని అన్నారు. సరస్వతి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న వారికి సర్వ విజయాలు సాధిస్తారనే నమ్మకంతో పాటు చేసిన తప్పులు, పొరపాట్లు, పాపాలన్నీ తొలగిపోతాయని, మంచి మనసుతో అమ్మవారిని కోరుకుంటే అన్ని సవ్యంగా, సక్రమంగా జరుగుతాయని నమ్మకం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి రోజు వచ్చి పుష్కరాల కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. మంథని శాసన సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. తాను రెండో రోజు సరస్వతి అమ్మవారిని దర్శనం చేసుకున్నానని, అమ్మవారిని ముక్తీశ్వర స్వామిని కోరుకొన్నది ఒకటే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నదులు సక్రమంగా పారుతూ పాడి పంటలతో తెలంగాణ ప్రభుత్వం విరాజిల్లాలని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మన రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని ఈ పవిత్ర పుష్కరాలు సందర్భంగా అమ్మవారిని కోరుకుంటున్నానని తెలిపారు.

# అంతర్జాతీయ అందాల పోటీలను తిలకించే అవకాశం రావడం నా అదృష్టం:

-విద్యార్థి ప్రథమ్ పాండే



బెల్లంపల్లి, మే 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వ పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో మే 10 నుండి 31 వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ అందాల పోటీలో,తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా క్రీడలను వీక్షించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా, షేక్‌పేట్ సీఓఈ లో చదువుతున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రథమ్ పాండే మే 10న క్రీడలను వీక్షించాడు. తిరిగి అవకాశం లభించడంతో శనివారం క్రీడలను వీక్షించాడు. ఈ సందర్భంగా ప్రథమ్ పాండే అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారుడు అర్జున్ అవార్డు గ్రహీత తేజస్ పడిగను కలిసి తమ అనుభవాలను వ్యక్త పరిచాడు. అంతర్జాతీయ క్రీడలను సందర్శించే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, టిజిఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణికి, ప్రిన్సిపాల్ బాలస్వామికి,కళాశాల ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మధిర మున్సిపల్ పట్టణ టీడీపీ అధ్యక్షులుగా మల్లాది హనుమంతరావు





మధిర మే 17 (వుదయం ప్రతినిధి) ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వినర్ అధ్యక్షతన ,మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య అతిధి గుత్తా సీత్తయ్య పాల్గొన్న ఈరోజు జరిగిన మధిర మున్సిపల్ టిడిపి సమావేశంలో మల్లాది హనుమంతరావు అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా మేడా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సట్టు వెంకటేశ్వరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర బాబు, రాష్ట్ర ఐటీడీపి మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ కుమార్, మధిర రూరల్ మండల్ టీడీపీ బాధ్యులు మార్నీడు పుల్లారావు, జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి, రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు మేడె పల్లి రాణి, కోనేరు రాణి, అంగడాల పార్వతి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.మధిర టౌన్ మున్సిపాలిటీ లోని 22 వార్డులటీడీపీ అధ్యక్ష కార్యదర్సులు మధిర మున్సిపల్ టౌన్ కమటీకి ఏకగ్రీవంగా వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీ ఆమోదించన తదుపరి ప్రకటిస్తామని పరిశీలకులు గుత్తా సీతయ్య గారు తెలియజేసారు. అత్యధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని మాట్లాడారు. ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరుగు మహానాడు కార్య క్రమములలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తీర్మానించారు. త్వరలో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని రామనాధం పిలుపు నిచ్చారు.

# భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్లు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ మే 17 (వుదయం ప్రతినిధి) భూభారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలానికి సంబంధించిన భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న భూ సమస్యల దరఖాస్తుల వెరిఫికేషన్ ను కలెక్టర్ పర్యవేక్షించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలో వచ్చిన మొత్తం దరఖాస్తుల వెరిఫికేషన్ వేగంగా చేయాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్, ప్రొసీడింగ్స్, ల్యాండ్ సర్వే ఎంత వరకు వచ్చిందని భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి ని అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తుల పై ఖచ్చితమైన స్పష్టత ఉండాలన్నారు. ఎందుకు తిరస్కరించామనే కారణాన్ని రైతులకు చెప్పాల్సిన అవసరం ఉంటుందన్నారు. నెలాఖరు నాటికి వంద శాతం దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. భూ సమస్యలకు చట్ట ప్రకారం పరిష్కారం చూపే బాధ్యత అధికారులదేనని ఆమె స్పష్టం చేశారు. విరాసత్ దరఖాస్తుల పరిష్కారానికి నిబంధనలను అనుసరించాలన్నారు. పైలెట్ మండలంలో అధికారులు భూ సమస్యలకు చూపించే పరిష్కారాలనే మళ్ళీ కొత్తగా ఎంపిక చేసే ఒక్కో పైలెట్ మండలాలలో వర్తింప చేసే అవకాశం ఉంటుందని, అందుకే ఒకటికి రెండుసార్లు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ రామచంద్ర నాయక్, భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి, మద్దూరు,కొత్తపల్లి, కోస్గి, తహసిల్దారులు, మహేశ్ గౌడ్,జయ రాములు, బక్క శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

-పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్



నారాయణపేట టౌన్ మే 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ఏక్లాస్ పూర్ గ్రామ సమీపంలో శనివారం మధ్యాహ్నం కర్ణాటక బస్సు జీప్ ను ఢీకొన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. బస్సు జీపు ప్రమాదంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని కుమ్మరి వాడకు చెందిన శిరీష(10), కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా గురుమిట్కల్ తాలూకా సీపురం కు చెందిన భీమరాయ అనంతమ్మ ( 50) మృతి చెందారు. నారాయణపేట నుండి కర్ణాటక గురుమిట్కల్ వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు గాజర్ కోట్రికే నుండి సుమారు 6 మంది ప్రయాణికులతో నారాయణపేట వైపుకు వస్తున్న జీపు మలుపు వద్ద ఢీకొనడంతో జీపులో ఉన్న శిరీష, అనంతమ్మ మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న నారాయణపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేస్తున్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఇట్టి ప్రమాదంలో ఉషన్న(36) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. కర్ణాటక బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మృతి చెందిన వారిని నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ పరామర్శించారు. కాగా మృతి చెందిన వారి వివరాలను అడిగి తెలుసుకుని కుమ్మరి వాడ కు చెందిన వారుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు.

# టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయిలో కొండూరు విద్యార్థులు



రాయపర్తి మే 17 (వుదయం ప్రతినిధి): రాష్ట్రస్థాయిలో మేధా చారిటబుల్ ట్రస్ట్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా రాయపర్తి మండలం కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గంకిడి సాయి వర్ధన్ , బొబ్బల.వర్షిత్ రెడ్డి లు రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత తెలియజేశారు. వీరికి శ్రీ మేధా ట్రస్ట్ నుండి సుమారు మూడు నుండి నాలుగు లక్షలు విలువైన రెండు సంవత్సరాల ఉచిత విద్యను ప్రఖ్యాత నారాయణ శ్రీ చైతన్య కాలేజిలలో అందిస్తారు. . విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు రామిరెడ్డి, ఆచార్యులు, సత్యనారాయణ, రఘు, నాగరాజు, వెంకటరమణ, శ్యాంసుందర్, అనిత రాణి, శ్రీదేవి, బోజ్య నాయక్ , స్వామి, అమర స్వర్ణ ,శివకృష్ణ అభినందించారు.

# చేయూత ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



'రాయపర్తి మే 17 (వుదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మచ్చ శివరాజు సోదరి మచ్చ శ్రీదేవి ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ నాయకులు బందెల బాలరాజ్, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య,ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్,చందు రామ్,గుడ్ల గురునాథం, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, మచ్చ శ్రవణ్ కుమార్, మైస వెంకటేశం, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎకనామిక్స్ జాతీయ సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



హనుమకొండ, మే 17(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జులై 25 మరియు 26వ తేదీలలో "డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆన్ గ్లోబల్ మార్కెట్స్ "అనే అంశంపై నిర్వహించబడే రెండు రోజుల ఎకనామిక్స్ జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అన్ని విభాగాలలో మేధాసంపత్తిని విద్యార్థులకు అందిస్తుందని,అన్ని వసతులు,అత్యాధునిక బోధనను అందిస్తున్న పింగిళి కళాశాలలో చేరి అనేక అవకాశాలను విద్యార్థులు సద్వినియోగ పరుచుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాలలో నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అనేక రకాల విభాగాలలో ఇదివరకు జాతీయ సదస్సులు ఎన్నో నిర్వహించామనీ, విద్యార్థులు అన్ని రంగాలలో జ్ఞానాన్ని,పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడా నికి కళాశాలలోని సదస్సులు ఉపయోగపడుతాయని అన్నారు.సదస్సు కన్వీనర్ డా. పి .పద్మ మాట్లాడుతూ ఐ సి ఎస్ ఎస్ ఆర్ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ సదస్సు డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ మార్కెట్లపై కృతిమ మేధస్సు ఏ విధంగా ప్రభావితం చేయగలుగుతుందో తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఆచార్యులు,విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి.చంద్రమౌళి, ఎకనామిక్స్ విభాగాధిపతి డా. పి.పద్మ, అధ్యాపకురాలు డా. జ్యోతి మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# డివిజన్ లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయండి...

-మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్.



కుత్బుల్లాపూర్, మే 17,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో పర్యటించారు. అనంతరం స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆగం రాజు మాట్లాడుతూ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు లైబ్రరీ బిల్డింగ్, చిల్డ్రన్ పార్క్ లో వాకింగ్ ట్రాక్, బస్తి దావఖాన, సిద్ధి వినాయక మండపం పార్క్, ఓపెన్ జిమ్, రోడ్డు ప్యాచ్ వర్క్స్, విధి దీపాలు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని డివిజన్ సమస్యలను ఎమ్మెల్యేకు, వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే అన్ని పనులు పూర్తి చేస్తామని డివిజన్ ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, ఎన్ఎంసీ మహిళా అధ్యక్షురాలు హరిపిత, డివిజన్ అధ్యక్షులు బద్రి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత, డివిజన్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు కృష్ణయ్య, 16వ డివిజన్ అధ్యక్షులు ఖాదరయ్య, ఎన్ఎంసి యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, సీనియర్ నాయకులు సతీష్, సాంబ శివరెడ్డి, డివిజన్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కాంతారావు, కార్యకర్తలు, డివిజన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు బాలకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



నారాయణపేట టౌన్ మే 17 (వుదయం ప్రతినిధి) విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి ని వెలిక్కి తీసేందుకు ప్రభుత్వం చిన్నారులకొరకు వేసవి సెలవులను వృధా చేయకుండ తమకు నచ్చిన సాంప్రదాయ కళలు నేర్చుకునేందుకు బాలకేంద్రాలను ఏర్పాటు చేసిందని చిన్నారులు బాలకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి కోరారు.ప్రతి రోజు సాయంత్రం 5గంటలనుండి 7గంటల క్రీడామైదానంలో గల బాలకేంద్రంలో భరతనాట్యం, సితార్, డ్రమ్స్, కీబోర్డ్, రిథం ప్యాడ్,గాత్రం అంశాలలో 41రోజుల పాటు శిక్షణ ఇవ్వబడుతుందని ఆసక్తి గల చిన్నారులు అడ్మిషన్స్ పొందాలన్నారు.

# ఈనెల 25న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవాలు



చిట్యాల మే 17(వుదయం ప్రతినిధి)బీ విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9 వ వార్షికోత్సవం ఈనెల 25న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలంగాణ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మ లీడర్,యంగ్ లీడర్ కేటగిరీలలో అవార్డులను ప్రధానం చేయనున్నారని అలాగే కవి విశ్వనాధుల పుష్పగిరి రచించిన గండదీపం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా లీడర్ అవార్డులు అందుకునే నాయకులు భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తారు దీనిలో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు దాదాపు ఇప్పటివరకు 14 రాష్ట్రాలలో 415 మంది విశ్వకర్మ ప్రతిభావంతులకు లీడర్లకు పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మదనాచారి అలాగే ఎంతో మంది ప్రముఖులు పాల్గొంటున్నారని అన్నారు ఈనెల 25న జరిగే విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవానికి విశ్వబ్రాహ్మణుల అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

# పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనే కమ్యూనిస్టు ఉద్యమ లక్ష్యం

**–సిపిఐ నేత నేదునూరి రాజమౌళి**



హసన్ పర్తి, మే 17(వుదయం విలేకరి) దేశ సమాజ పరిణామ క్రమంలో ఆదిమ సమాజం బానిస సమాజం భూస్వామ్య సమాజం అంతరించిపోయి పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతుందని తెలిపారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అంతం తోనే సోషలిస్టు వ్యవస్థ నిర్మాణము లక్ష్యంగా కమ్యూనిస్టు ఉ ద్యమం పురోగమిస్తుంది అన్నారు. ఒక్క శాతం గా ఉన్న పెట్టుబడిదారీ వర్గాన్ని 99 శాతం గా ఉన్న శ్రామికవర్గం వర్గ పోరాటం తీవ్రతరం చేసి దోపిడీ పాలనను కూల్చి సమ సమాజాన్ని సోషలిస్టు వ్యవస్థను నిర్మించుకోవడం అని వార్యమని నేదునూరి రాజమౌళి తెలిపారు. శనివారం రోజున హసన్ పర్తి మండలం వంగపాడు గ్రామంలో దోమ మదున అధ్యక్షతన గ్రామసభ జరిగినది. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా నేదునూరి రాజమౌళి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో 195 దేశాలు ఉండగా చైనా, వియత్నాం, క్యూబా, నేపాల్,అనేక లాటిన్ అమెరికా దేశాలలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఆ దేశాలను సోషలిస్టు దేశాలుగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు 809 కోట్ల జనాభాలో 300 కోట్ల మంది ప్రజలు ఎర్ర జెండా పాలన క్షేత్రాలలో ఉండడం గర్వకారణమన్నారు. భారతదేశ ప్రత్యేక పరిస్థితులను వర్గ, కుల, పోరాటాలని జమిలీగా తీసుకెళ్లవలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం మెట్టు శ్యాంసుందర్ రెడ్డి సిపిఐ హసన్పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ వంగపాడులో ఐదు సంవత్సరాలుగా గు డిసెలు వేసుకున్న వారికి నివాస స్థలాల పట్టా ఇచ్చి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టి ఇవ్వాలన్నారు ఈనెల 26, 27 తేదీలలో హసన్పర్తి లో జరుగు హనుమకొండ జిల్లా సిపిఐ రెండవ మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వంగపాడు గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకొనడం జరిగినది కార్యదర్శిగా మంద జ్యోతి, సహాయ కార్యదర్శిగా దోమ మధున సభ్యులుగా మందస్వరూప, దోమ సరోజ., మంద రమేష్, సంగీ అనిల్,పోగుల శ్రీనివాస్, దోమభారతి, దోమ రజిత, దోమ రాజమౌళి, మంద సుధాకర్, దాసు గార్లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది. సమావేశమునకు ముందు జిల్లా మహాసభ కర పత్రములను విడుదల చేశారు.

# పుస్తక పఠనం చదువు తో పాటు ఒక్కో విద్యార్థికి ఒక్కో నైపుణ్యం ఉండాలి:

**సెక్టోరల్ ఆఫీసర్ జీసిడిఓ యశోదర,**



బెల్లంపల్లి, మే17 (వుదయం ప్రతినిధి) పుస్తక పఠన మాత్రమే చదువు కాదని విద్యార్థులలో ఒక్కొక్క విద్యార్థిలో ఒక్కొక్క నైపుణ్యం ఉంటుందని ఆ నైపుణ్యాలను సమ్మర్ క్యాంపులో గుర్తించి వారికి తగిన రీతిగా శిక్షణ ఇవ్వడం జరిగిందని సెక్టోరల్ ఆఫీసర్ జిసిడిఓ యశోదర, కోర్స్ డైరెక్టర్ నస్పూర్ ఎస్ఓ మౌనిక అన్నారు. శనివారం నస్పూర్ కేజీబీవీ సమ్మర్ క్యాంపు ముగింపు ఉత్సవాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథి యశోదర మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్, డీఈఓ ఆధ్వర్యంలో సక్సెస్ ఫుల్గా సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో 18 కేజీబీవీ ల నుండి170 మంది విద్యార్థులు పాల్గొని అనేక నైపుణ్యాలలో ప్రగతి సాధించారని పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపు లో నై పుణ్యాలను గుర్తించి వారికి తగిన రీతిగా శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. 15 రోజులు క్యాంపులో విద్యార్థులు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్, పెయింటింగ్, సంగీతం, యోగ అంశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు మీ నైపుణ్యాలను మీ మీ కేజీబీవీ లలో ప్రదర్శిస్తూ ముందు భవిష్యత్తులో ఇలాగే ప్రాక్టీస్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల శాస్త్రీయం, జానపద నృత్య ప్రదర్శనలు,పెయింటింగ్ లో వర్లి ఆర్ట్,కలంకారి, ఫ్లోరల్, మధువని ఆర్ట్లలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ ని, క్రాఫ్ట్ ప్రదర్శించారు అంశాలను ప్రదర్శించారు. సంగీతంలో 16 సరళీ స్వరాలు, అన్నమయ్య కీర్తనలు, దేశ భక్తి గీతాలను విద్యార్థులు ఆలపించారు. అనంతరం ఆసనాలను వేశారు. 15 రోజులు క్యాంపులో ఆనందంగా ఆటపాటలతో నేర్చుకున్నామని విద్యార్థులు తెలియచేశారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు సర్టిఫికెట్లను యశోదర చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంల లోబండ శాంకరి, స్వర్ణలత, దివ్య, హేమలత,తిరుమల, రజిత, భవాని, రోజా, శారద, కవిత, రోహిణి, కవిత తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం.

**–భక్తులతో కిటకిటలాడిన ఆలయం.**
**–స్వామి కళ్యాణాన్ని తిలకించిన పలువురు ప్రముఖులు.**
**–కళ్యాణమనంతరం మహా అన్నదానం.**



ఖానాపురం మే 17 వుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్కర 12వ బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణమును ఆలయ అర్చక స్వామి వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తుండగా భక్తులు పరవశించిపోయారు. కళ్యాణ మహోత్సవము దుగ్గొండి సీఐ సాయిరమణ స్థానిక ఎస్ఐ రఘుపతి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుపద్మ దంపతులు మాజీ సర్పంచ్ పరుచూరి సుబ్బారావుకస్తూరమ్మ దంపతుల తోపాటు పలువురు ప్రముఖులు కళ్యాణ మహోత్సవమును తిలకించారు. స్వామి కళ్యాణ మహోత్సవంతో భక్తులతో ప్రజలతో ఆలయం కిటకిటలాడింది. నేడు ఆదివారం మహా కుంకుమభిషేక 108 అష్టోత్తర కళా శాభిషేకం అనంతరం స్వామి చక్రస్నానం తోపాటు వివిధ రకాల పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి పుష్కర 12వ బ్రహ్మోత్సవాల ఐదు రోజుల కార్యక్రమలు పూర్తి అవుతాయని ఆలయ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో ఆలయం వద్ద జాతీయ రహదారిపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామితో పాటు అర్చక బృందం ఆలయ ఉపాధ్యక్షుడు గిరగాని నరసయ్య, సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్, కార్యవర్గ సభ్యులు భక్తులు బిక్కి మురళి, పసునూరి వెంకన్న, జల్లి మధు, ప్రభాకర్, ఓరుగంటి పుల్లయ్య, మల్యాల మధుకర్ రావు, కొండ్ల మధు, ఎల్లంశెట్టి ప్రసాద్, కాస ప్రవీణ్ కుమార్, నేలమర్రి నాగరాజు, పసునూరి నరసయ్య, కర్ర కృష్ణారెడ్డి, కర్ర పిచ్చిరెడ్డి, వెంకన్న, వెంకటేశ్వర్లు, శ్రీను భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్ పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మే 17,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి రూ 54,00,000/- మంజూరు చేయించి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు హన్మంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బల్ రెడ్డి, టీపీసీసీ లెబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నర్సింగ్ రావు,1వ డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జనరల్ సెక్రటరీ నవీన్ కుమర్, జి వి రెడ్డి, బుగ్గ రెడ్డి, శ్రీధర్, రాజ సుర, రాఘవేందర్ రెడ్డి, కృష్ణ చైతన్య, జగన్, జి కోటేశ్వర్ రావు, నర్సింహులు, పి సురేష్, ఎస్ ఎల్ వి నరేష్, కిషోర్, శ్రీపతి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గొంగుల జిత్తు, హరియా నాయక్, దయాకర్ రెడ్డి, సంజీవ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమతుల పోషకాహారం ధ్యానం, వ్యాయామం చేయాలి

**–ఇంచార్జి జనరల్ మేనేజర్ నరేందర్**



బెల్లంపల్లి, మే17 (వుదయం ప్రతినిధి) సింగరేణి ఉద్యోగులు ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని బెల్లంపల్లి ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ మచ్చగిరి నరేందర్ అన్నారు. శనివారం రెబ్బెన మండలం గోలేటి లోని సింగరేణి డిస్పెంసరిలో నిర్వహించిన ప్రపంచ రక్త పోటు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..ఉద్యోగులు సమతుల పోషకాహారం తీసుకుంటూ ధ్యానం, వ్యాయామం చేయాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డిప్యూటి సూపరిండేంట్ డా ఎం మురళీమోహన్ రక్త పోటును అదుపులో ఉంచుకోనేందుకు తీసుకోవాల్సిన ఆహార నియమాలను వివరించారు.,. రక్తపోటు లక్షణాలు తీవ్రంగా ఉంటే జరిగే పరిణామాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఎం రామనాథం, డి జి ఎం (సివిల్) ఎస్ కె మదీనా బాషా, మెడికల్ సూపరిండేంట్ స్టాలిన్ బాబు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డివై పీఎం వేణు తదితరులు పాల్గొన్నారు


# కారుణ్య నియామకం కోసం ఇంటర్వ్యూలు



బెల్లంపల్లి, మే17 (వుదయం ప్రతినిధి) సింగరేణి ఉద్యోగం చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన ఉద్యోగుల వారసులకు గోలేటి లోని %+వీ% కార్యాలయం కాన్ఫరెన్సు హాల్ లో శనివారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మెడికల్ ఇన్వాలిడేట్ అయిన ఐదుగురు ఉద్యోగులు వారసుల కారుణ్య నియామకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు, కుటుంబ సభ్యులను ఎస్ ఓ టూ జిఎం కె రాజమల్లు పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి లు ప్రశ్నించి ధ్రువ పత్రాలను పరిశీలించారు. సింగరేణి సంస్థ ద్వారా అందే బెనిఫిట్స్ గురించి అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా , బీపీఏ ఓసి టూ మేనేజర్ మహేష్, డివైపీఎం వేణు, ఖైరిగుర సంక్షేమ అధికారి రజినికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూరు 17:(వుదయం ప్రతినిధి) మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడుతగా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వగా, ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పైలట్ గ్రామాలుగా మానకొండూర్ మండలం లో ముంజంపల్లి, శంకరపట్నం మండలంలో ఇప్పలపల్లి, తిమ్మాపూర్ మండలంలో కొత్తపల్లి, గన్నేరువరం మండలంలో గుండ్లపల్లి, బెజ్జంకి మండలంలో వీరాపూర్,ఇల్లంతకుంట మండలంలో సిరికొండ గ్రామాలు ఎంపికైనట్టు ఆయన వివరించారు. కాగా, పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు వేగవంతం చేశామని, త్వరలోనే తేదీ ఖరారు చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం

**–లిసీతక్క పేరు తో ఒక ముఠాగా ఏర్పడి ముఖ్యమంత్రి సహాయనిధి పేద గిరిజనుల దగ్గర దోచేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు**



కొత్తగూడ మే 17(వుదయం ప్రతినిధి ):పేదల వైద్య ఖర్చుల నిమిత్తం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్ ) కింద మంజూరైన చెక్కు గోల్ మాల్ పై కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూ సీతక్క సైన్యం పేరుతో తిరుగుతూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాయక ప్రజలను చూసి ప్రభుత్వం నుండి వచ్చినటువంటి ( సీఎంఆర్ ఎఫ్ ) చెక్కులు పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి (సీఎంఆర్ ఎఫ్ ) చెక్కులు ప్రతి పేదవానికి అందజేశామని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పాలక ప్రభుత్వంలో సీతక్క సైన్యంగా తిరుగుతున్న నాయకులు కమిషన్ల కోసం కకృతి పడుతున్నారు. పేద గిరిజనుల దగ్గర దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపై మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండడంతో మళ్లీ ఆ చెక్కులను రీసైక్లింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరిని కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని గొప్పలు చెప్పిన సీతక్క నియోజకవర్గం లోనే ఇలాంటి అక్రమాలు చేస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. కొత్తగూడ మండలం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్యకు సీఎంఆర్ఎఫ్ లో 45000 మంజూరు కాగా ఆ విషయం అతనికి తెలియదు. అది గమనించిన స్థానిక కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోనాపురం గ్రామానికి చెందిన బత్తుల సోమయ్య అకౌంట్లో వేసి అతనికి 5000 ఇచ్చి 40 వేల రూపాయలు నాకు తెలియకుండా కొట్టేసాడని ఆరోపించాడు. ఇప్పటికైనా న్యాయం చేయకపోతే గిరిజనులతో కలిసి మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు. అదే విధంగా నాసిరకం పనులు చేసి బిల్లు దొబ్బుతున్నారని జిల్లా కలెక్టర్ కలిసి నాసిరకం పనులు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయికిరణ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ బానోత్. మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ సర్పంచ్ రమేష్ నాయక్. భూపతి తిరుపతి. అజ్మీర రవి నాయక్. సింగల్ విండో డైరెక్టర్ గజ్జి కొమరెల్లి. మండల ముఖ్య నాయకులు, గజ్జి రామన్న. దానం నారాయణ. దానం వెంకన్న. గజ్జి యాదగిరి. గుగులోత్ శ్రీను. సురేష్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమ అభివృద్ధికి కృషి

**బిస్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి**



నారాయణపేట టౌన్ మే 17(వుదయం ప్రతినిధి) నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమంలో అసంపూర్తిగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమాన్ని శుక్రవారం సాయంత్రం ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి ఆశ్రమంలో జరిగిన పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమంలో గ్రామానికి చెందిన ప్రజలు శుభకార్యాలు జరుపుకునేందుకు గాను కల్యాణ మండపానికి షెడ్డు నిర్మాణం, వంటశాల కోసం షెడ్డు నిర్మాణాలు చేపట్టాలని ఆశ్రమ నిర్వాహకులు తన దృష్టికి తీసుకొచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని హామీనిచ్చారు. ఆశ్రమంలో మిగిలిపోయిన మిగతా పనులను దశలవారీగా చర్యలు చేపడతానని అన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు. అదే విధంగా గ్రామంలో పురాణాలు, నాటకాలను బోధించే కళాకారులకు అవసరమైన పనిముట్లను కూడా త్వరలోనే అందజేస్తామని రాజ్ కుమార్ రెడ్డి భరోసా కల్పించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను గ్రామస్థులు రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డితో పాటు ఫౌండేషన్ సభ్యులను ఆశ్రమ నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, గోపాల్ రెడ్డి, కృష్ణయాదవ్, జేవీ.రావు, వంశీరెడ్డి, నిర్వాహకులు, అధిక సంఖ్యలో గ్రామస్థులు, కళాకారుల బృందం సభ్యులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



అన్నపురెడ్డిపల్లి మే 17 :(వుదయం ప్రతినిధి ) ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ ల లో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పలు సమస్యలు పై పర్యటన జరిగింది. ములకలపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్ట్ పనులు పరిశీలించి ప్రాజెక్టు లో జరిగిన అవినీతి పై ప్రశ్నించడం జరిగింది. అలాగే అన్నపురెడ్డి పల్లి మండలం సొసైటీ కల్లాలు పరిశీలించి సమస్య లు పై మర్రిగూడెం, అబ్బుగూడెం రైతులతో మాట్లాడి 48గంటల్లో వడ్లను కొనుగోలు చేయాలనీ సదరు సొసైటీ అధికారులకు సూచనలు చేశారు. ఇటీవల అబ్బుగూడెం గ్రామానికి చెందిన విద్యుత్ ఘతానికి గురై మరణించిన మహిళ కుటుంబ సభ్యులను పరామర్శించి సదరు అధికారులు తో మాట్లాడి ఆ కుటుంబానికి తక్షణమే రాష్ట్ర గవర్నమెంట్ 10,0000 నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసి ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేసి మీకు అన్నివిధములు అండగా ఉంటామని ఓదార్చటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీ జటంగి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబెర్ నాయకులు బోగి కృష్ణ, అన్నపురెడ్డి పల్లి మండల అధ్యక్షులు జూబ్బురు రమేష్, మాజీ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు దేవి బాలకిరణ్ శర్మ. మండల నాయకులు. మొగిలి రామకృష్ణ. పుల్లూరు వెంకట్ గౌడ్. బన్నే శ్రీను. యన్నం శ్రీను. అప్పారావు, ములకలపల్లి మండల అధ్యక్షులు శంకర్ నాయక్. చంద్రుగొండ మండల నాయకులు రంపండూ. మూడు మండల ల బిజెపి నాయకులు పాల్గొన్నారు...

# రైతుల సన్న ధాన్యం దిగుమతిలో ఇబ్బందులకు గురి చేస్తున్న శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్ యజమానిపై ఆగ్రహం.

-శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించిన సివిల్ సప్లై అధికారులు.
-సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి.





ఖానాపురం మే 17 (ఉదయం ప్రతినిధి) ఆరువాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నల వరి ధాన్యం దిగుమతులలో ఇబ్బందులకు గురిచేస్తున్న శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్లును సివిల్ సప్లై అధికారులతో కలిసి డిఎం సంధ్యారాణి ఆకస్మిక తనిఖీ చేసి మిల్లు యజమాని మద్దెనపల్లి సత్యనారాయణపై సివిల్ సప్లై డిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా కొనుగోలు కేంద్రాలలో కాంటాలైన సన్న వరి ధాన్యమును మండల కేంద్రంలో ఉన్న శ్రీనివాస పారాబాయిల్డ్ రైస్ మిల్ యజమాని రైతుల ధాన్యం దిగుమతిలో నానా ఇబ్బందులకు గురి చేస్తూ కోతలు విధించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం అందుకున్న సివిల్ సప్లై అధికారులు ఆకస్మికంగా మిల్లును తనిఖీ చేయగా రైతుల ధాన్యం దిగుమతులలో ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపినట్లు సివిల్ సప్లై అధికారులు తెలుపుతూ, ఇకనుంచి రైతుల ధాన్యం దిగుమతులలో ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన మిల్లుపై యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మిల్లు యజమాని హెచ్చరిస్తూ సన్న ధాన్యమైన దొడ్డు ధాన్యమైన ఎలాంటి కోతలు లేకుండా వెంటనే దిగుమతులు చేసుకోవాలని మిల్లు యజమాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కిష్టయ్య, డిటి సంధ్యారాణి, సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్ మేరుగు రాజు, కొనుగోలు ఇన్చార్జులు సిబ్బంది రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు పూడిక తీసే పనులు చెపట్టండి

-మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన గ్రామస్తులు



రామకృష్ణాపూర్/మే 17 (ఉదయం ప్రతినిధి) క్యాతన్ పల్లి మునిసిపాలిటి పరిది లో గల అమరవాది గ్రామస్తులు మాజి జడ్పీటీసీ ఎం, డి, యకుబ్ అలి ఆద్వర్యంలో శనివారం మునిసిపల్ కమిషనర్ రాజు కు చెరువు సమస్య ల పై వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవాది గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసి జివించే వారమని, చేరవు చుట్టు ప్రక్కల 100 ఎకరాల భూమి వున్నదని ఫారెస్ట్ నుండి వచ్చే వాగు కు సింగరేణి ఉపరితల గని మట్టి ఈ ఊర చెరువు లోకి కొట్టుకు వచ్చి చెరువులో నీరు వుండడం లేదు అని, చెరువు లో నీరు ఉండడం వలన పశువులకు నీరు అందుబాటులో ఉండేదని అన్నారు. వర్ష కాలం వరకు చెరువు పూడిక తీసి మాకు జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమం లోనూనె శ్రీనివాస్, పెద్దపల్లి ఉప్పలయ్య, పోషం, వెంకటస్వామి, సమ్మయ్య, యాదగిరి, రవి,పాల్గొన్నారు.

# భూభారతి చట్టం.. రైతుల చుట్టం..

-18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం చేశాం..
-ప్రజలు మేధావులతో చర్చించాకే
-చట్టంగా రూపొందించాం..
-దేశంలోనే రోల్ మోడల్..
-ధరణితో రైతులు అరిగోసపడ్డారు..
-జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు..
-రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం..
-భూ సమస్యలు పరిష్కరించాలి..
-ధర్మపురికి ఆర్డిఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయాల మంజూరు..
-ప్రభుత్వం ప్రకటన చేస్తే ధర్మపురిదే మొదటి పేరు..
-ఎండపల్లి.. బీర్పూర్ కు మండల కార్యాలయాల మంజూరు.
-బుగ్గారం రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, గృహ నిర్మాణ,
-సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ధర్మపురి మే17(ఉదయం విలేకరి): భూభారతి చట్టం.. రైతుల చుట్టం అని,18 రాష్ట్రాల్లో భూభారతి పై అధ్యయనం చేశామని,ప్రజలు మేధావులతో చర్చించాకే చట్టంగా రూపొందించా మని,దేశంలోనే రోల్ మోడలని,ధరణితో రైతులు అరిగోసపడ్డారని,జూన్ 2 నుంచి గ్రామాలకు రెవెన్యూ అధికారులు,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని ,భూ సమస్య లు పరిష్కరించాలని, ధర్మపురికి ఆర్డిఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయాల మంజూరు చేస్తామని,ప్రభుత్వం ప్రకటన చేస్తే ధర్మపురిదే మొదటి పేరు అవుతుందని,ఎండపల్లి.. బీర్పూర్ కు మండల కార్యాల యాల మంజూరు చేస్తామని, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బుగ్గారంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సును ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. రైతులకు భూహక్కు పత్రాలు మంత్రి, విప్, కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం రైతుల చుట్టమని, రైతులు, ప్రజల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో లక్షలాదిమంది ప్రజలు,మేధావుల అభి ప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. భూభారతి చట్టం దేశంలోని రోల్ మోడల్ గా నిలుస్తుందని, 18 రాష్ట్రాలలో భూ చట్టాలపై అధ్యయనం చేశామని, అక్కడ భూ సమస్యలకు సంబంధించి ఏమేం చర్యలు చేపట్టారో తెలుసుకున్నామన్నారు. లక్షలాది మంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు ఆకాంక్షల మేరకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం జరగాలని, భూమి ఉన్న ఆసాములకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతోనే అద్భుతమైన చట్టాన్ని తెచ్చామని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, అందులో భాగంగానే జూన్ రెండు నుంచి రాష్ట్రంలోని పదివేల పైగా రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులకు కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలిసి ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ భూ సమస్యలకు సంబంధించి 13వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సత్వరమే పరిష్కరించేందుకు దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించామని, తాసిల్దార్ స్థాయి నుంచి సిసిఎల్ఏ వరకు అధికారాలను వికేంద్రీకరించి రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామన్నారు. భూ సమస్యలకు సంబంధించి అప్పీల్ చేసుకునే అవకాశం ఉ ందని తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పూర్తి చేస్తామని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని ఈ కార్యక్రమము ఐదేళ్ల వరకు కొనసాగుతుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రతి నియోజకవర్గానికి 3500 రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఇండ్లు కట్టించి ఇస్తామని, పేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 28 మండలాల్లో 28 గ్రామాల్లో భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నా మని, వీటిలో అత్యధికంగా సాదా బైనామాలకు సంబంధించిన భూ సమస్యలే వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భూ సమస్యలు పరిష్కారం కాక కార్యాలయాలు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందన్నారు. ధరణిలో ఉన్న లోపాల వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేకపోయాయని, గత ప్రభుత్వ హాయంలో ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు పది లక్షల భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు కంప్యూటర్లోనే ఉంచింది తప్పా పరిష్కారంచూపలేకపోయిందన్నారు. భూభారతి చట్టంలో ట్రిబ్యూ నల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని, భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసుకో వడంతో పాటు భూ పంచాయతీలు రాకుండా చట్టంలో పలు అంశాలను పొందుపరిచామని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా భూమిని సర్వే చేసుకునే రైతులకు సంబంధించి పాసుబుక్ లో మ్యాపులను పొందుపరుస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ ను కూడా పొందుపరుస్తామన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు రాకుండా కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా 10956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని తెలిపారు. డిసెంబర్ 31 కి భూమి అమ్మకాలు..కొనుగోలు సంబంధించి పక్కాగా లెక్కలు తీసేలా భూభారతి చట్టంలో రూపొందించామని తెలిపారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు మెప్పు పొందే చట్టమని, అద్భుతమైన భూభారతి పథకాన్ని రైతులంతా చక్కగా వినియోగిం చుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు రైతులను ఇబ్బందు లు పెట్టకుండా భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ధర్మపురి లో ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ప్రకటించే జాబితాలో ధర్మపురి పేరే మొదటగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ పాలన అంటేనే పేదల కష్టాలు తీరుస్తుందన్నారు. అదేవిధంగా ఎండపల్లి బీర్పూర్ మండలాలకు సొంత కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రైతులను ప్రేమగా బాధ్యతాయుతంగా అక్కున చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి చట్టం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విప్ మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా వారి భూ సమస్యలు పరిష్క రించేందుకే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు తెచ్చిన ధరణి వల్ల రైతుల అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ధరణి వల్ల రైతులు అరిగోష పడ్డారని,భూభారతి చట్టం రైతులకు చుట్టమని చెప్పారు. రైతులు చట్టాన్ని ఉపయో గించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గత పాలకుల నిర్వాకం వల్ల రైతులు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ధర్మపురి లో రెవెన్యూ డివిజన్ కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఇందుకోసం మంత్రి సానుకూలంగా స్పందించారు. వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి నియోజకవర్గంలో సాగునీటిని అందించకుండా కేసీఆర్ హరీష్ రావు తమ సొంత ప్రాంతాలకు తీసుకెళ్లారని ఆరోపించారు. నాడు అధికారంలో ఉండగా బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేసి పట్టించుకోలేదని పేర్కొన్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల అండదండ లతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని తెలిపారు. నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం గొప్పగా పనిచేస్తున్న ది. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ చూడని విధంగా కనివిని ఎరుగని రీతిలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా పని చేస్తున్నదని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొ న్నారు. 1975 సంవత్సరంలో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ఇందిరమ్మ ఇండ్లు నేటికీ గ్రామాల్లో చెక్కుచెదరకుండా ఉన్నాయన్నా రు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తూ సొంత ఇంటి కలను నెరవేరుస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుం దని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇందిరమ్మ నిల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం అద్భుతంగా ఉందన్నారు. భూభారతి చట్టం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమయంలో తనకు మాట్లాడే అవకాశం దక్కడం జీవితంలో మర్చిపోలేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, నాయకులు ప్రజలకు వివరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి..గ్రామాల వారీగా పక్కాగా భూ రికార్డులు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుగ్గారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్నామని, భూ సమస్యలకు సంబంధించి 844 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో అత్యధికంగా సాదాబై నామాకు సంబంధించిన దరఖా స్తులు ఎక్కువగా ఉన్నాయనీ, భూ సమస్యలను అన్నింటిని సత్వర మే పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారిగా రెవెన్యూ రికార్డులు భూ రికార్డులు భద్రంగా ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటు న్నామన్నారు. రైతులకు భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని సమస్యల పరిష్కారానికి చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పలువురు రైతులకు భూమి హక్కు పత్రాలను అందించారు. అంతకుముందు మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి శేష వస్త్రం, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ లత,ఆర్డీఓ మధుసూదన్, తహశీల్దార్ లు,అధికారులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భీముని దుబ్బ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 17 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ భీముని దుబ్బ ప్రాంతంలో గల రేషన్ షాపులో శనివారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజలు కూడా సంపన్న వర్గాలతో సమానంగా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని జరిగిందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ నాయకులు ఆడెపు మధు రెడ్డి రిజ్జు సైదు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# హజ్రత్ సైలని బాబా ఉర్సు జాతర కు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన పరకాల పీఠాధిపతులు..



పరకాల మే 17 (ఉదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలని బాబా దర్గాలో ప్రతి ఏటా నిర్వహించే గంధం ఉత్సవాలను మే 21వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇట్టి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శనివారం హైదరాబాద్ లోని దర్గా పీఠాధిపతులతో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి హజ్రత్ పీర్ హాజి ముహమ్మద్ అబ్దుల్ హమీద్ షా మియ,జీరే నిగ్రానీ హజ్రత్ హాజీ మహమ్మద్ అబ్దుల్ రషీద్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్ష సమావేశం...

-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత




జగిత్యాల మే 17 (ఉదయం ప్రతినిధి) అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆయిల్ ఫామ్ సాగుపై మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణత అధికారులు ఉద్యాన అధికారులతో లోహియా కంపెనీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ జిల్లాకు ఈ సంవత్సరం 3750 ఎకరాల లక్ష్యంగా నిర్దేశించారు ప్రతి క్లస్టర్ ఏఈఓ 50 ఎకరాలకు ఆయిల్ ఫామ్ మొక్కలు డీడీలు రైతుల వద్ద నుండి తీసి ఒక వారం రోజుల్లోగా లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు అనంతరం డిఏఓ మాట్లాడుతూ వరి సాగు కంటే తక్కువ నిటి అవసరం ఈ పంటకు ఉంటుంది కోతుల బెడద లేకుండా అధిక ఆదాయాన్ని ఇస్తుంది కావున ఎక్కువ మంది రైతులను గుర్తించాలని సూచించారు అనంతరం డిహెచ్ఎస్ఓ మాట్లాడుతూ మొక్కల డిడి చెల్లించి డ్రిప్ డిడి తర్వాత చెల్లించిన ఈ వాన కాలంలో మొక్కలు ఇవ్వబడునని కావున ఆసక్తి గల రైతులందరితో తోటలు నాటించాలని అధికారులకు సూచించారు ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి జి శ్యాంప్రసాద్ ఏ డి ఏ లు లోహియా కంపెనీ మేనేజర్ విజయ్ భరత్ మండల వ్యవసాయ అధికారులు ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు లోహియా క్షేత్ర సిబ్బంది డ్రిప్ సిబ్బంది పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డిలి



నల్లబెల్లి, మే 17( ఉదయం ప్రతినిధి) మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన జక్కి సుమన్-సంజన రిసెప్షన్ వేడుకల్లో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శనివారం పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ , మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ ,బత్తిని కుమారస్వామి ,మండల కార్యదర్శి మర్రి నాగరాజు , కోశాధికారి మురికి మనోహర్,మండల నాయకులు కక్కెర్ల సమ్మయ్య , తిమ్మాపురం శివ ,బొల్లోనిపల్లి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత...

బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్, మే 17,(ఉదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలిసారు. సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# వరంగల్ క్రైమ్ నూతన ఏసీపి గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్



హనుమకొండ, మే 17(ఉదయం జిల్లా ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ క్రైమ్ విభాగం నూతంగా ఏసీపీగా నియమించబడిన వి కిరణ్ కుమార్ శనివారం క్రైమ్స్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీబీ కిరణ్ కుమార్ ను అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.




# బిజినెస్



## అమెరికా ప్రతీకార సుంకాలతో చిగురుటాకులా వణికిన ప్రపంచ స్టాక్ మార్కెట్లు



ఆర్థికమాంద్యం భయాలతో భారీగా పతనం ఒక్కరోజే 2,227 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
ఇన్వెస్టర్ల సంపద రూ.14లక్షల కోట్లు ఆవిరి
పది సెకండ్లలోనే 3వేల పాయింట్లకు పైగా పడిపోయిన సెన్సెక్స్
ఆ తరువాత కోలుకొని 73,137 పాయింట్ల వద్ద ముగిసిన సెన్సెక్స్
ఐటి, బ్యాంకింగ్, బీమా, ఆటో మొబైల్షేర్లకు భారీ నష్టం
ఆసియా, ఐరోపా సూచీలు ఆగమాగం మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు డౌన్ జపాన్ నిక్కీ
8.4శాతం, సింగపూర్ స్ట్రెయిట్ టైమ్స్
8 శాతం, హాంగ్‌కాంగ్ హాంగ్‌సెంగ్
15.24 శాతం, దక్షిణకొరియా కోస్పీ
5.89 శాతం ధమాల్

ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక మాంద్యం భయాలు గ్లోబల్ మార్కెట్లు భారీ పతనం ఒక్క రోజే 2,227 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ఇన్వెస్టర్ల సంపద రూ.14 లక్షల కోట్లు ఆవిరి అమెరికా, చైనాల మధ్య రగిలిన సుంకాల సమరం ప్రపంచ స్టాక్ మార్కెట్లను గడగడలాడించింది. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధిస్తే చైనా తామేమి తక్కువ కాదంటూ అదనపు సుంకాలు విధించడంతో వాణిజ్య భయాలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో ద్రవ్యోల్బణం ముంచుకొస్తుందన్న భయం మదుపరులలో చుట్టుముట్టింది. దీంతో వారు అమ్మకాలకు సిద్ధపడ్డారు. ఇది సునామీలా మారి మార్కెట్లను కుప్పకూల్చింది. బిఎస్ఇ ఒక్కరోజే 2,227 పాయింట్లు తగ్గింది. రూ.14లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరి అయింది. జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా,హాంకాంగ్ మార్కెట్లు దారుణంగా పతనమయ్యాయి. ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ప్రపంచ మార్కెట్లు గజగజ వణుకుతున్నాయి. వాణిజ్య యుద్ధం ఆందోళనలు, యుఎస్‌లో మాంద్యం భయాల కారణంగా భారత్‌తో పాటు గ్లోబల్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. భారత స్టాక్‌మార్కెట్లు ఈ సంవత్సరం రెండో అతిపెద్ద పతనాన్ని చవిచూశాయి. సోమవారం ఒక్క రోజే ఇన్వెస్టర్ల సంపద రూ.14 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. మార్కెట్లు ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే సెన్సెక్స్ ఏకంగా 3,000 పాయింట్లకు పైగా పడిపోయింది. అయితే ఆఖరి సమయంలో కోలుకుని 2,227 (2.95 శాతం) నష్టంతో 73,137 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ కూడా అత్యధికంగా 743 పాయింట్లు (3.24 శాతం) నష్టపోయి 22,162 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 స్టాకలలో 29 స్టాకలు క్షీణించాయి. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్ అండ్ టి షేర్లు 7 శాతం వరకు పడిపోయాయి. రంగాల వారీగా సూచీలలో నిఫ్టీ మెటల్ అత్యధికంగా 6.75 శాతం పడిపోయింది. రియాల్టీ 5.69 శాతం క్షీణించింది. ఆటో, ఫార్మా, ప్రభుత్వ రంగ బ్యాంకులు, చమురు, గ్యాస్, ఐటి రంగాలు 4 శాతం క్షీణించాయి. ఏప్రిల్ 2 నుండి ముడి చమురు ధర 12.11 శాతం తగ్గింది. సోమవారం బ్రెంట్ ముడి చమురు 4 శాతం తగ్గి 64 డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. ఇది గత 4 సంవత్సరాలలో అత్యల్ప స్థాయి కావడం గమనార్హం. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బిఎస్ఇ) మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1,850 పాయింట్లు (4.60 తగ్గి 38,630 స్థాయికి చేరుకుంది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2,860 పాయింట్లు (6.20 శాతం) తగ్గి 42,999.82 వద్ద ట్రేడయింది. స్టాక్ మార్కెట్లో అమ్మకాల కారణంగా పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.14 లక్షల కోట్లు తగ్గింది. ఏప్రిల్ 4 శుక్రవారం బిఎస్ఇలో లిస్ట్ అయిన కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.403.34 లక్షల కోట్లుగా ఉంది. సోమవారం మార్కెట్ ముగిసిన తర్వాత ఇది దాదాపు రూ.389.25 లక్షల కోట్లకు తగ్గింది. వాల్‌స్ట్రీట్ 3 శాతం డౌన్ అమెరికా టారిఫ్‌లు యుఎస్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. డో జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1,213 పాయింట్లు (3.17 శాతం) పడిపోయి 37,101 పాయింట్ల వద్ద ముగిసింది. ఎస్ అండ్ పి 500 దాదాపు 181.37 పాయింట్లు అంటే 3.57 శాతం నష్టపోయి 4,892 పాయింట్లకు తగ్గింది. అదే సమయంలో నాస్‌డాక్ 623.23 పాయింట్లు (4 శాతం) నష్టపోయి 14,964 పాయింట్ల వద్ద స్థిరపడింది. హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ 13 శాతం, చైనా ఇండెక్స్ 7 శాతం పడిపోయాయి. ఆసియా మార్కెట్లలో జపాన్ నిక్కీ 7.83 శాతం, కొరియా కోస్పి ఇండెక్స్ 5.57 శాతం, చైనా షాంఘై కాంపోజిట్ ఇండెక్స్ 7.34 శాతం, హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ 13.22 శాతం, ఏప్రిల్ 3న అమెరికా డౌ జోన్స్ 3.98 శాతం తగ్గింది. వారెన్ బఫెట్ రూటే వేరు.. పెరిగిన సంపద ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్లు నష్టాలను చవిచూస్తుండగా పెట్టుబడి మాంత్రికుడు వారెన్ బఫెట్ సంపద మాత్రం పెరిగింది. ఆయన ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు రూ.1,100 బిలియన్లు (12.7 బిలియన్ డాలర్లు) సంపాదించారు. అంటే ముగ్గురు భారతీయ పారిశ్రామికవేత్తలు కలిసి కోల్పోయిన దానికంటే వాఫెట్ ఒక్కడే ఎక్కువ సంపాదించారు. బఫెట్ నికర విలువ 155 బిలియన్ డాలర్లకు చేరుకుంది. మరోవైపు ప్రపంచ నం.1 కుబేరుడు ఎలోన్ మస్క్ సంపద 130 బిలియన్ డాలర్లు క్షీణించగా, జెఫ్ బెజోస్ (45.2 బిలియన్ డాలర్లు), మార్క్ జుకర్‌బర్గ్ (28.1 బిలియన్ డాలర్లు), బెర్నార్డ్ ఆర్నాల్ట్ (18.6 బిలియన్ డాలర్లు), బిల్ గేట్స్ (3.38 బిలియన్ డాలర్లు) నష్టాలను చవిచూశారు. మార్కెట్ పతనానికి కారణాలు ట్రంప్ సుంకాలు అమెరికా భారతదేశంపై 26 శాతం సుంకం విధించగా, ఇతర దేశాలపైనా భారీ సుంకాలను ప్రకటించింది. చైనాపై అత్యధికంగా 34 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, వియత్నాంపై 46 శాతం, తైవాన్‌పై 32 శాతం సుంకాలు విధించారు. ఈ సుంకాల కారణంగా ఇన్వెస్టర్లలో ద్రవ్యోల్బణం, మాంద్యం భయాలు ఉండడంతో మార్కెట్లు అతలాకుతలం అయ్యాయి. చైనా ప్రతీకారంగా 34% సుంకం చైనా అమెరికాకు ధీటుగా స్పందించింది. గత శుక్రవారం చైనా అమెరికాపై 34 శాతం ప్రతీకార సుంకాన్ని ప్రకటించింది. ఈ కొత్త సుంకం ఏప్రిల్ 10 నుండి అమల్లోకి వస్తుంది. ఏప్రిల్ 3న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా ప్రతీకార సుంకాలను విధించారు. దీనిలో చైనాపై 34 శాతం అదనపు సుంకం విధించారు. ఇప్పుడు చైనా కూడా అమెరికాపై అదే సుంకాన్ని విధించింది. ఆర్థిక మందగమనం ఆందోళనలు సుంకాల కారణంగా వస్తువులు ఖరీదైనట్లయితే ప్రజలు తక్కువగా కొనుగోలు చేస్తారు. ఈ కారణంగా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుంది. అలాగే డిమాండ్ తక్కువగా ఉండటం వల్ల ముడి చమురు ధరలు కూడా తగ్గాయి. ఇది బలహీనమైన ఆర్థిక కార్యకలాపాలకు సంకేతం, ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీసింది. 1987 లాంటి 'బ్లాక్ మండే': జిమ్ క్రామెర్ న్యూయార్క్: 'బ్లాక్ మండే' అం చనా తర్వాత భారత స్టాక్ మార్కె ట్ కుప్పకూలింది. అమెరికా పరిస్థితి 1987 లాగా ఉండొచ్చు, యుఎస్ మార్కెట్లో 20 శాతం క్షీణత ఉ ంటుందని అమెరికన్ ని పుణులు హెచ్చరించారు. ఆర్థిక వ్యాఖ్యాత, మ్యాడ్ మనీ షో హోస్ట్ జిమ్ క్రామెర్ హెచ్చరిక నేపథ్యంలో భారత మార్కెట్లు 4 శాతం పతనంతో ట్రేడయ్యాయి. రెండు రోజుల క్రితం క్రామెర్ మాట్లాడుతూ, అమెరికా మార్కెట్ 1987 లాంటి 'బ్లాక్ మండే'ని ఎదుర్కోవచ్చని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పరస్పర సుంకాలతో ఈ పరిస్థితి ఏర్పడవచ్చని క్రామెర్ అన్నారు.



## ఆ నలుగురి సంపద రూ.85వేల కోట్లు ఆవిరి

ముంబయి: ప్రపంచ ఆర్థిక మాంద్యం భయం కారణంగా భా రత దేశంలోని టాప్ 4 బిలియనీర్లు అయిన ముకేశ్ అంబానీ, గౌత మ్ అదానీ, సావిత్రి జిందార్, ఫ్యామిలీ, శివ్‌నాడార్‌ల సం పద ఒకే రోజులో 10.3 బిలియన్ డాలర్లు (రూ.88,460 కో ట్లు) క్షీణించింది. సెన్సెక్స్ 3 వేల పాయింట్లకు పైగా పడిపోగా, మ రోవైపు నిఫ్టీ 22,000 దిగువకు పడిపోయింది. ఈ పతనం వల్ల దేశంలోని నలుగురు అత్యంత ధనవంతులు ఎక్కువగా ప్ర భా వితమయ్యారు. వారి సంపద కొన్ని గంటల్లోనే 10.3 బిలి య న్ డాలర్లు తగ్గింది. ఈ పతనంలో రియల్ టైమ్ ఫోర్బ్ బిలి యనీర్ల జాబితాలో భారతదేశపు అత్యంత ధనవంతుడైన పారి శ్రామికవేత్త ముకేశ్ అంబానీకి అతిపెద్ద దెబ్బ తగిలింది. ఆయన మొత్తం సంపద 3.6 బిలియన్ డాలర్లు తగ్గి 87.7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గౌతమ్ అదానీ కూడా 3 బిలియన్ డాలర్లు కోల్పోగా, ఇప్పుడు ఆయన సంపద 57.3 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈ జాబితాలో సావిత్రి జిందాల్, ఫ్యామిలీ 2.2 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడగా, వారి నికర విలువ 33.9 బిలియన్ డాలర్లకు తగ్గింది. టెక్నాలజీ దిగ్గజం శివ్ నాడార్ సంపద కూడా 1.5 బిలియన్ డాలర్లు తగ్గి 30.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది

## భారీగా తగ్గిన బంగారం ధర



దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1800 తగ్గి రూ.97,030 కి చేరుకుంది. అలాగే హైదరాబాద్‌లో కూడా 10 గ్రాముల బంగారం ధర రూ.1800 తగ్గి రూ.96,880 కి చేరుకుంది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబిజెఎ) ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,023 తగ్గి రూ.94,393కి చేరుకుంది. ఆదివారం ఈ బంగారం ధర 10 గ్రాములకు రూ.96,416 గా ఉంది. అదే సమయంలో వెండి ధర రూ. 191 పెరిగి రూ.95,917 కు చేరుకుంది. అంతకుముందు వెండి ధర కిలోకు రూ. 95,726 గా ఉంది. అంతకుముందు ఏప్రిల్‌లో బంగారం ధర రూ.1 లక్ష దాటి ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని నమోదు చేసింది.

## హెరిటేజ్ ఫుడ్స్ రికార్డ్ రెవెన్యూ..




గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25 )లో రికార్డ్ స్థాయిలో రూ.4,134.6 కోట్ల రెవెన్యూ సాధించినట్లు హెరిటేజ్ ఫుడ్స్ తెలిపింది. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 9 శాతం పెరుగుదల చోటు చేసుకున్నట్లు పేర్కొంది. కంపెనీ నికర లాభాలు 77 శాతం పెరిగి రూ.188.30 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. 10.4 శాతం వృద్ధితో రోజుకు 17.2 లక్షల లీటర్ల పాలు సమీకరించినట్లు వెల్లడించింది. పెరుగు, పన్నీర్‌లలో టాప్ 5 బ్రాండ్లలో ఒక్కటిగా నిలిచినట్లు తెలిపింది. పాల అమ్మకాలు ఏడాదికేడాదితో పోల్చితే 4.5 శాతం పెరిగి రోజుకు 11.6 లక్షల లీటర్లకు చేరినట్లు ఆ సంస్థ పేర్కొంది. సగటు లీటర్ విక్రయ ధర రూ.55.6గా ఉందని పేర్కొంది. ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా రికార్డ్ వార్షిక అమ్మకాలను సాధించినట్లు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మణి నారా తెలిపారు. నికర లాభాలు 77 శాతం పెరిగి రూ.188.3 కోట్లకు చేరాయన్నారు. భెల్ లాభాల్లో 42 శాతం వృద్ధి విద్యుత్, ఇంజనీరింగ్ ఉత్పత్తులను తయారు చేసే ప్రభుత్వ రంగ సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం 42.1 శాతం వృద్ధితో రూ.695.97 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.489.62 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.8,260.25 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో 29.7 శాతం పెరిగి రూ.10,715.21 కోట్లకు చేరింది. హ్యుందారు లాభాల్లో 4 శాతం తగ్గుదల ప్రముఖ కార్ల తయారీ దిగ్గజం హ్యుందారు ఇండియా నికర లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 4 శాతం తగ్గుదలతో రూ.1,614 కోట్ల నికర లాభాలు నవెూదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.1,677 కోట్ల లాభాలు సాధించింది. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ 1.5 శాతం పెరిగి రూ.17,940 కోట్లుగా చోటు చేసుకుంది.

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. ఇటీవలి కాలంలో నమోదైన లాభాల నేపథ్యంలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో, వారాంతపు చివరి ట్రేడింగ్ సెషన్‌లో కీలక సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ రెండూ నష్టాలను చవిచూశాయి. వివరాల్లోకి వెళితే, బీఎస్ఈ సెన్సెక్స్ 200.15 పాయింట్లు (0.24 శాతం) క్షీణించి 82,330.59 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ ఒక దశలో 82,514.81 గరిష్ఠ స్థాయిని తాకి, మరో దశలో 82,146.95 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అదేవిధంగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 42.30 పాయింట్లు (0.17 శాతం) నష్టపోయి 25,019.80 వద్ద ముగిసింది. గురువారం నాటి భారీ ర్యాలీ అనంతరం నిఫ్టీ కన్సాలిడేషన్ బాట పట్టినట్లు కనిపించింది.

## ఎలక్ట్రిక్ వాణిజ్య. అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన టాటా మోటార్స్, వెర్టెలో

ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలకు ఆకర్షణీయమైన లీజింగ్ పరిష్కారాలను అందించడంలో భాగంగా అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన టాటా మోటార్స్ మరియు వెర్టెలో నవతెలంగాణ ముంబై: టాటా మోటార్స్, భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు మరియు వెర్టెలో, బెస్పోక్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్, దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి రెండు కంపెనీల మధ్య ఒక అవగాహన ఒప్పందం (వీశీఖ)పై సంతకం చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, వెర్టెలో అనుకూలీకరించిన లీజింగ్ పరిష్కారాలను అందిస్తుంది, ఇది ఫ్లీట్ యజమానులు స్థిరమైన మొబిలిటీకి సజావుగా మారడానికి సహాయపడుతుంది. ఈ పరిష్కారాలు మొత్తం టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహన పోర్ట్‌ఫోలియోకు వర్తిస్తాయి. ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. రాజేష్ కౌల్, వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ ట్రక్స్, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ ఇలా అన్నారు, "టాటా మోటార్స్, ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రజాస్వామ్యీకరించడం మరియు స్థిరమైన రవాణా పరిష్కారాల ప్రాప్యతను విస్తరించడం పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది. మా అధునాతన ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలకు విస్తృత ప్రాప్యతను సాధించడానికి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ సహకారాల ద్వారా, మేము స్థిరమైన రవాణా పరిష్కారాలను వేగవంతం చేయడమే కాకుండా, భారతదేశంలో బలమైన %జుఎ% పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి కూడా దోహదపడుతున్నాము" ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, మిస్టర్ సందీప్ గంభీర్, %జజుూ%, వెర్టెలో ఇలా అన్నారు, "బస్సులు, ట్రక్కులు మరియు మినీ-ట్రక్కులు వంటి విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలలో %జుఎ% స్వీకరణను వేగవంతం చేయడంలో టాటా మోటార్స్‌తో భాగస్వామ్యం చేసుకోవడం



మాకు సంతోషంగా ఉంది. ఈ భాగస్వామ్యం బెస్పోక్ లీజింగ్ సొల్యూషన్‌లను సులభతరం చేస్తుంది మరియు వాణిజ్య ఫ్లీట్ ఆపరేటర్లకు ఎలక్ట్రిక్ మొబిలిటీని సహజ ఎంపికగా చేసే స్థిరమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి దోహదపడుతుంది. ఈ సహకారం టాటా మోటార్స్ మరియు వెర్టెలో ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల స్వీకరణను వేగవంతం చేయడానికి మరియు పర్యావరణ అనుకూల మొబిలిటీ పరిష్కారాలను స్థాయిలో రూపొందించడానికి వీలు కల్పిస్తుంది."టాటా మోటార్స్, టాటా ఏస్ జుఎ తో పాటు టాటా అల్ట్రా మరియు టాటా స్టార్‌బస్ శ్రేణిని మాస్-మొబిలిటీ సొల్యూషన్స్‌లో అందిస్తోంది. కంపెనీ టాటా ప్రైమా %జు.55ూ%, టాటా అల్ట్రా %జు%.12, టాటా మాగ్నా జుఎ బస్సు, టాటా అల్ట్రా జుఎ 9 బస్సు, టాటా ఇంటర్‌సిటీ %జుఎ% 2.0 బస్సు, టాటా ఏస్ ప్రో జుఎ మరియు టాటా ఇంట్రా జుఎ లను కూడా ప్రదర్శించింది, ఇవి విస్తృత అప్లికేషన్లలో మరియు కస్టమర్ అవసరాలకు అనుగుణంగా ఉంటాయి. ఆవిష్కరణ మరియు స్థిరత్వంపై దృఢమైన దృష్టితో, టాటా మోటార్స్ ట్రక్కులు, బస్సులు మరియు చిన్న వాణిజ్య వాహనాలలో దాని ఎలక్ట్రిక్ %జుఎ% పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ కొనసాగుతుంది. పెరుగుతున్న ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, బలమైన సేవా నెట్‌వర్క్ మరియు ఫ్లీట్ అప్‌టైమ్ మరియు ఖర్చులను ఆప్టిమైజ్ చేయడానికి టాటా మోటార్స్ ఫ్లీట్ ఎడ్జ్ అనే కనెక్టెడ్ ప్లాట్‌ఫామ్ ద్వారా మద్దతును అందిస్తూ, భారతదేశంలో సుస్థిరమైన రవాణా విప్లవానికి నాయకత్వం వహిస్తుంది.

## ఎఫ్‌డీలపై ఎస్బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు




న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మరోమారు వడ్డీ రేట్లకు కోత పెట్టింది. తాజాగా వడ్డీ రేట్లను 20 బేసిస్ పాయింట్ల (0.20శాతం) మేర తగ్గించింది. శుక్రవారం నుంచే ఈ కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయని తెలిపింది. అత్యధిక వడ్డీ ఇచ్చే 444 రోజుల స్పెషల్ డిపాజిట్ స్కీమ్ అమృత్ వృష్టితో పాటు అన్ని కాలావధి డిపాజిట్లపై ఈ కోత ఉంటుందని ఎస్బీఐ తెలిపింది. 444 రోజుల డిపాజిట్ స్కీమ్‌పై ఇప్పటివరకు 7.05 శాతం వడ్డీ ఇచ్చింది. తాజాగా దీన్ని 6.85 శాతానికి సవరించింది. రూ.3 కోట్ల లోపు ఎఫ్‌డీలపై 1-2 ఏండ్ల వ్యవధికి వడ్డీ రేటును 6.50శాతానికి పరిమితం చేసింది. కీలక వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండు సార్లు తగ్గించిన నేపథ్యంలో రుణాలు, ఎఫ్‌డీలపై బ్యాంక్‌లు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## పిటిషన్లకు నో చెప్పిన సుప్రీంకోర్టు

**పేపర్ లో తమ పేరు చూసుకోవాలన్నదే ప్రతి ఒక్కరి తాపత్రయం అని వ్యాఖ్య**
**మే 20న కేసు తదుపరి విచారణ**




న్యూఢిల్లీ: 2025 వక్ఫ్ చట్టం రాజ్యాంగ(ఝొనట ూాష్ జూవ్ఉఅశీఅం) బద్ధతను సవాల్ చేస్తూ తాజాగా దాఖలైన రెండు పిటషన్లను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రతిఒక్కరూ వార్తా పత్రికలలో తన పేరు చూసుకోవాలని కోరుకుంటారని సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసిహ్ లతో కూడిన ధర్మాసనం పెండింగ్ కేసు విచారణ సందర్భంగా మే 20న నిర్ణయిస్తామని స్పష్టం చేసింది. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ కేసులో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తుంది. సుప్రీంకోర్టులో శుక్రవారం నాడు ఒక పిటిషన్ విచారణకు వచ్చినప్పుడు కేంద్రం తరుపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యంతరం వ్యక్తం చేస్తూ, చట్టాన్ని సవాల్ చేస్తూ భారీగా పిటిషన్లు దాఖలు చేయడం సాధ్యం కాదని అన్నారు. కాగా, పిటిషనర్ తరపు న హాజరైన హాజరైన న్యాయవాది మాట్లాడుతూ ఏప్రిల్ 8న తాను పిటిషన్ దాఖలు చేశానని, ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ఎత్తి చూపిన లోపాలను తొలగించానని, కానీ తన పిటిషన్ ను లిస్ట్ లో చేర్చలేదని అన్నారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి ఒక్కరూ తన పేరు వార్తాపత్రికలలో రావాలని కోరుకుంటారని వ్యాఖ్యానించారు. న్యాయవాది తన పిటిషన్ ను పెండింగ్ లో ఉన్న పిటిషన్లతో చేర్చి విచారించాలని కోరగా ఆ విషయాన్ని ధర్మాసనం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. పిటిషన్ ను తోసిపుచ్చారు. పెండింగ్ లో ఉన్న పిటిషన్లలో జోక్యం చేసుకోవడానికి అనుమతించాలని పిటిషనర్ తరుపు న్యాయవాది కోరగా, మాకు ఇప్పటికే చాలా మంది జోక్యం చేసుకునేవారు ఉన్నారని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు ఎదుట గల మొత్తం పిటిషన్లలో ఐదు పటిషన్లను మాత్రమే విచారించాలని నిర్ణయించింది. వక్ఫ్ గా (ఝొనట ూాష్ జూవ్ఉఅశీఅం) ప్రకటించిన ఆస్తులను డి నోటిపై చేసే అధికారం, యూజర్ ద్వారా వక్ఫ్ , లేదా డీడ్ ద్వారా వక్ఫ్ వంటి మూడు అంశాలపై మే 20న మధ్యంతర ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను వింటామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. పిటీషనర్లు లేవనెత్తిన రెండో అంశం రాష్ట్ర వక్ఫ్ బోర్డులు , సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులకు సంబంధించినది. ఈ బోర్డులలో ఎక్స్ అఫిషియో సభ్యులు తప్ప ముస్లింలను మాత్రమే నియమించాలని వారు కోరుతున్నారు. మూడో అంశం కలెక్టర్ ఆ ఆస్తి ప్రభుత్వ భూమి అవునా కాదా అని నిర్ధారించేందుకు విచారణ నిర్వహించినప్పుడు వక్ఫ్ ఆస్తిని వక్ఫ్ గా పరిగణించరని చెప్పే నిబంధనకు సంబంధించినది. ఏప్రిల్ 17న కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బై యూజర్ తో సహా వక్ఫ్ ఆస్తులను డీ నోటిపై చేయబోమని, మే 5 వరకూ కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ , బోర్డులలో ఎటువంటి నియామకాలు చేయబోమని సుప్రీంకోర్టుకు హామి ఇచ్చింది. అలాగే మధ్యంతర స్టే ఇవ్వవద్దని సుప్రీంకోర్టును కోరింది.

## అమెరికా జైలు నుంచి 10 మంది ఖైదీలు పరారీ



అమెరికాలోని న్యూ ఓర్లాన్స్ నగరంలో ఉన్న ఓ జైలు నుంచి అత్యంత చాకచక్యంగా పది మంది ఖైదీలు తప్పించుకున్న ఘటన సంచలనం సృష్టిస్తోంది. వీరిలో కొందరు హంతకులు కూడా ఉ ండటంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. జైలులోని ఓ సెల్‌లో ఉన్న టాయిలెట్ వెనుక భాగంలో భారీ రంధ్రం చేసి, దాని ద్వారా ఖైదీలు బయటకు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన నిన్న రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో జరిగినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, న్యూ ఓర్లాన్స్‌లోని ఓర్లాన్స్ పారిష్ జస్టిస్ సెంటర్‌లో విచారణ ఎదుర్కొంటున్న, శిక్షలు ఖరారు కావాల్సిన ఖైదీలను ఉంచుతారు. పరారైన ఖైదీల వయసు 19 నుంచి 42 సంవత్సరాల మధ్య ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సెల్‌లోని టాయిలెట్ వెనుక గోడకు రంధ్రం చేసిన ఖైదీలు, అక్కడి నుంచి బయటి గోడ ఎక్కి సమీపంలోని రహదారిపైకి చేరుకున్నారని సమాచారం. ఈ ఘటనపై జైలు అధికారులు తీవ్రంగా స్పందించారు. ఖైదీలు తప్పించుకోవడంలో జైలు సిబ్బంది సహకారం ఉండవచ్చని జైలు అధికారి హట్సన్ అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే పది మందిలో ఇద్దరిని తిరిగి అదుపులోకి తీసుకున్నామని, మిగిలిన ఎనిమిది మంది కోసం ముమ్మరంగా గాలిస్తున్నామని జైలు వర్గాలు వెల్లడించాయి. ఖైదీల పరారీకి సంబంధించిన నిఘా కెమెరా దృశ్యాలు కూడా విడుదలయ్యాయి. ప్రస్తుతం పరారీలో ఉన్న ఖైదీల కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటన అమెరికాలోని జైళ్ల భద్రతా వ్యవస్థపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది

## గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులు

**-120 మంది పాలస్తీనియన్ల మృతి**
**-చర్చలు జరపాలంటే సాయం అందాల్సిందే : హమాస్**
**-గాజా అమ్మకానికేమీ లేదంటూ వ్యాఖ్యలు**



గాజా : గాజాపై ఇజ్రాయిల్ అమానుషంగా కొనసాగిస్తున్న భీకర దాడుల్లో 120మంది మరణించినట్లు పాలస్తీనా సహాయక సిబ్బంది బృందం వెల్లడించింది. గురువారం తెల్లవారుజాము నుండి ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న బాంబు దాడుల్లో మరణించిన వారి సంఖ్య 120కి పెరిగిందని గాజా పౌర రక్షణ సంస్థ తెలిపింది. ఇదిలావుండగా, ఈ నెలాఖరు నాటికి మానవతా సాయం పంపిణీని ప్రారంభించనున్నట్లు అమెరికా మద్దతు గల ఒక స్వచ్ఛంద సంస్థ తెలిపింది. హమాస్‌పై ఒత్తిడి పెంచే ఉద్దేశ్యంతో మార్చి 2 నుండి గాజాకు సాయాన్ని ఇజ్రాయిల్ నిలిపివేసింది. అయితే, చర్చలు జరపాలంటే ముందుగా యుద్ధంతో అతలాకుతలమైన గాజాకు మానవతా సాయాన్ని పునరుద్ధరించడమన్నది కనీస అవసరమని హమాస్ వ్యాఖ్యానించింది. గాజాకు మానవతా సాయం అందడం సానుకూల, నిర్మాణాత్మక చర్చలకు కనీస అవసరమని హమాస్ సీనియర్ అధికారి బాసెం నయూమ్ స్పష్టం చేశారు. ఆహారం, నీరు, మందులు వంటి ప్రాధమిక అవసరాలను పొందడం హక్కు గానీ చర్చలకు సంబంధించిన అంశం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. తగిన ఆహారం అందక అనేకమంది కరువు కాటకాల బారిన పడి మరణిస్తున్నారని, తాము గాజాలో పరిస్థితులను చూస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. గాజాను తాము స్వాధీనం చేసుకుని ఫ్రీడమ్ జోన్‌గా మారుస్తామని ట్రంప్ తిరిగి వ్యాఖ్యానించడంతో గాజా అమ్మకానికి రడీగా లేదని హమాస్ వ్యాఖ్యానించింది. ఆహారం, నీరు, ఇంధనం, మందులు వంటి నిత్యావసరాలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయని గత కొన్ని వారాలుగా ఐక్యరాజ్యసమితి సంస్థలు హెచ్చరిస్తునే వస్తున్నాయి. మంగళవారం దాడుల తర్వాత గాజాలో కేన్సర్ మరియు గుండె సంరక్షణను అందించే చివరి ఆస్పత్రి పనిచేయడం ఆగిపోయిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) తెలిపింది. దాడుల్లో పోగా ఇంకా మిగిలున్నవారిని ఇజ్రాయిల్ ఈ రకంగా చంపుతోంది అని పాలస్తీనాలో ఐరాస ప్రత్యేక దూత ఫ్రాన్సిస్కా ఆల్బనీస్ వ్యాఖ్యానించారు. డెర్ అల్–బలా%ఎ%పై జరిగిన దాడి అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక దాడులు చాలని, యుద్ధం ముగియాలని తాము ప్రార్థిస్తున్నామని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ యుద్ధానికి ఇక స్వస్తి చెప్పేలా అన్ని అంతర్జాతీయ సంస్థలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## ఒక్కరోజులోనే 115 మంది మృతి



గాజాలో ఇజ్రాయెల్ మారణహోమాన్ని సృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. గత మూడు రోజులుగా వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో శుక్రవారం ఒక్కరోజే ఐడీఎఫ్ జరిపిన దాడుల్లో ఏకంగా 115 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. గాజా శివార్లలోని దేర్ అల్ బలాహ్, ఖాన్ యూనిస్ నగరంతో సహా గాజావ్యాప్తంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఇజ్రాయెల్ సేనలు బాంబుల వర్షం కురుస్తూనే ఉన్నారు. ఈ దాడుల్లో 115 మంది ప్రాణాలు కోల్పోగా.. వందలాది మంది గాయపడినట్లు గాజా ఆరోగ్య శాఖ ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్ మినహా గల్ఫ్ దేశాలలో జరిపిన పర్యటన ముగిసిన నేపథ్యంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. గాజా స్ట్రిప్ సరిహద్దులపై ఇజ్రాయెల్ దిగ్బంధం మూడు నెలలుగా సాగుతోంది.

## ఇజ్రాయిల్ దాడుల్లో 120 మంది పాలస్తీనియన్లు మృతి



ఇజ్రాయిల్ అమానుష దాడుల్లో 120మంది మరణించినట్లు పాలస్తీనియన్ బృందం వెల్లడించింది. గురువారం తెల్లవారుజాము నుండి ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడుల్లో మరణించిన వారి సంఖ్య 120కి పెరిగిందని గాజా పౌర రక్షణ సంస్థ తెలిపింది. ఈ నెలాఖరు నాటికి సాయాన్ని ప్రారంభించనున్నట్లు అమెరికా మద్దతు గల ఎన్‌జిఒ తెలిపింది. మార్చి 2 నుండి ఇజ్రాయిల్ గాజాకు సాయాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. యుద్ధంలో దెబ్బతిన్న భూభాగానికి మానవతా సాయాన్ని పునరుద్ధరించడం చర్చల "కనీస అవసరం" కావాలని ఆ బృందం పట్టుబట్టింది. ఆహారం, నీరు, ఇంధనం మరియపు మందులు వంటి నిత్యావసరాలు కనిష్టస్థాయికి చేరుకున్నాయని గత కొన్ని వారాలుగా ఐక్యరాజ్యసమితి ఏజన్సీలు హెచ్చరిస్తున్నాయి. మంగళవారం ఇజ్రాయిల్ దాడి తర్వాత గాజాలో కాన్సర్ మరియు గుండె సంరక్షణ అందించే చివరి ఆస్పత్రి పనిచేయడం ఆగిపోయిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) తెలిపింది. మానవాళిలో మిగిలిన వారిని ఇజ్రాయిల్ చంపుతోంది అని పాలస్తీనాకి ఐరాస ప్రత్యేక నివేదికురాలు ఫ్రాన్సిస్కా ఆల్బనీస్ వ్యాఖ్యానించారు. డెయిర్ అల్–బలాపై జరిగిన దాడి అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక దాడులు చాలని, యుద్ధం ముగియాలని తాము ప్రార్థిస్తున్నామని స్థానిక వ్యక్తి పేర్కొన్నారు. అన్ని అంతర్జాతీయ సంస్థలు యుద్ధాన్ని ముగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గాజాలోకి సాయం ప్రవేశించడం అనుకూలమైన మరియు నిర్మాణాత్మక చర్చలకు కనీస అవసరమని హమాస్ సీనియర్ అధికారి బాసెం నయూమ్ పేర్కొన్నారు. ఆహారం, నీరు మరియు మందులను పొందడం ప్రాథమిక హక్కు, చర్చలకు సంబంధించిన అంశం కాదని తీవ్రంగా ధ్వజమెత్తారు.

## పుతిన్, ట్రంప్ సమావేశం అవసరమే ! కానీ

**క్రెమ్లిన్ వ్యాఖ్యలు**



మాస్కో : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య సమావేశం అవసరమైనదేనని, అయితే దానికి ముందస్తుగా చాలా సన్నాహాలు అవసరమని, సమావేశమంటూ జరిగితే కచ్చితంగా ఫలితం సాధించాల్సిందేనని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ శుక్రవారం వ్యాఖ్యానించారు. సాధ్యమైనంత త్వరగా పుతిన్‌తో తాను భేటీ కావాలనుకుంటున్నట్లు ట్రంప్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో పెస్కొవ్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అమెరికా, రష్యా ద్వైపాక్షిక సంబంధాల దృష్ట్యా చూస్తే ఈ సమావేశం కచ్చితంగా ప్రాధాన్యత గలదే, అంతర్జాతీయ వ్యవహారాలపై,అలాగే ప్రాంతీయ సమస్యలపై ఉన్నతస్థాయిలో తీవ్రంగా చర్చించడం అవసరమేనని పెస్కొవ్ పేర్కొన్నారు. ఇస్తాంబుల్‌లో జరుగుతున్న రష్యా, ఉక్రెయిన్ మధ్య చర్చల గురించి ప్రస్తావిస్తూ, రష్యా ప్రతినిధి బృందం మాస్కో నాయకత్వానికి నిరంతంగా సమాచారం తెలియచేస్తోందని చెప్పారు. వాస్తవ సమాచారం పుతిన్‌కు అందుతోందన్నారు. మరోవైపు రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు పుతిన్, ట్రంప్ సమావేశం అవసరమని ట్రంప్ డిప్యూటీ అసిస్టెంట్ సెబాస్టియన్ గోర్కా చెప్పారు. సరైన తరుణం ఆసన్నమైందని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుమించి వివరాలు వెల్లడించలేదు. ముగిసిన రష్యా, ఉక్రెయిన్ చర్చలు యుద్ధ ఖైదీల విడుదల ఒప్పందానికి ఓకే ఇస్తాంబుల్ : గత మూడేళ్ళలో మొదటిసారిగా రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య ప్రత్యక్షంగా చర్చలు జరిగాయి. యుద్ధానికి ముగింపునివ్వాలనే ఉద్దేశ్యంతో జరిగిన ఈ చర్చలు దాదాపు రెండు గంటల పాటు సాగాయి. కానీ ఈ చర్చల పట్ల ఎవరూ పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. బేషరతుగా కాల్పుల విరమణ జరగాలన్నది ఉక్రెయిన్ డిమాండ్‌గా వుంది. అసలు ఈ ఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించాలన్నది రష్యా అభిమతంగా వుంది. శాంతి చర్చలు ముగిసిన అనంతరం రష్యా ప్రతినిధి బృంద నేత వ్లాదిమిర్ మెదినిస్కీ మాట్లాడుతూ, ఇరు దేశాలు చెరో వెయ్యి మంది ఖైదీలన విడుదల చేసేందుకు అంగీకరించాయని చెప్పారు. 2022లో యుద్ధం ప్రారంభమైన తర్వాత కుదిరిన అతిపెద్ద యుద్ధ ఖైదీల మార్పిడి ఒప్పందమిది. చర్చలను పక్క దారి పట్టించేందుకు రష్యా అనామోదయోగ్యమైన ప్రాదేశిక డిమాండ్లు చేస్తోందని ఉక్రెయిన్ దౌత్య వర్గాలు వ్యాఖ్యానించాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే ప్రపంచ దేశాలు తీవ్రంగా ప్రతిస్పందించాలని జెలెన్స్కీ కోరారు. కొత్తగా రష్యాపై ఆంక్షలు విధించాలన్నారు. అల్బానియాలో యురోపియన్ సదస్సులో మాట్లాడుతూ జెలెన్స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## గాజాలో రక్తపాతం




గాజా : ఇజ్రాయిల్ మరోసారి తన దురాక్రమణ దాడులతో గాజాలో రక్తపాతం సృష్టించింది. బుధవారం గాజా అంతటా ఇజ్రాయిల్ జరిపిన బాంబు దాడుల్లో 84 మంది మరణించారు. ఉత్తర గాజాలోని జబాలియా, అల్–నహ్దా శరణార్థి శిబిరాలు, ఆసుపత్రులపై నిరంతరం బాంబు దాడులు జరిపింది. జబాలియాలో 50 మందికి పైగా మరణించారు. తెల్లవారుజామున ప్రజలు నిద్రిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. పగటిపూట అల్–నహ్దాలో జరిగిన బాంబు దాడుల్లో ఫుట్‌బాల్ ఆడుతున్న పిల్లలు మరణించారు. ఖాన్ యునిస్‌లోని యూరోపియన్ హాస్పిటల్ మరియు నాజర్ హాస్పిటల్‌పై బాంబు దాడి జరిపింది. నాజర్ హాస్పిటల్‌లో ఒక జర్నలిస్ట్ సహా ఇద్దరు వ్యక్తులు మరణించారు. బుధవారం గాజాలో ఇజ్రాయిల్ దాడుల్లో 30 మందికి పైగా పిల్లలు మృతి చెందారు. ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఊచకోతను వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని హమాస్ ఆరోపించింది. ఇజ్రాయిల్ గాజాను ప్రత్యక్ష నరకంగా మార్చిందని చైనా భద్రతా మండలికి తెలిపింది. భద్రతా మండలి జోక్యం చేసుకోవాలి ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా గాజా ప్రజలను ఆకలి, దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టివేస్తోందని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. యుఎన్ మానవ హక్కుల సమన్వయకర్త టామ్ ఫ్లెచర్ ఇజ్రాయిల్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఇజ్రాయిల్ పది వారాలకు పైగా గాజాలోకి నిత్యావసర వస్తువుల ప్రవేశాన్ని నిషేధించిందని పేర్కొన్నారు. మారణహోమాన్ని నివారించడానికి భద్రతా మండలి వెంటనే జోక్యం చేసుకోవాలని, గాజాలో పరిస్థితి గురించి ఫ్లెచర్ భద్రతా మండలికి వివరించారు. 21వ శతాబ్దంలో జరిగిన ఇంత దారుణమైన నేరంపై ఎలాంటి చర్య తీసుకున్నారో భవిష్యత్ తరాలకు వివరించడం సాధ్యమవుతుందని తెలిపారు. భద్రతా మండలితో కలిసి పనిచేసే ప్రతి ఒక్కరూ సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని ఫ్లెచర్ అన్నారు. అయితే, హమాస్‌కు మద్దతు ఇచ్చే ఏ మానవ హక్కుల సంస్థ అయినా ఆమోదయోగ్యం కాదని యుఎన్ కు ఇజ్రాయిల్ మిషన్ ప్రతిస్పందించింది. గాజా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ప్రపంచ ఆహార కార్యక్రమం గాజా డైరెక్టర్ ఆంథోనీ రెనార్డ్ భద్రతా మండలికి తెలిపారు. ఒకప్పుడు రోజుకు పది లక్షల మందికి ఆహారం అందించే గాజాలోని కమ్యూనిటీ కిచెన్‌లు ప్రస్తుతం రోజుకు 2.5 మిలియన్ల మందికి మాత్రమే భోజనం సిద్ధం చేస్తున్నాయని వెల్లడించారు.

## త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు




మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ.20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజరు మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్‌బిఐ అధినాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

# చక్కని ఆరోగ్యం

## ఆపిల్ సిడర్ వినేగార్ తో యాక్నేను ఎలా తగ్గించుకోవచ్చు?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): యాపిల్ సిడర్ వినేగార్ ద్వారా అందే బ్యూటీ బెనిఫిట్స్ అనేవి ఈ మధ్య కాలంలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. షుగర్, ఈస్ట్ మరియు ఆపిల్స్ నుంచి తయారైన ఈ ఒక రకమైన వినేగార్ బ్రౌనిష్ గోల్డ్ కలర్ లో ఉంటుంది. దీని నుంచి అనేక సౌందర్య అలాగే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వివిధ రకాల చర్మ సమస్యలను తగ్గించేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ ను ఉపయోగించడం ప్రాచుర్యం పొందిన విషయమే.అందుకే, దీన్ని ఎసెన్షియల్ స్కిన్ కేర్ ఇంగ్రీడియెంట్ గా పేర్కొంటారు. బ్యూటీ రొటీన్ లో యాపిల్ సిడర్ వినేగార్ ను ముఖ్యమైన స్థానం లభించడానికి కూడా ఒక కారణం ఉంది. ఈ పదార్థంలో వివిధ చర్మ సమస్యలను నివారించే గుణాలు కలవు.ఉదాహరణకు, ఇందులో అల్ఫా హైడ్రాక్సిల్ యాసిడ్స్ కలవు. ఈ పదార్థాలు చర్మంపై పేరుకున్న డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగిస్తాయి. అలాగే, చర్మానికి నిగారింపును అందిస్తాయి. స్కిన్ టెక్స్చర్ ను మెరుగుపరిచే గుణాలు కూడా ఇందులో పుష్కలంగా కలవు. అలాగే, స్కిన్ ఇన్ఫెక్షన్స్ కూడా తొలగిపోతాయి.యాక్నేను తగ్గించేందుకు యాపిల్ సిడర్ వినేగార్ అత్యద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో, సిట్రిక్, లాక్టిక్ మరియు ఎసిటిక్ యాసిడ్స్ కలవు. ఇవి చర్మం యొక్క పీహెచ్ లెవెల్స్ ను బాలన్స్ చేస్తాయి. యాక్నేకు దారితీసే బాక్టీరియాను నశింపచేస్తాయి. ఇందులో, లభించే యాంటీ ఇంఫ్లమేటరీ ప్రాపర్టీస్ అనేవి యాక్నే ద్వారా తలెత్తే ఇంఫ్లేమేషన్ , రెడ్ నెస్ తో పాటు దురదను తగ్గించి ఉపశమనాన్ని అందిస్తాయి. వివిధ అధ్యయనాలలో ఈ విషయం స్పష్టమైంది. యాపిల్ సిడర్ వినేగార్ అనేది యాక్నే బారిన పడే చర్మాన్ని సంరక్షిస్తుంది.ఆపిల్ సిడర్ వినేగార్ ని పైపూతగా స్కిన్ పై వాడితే స్కిన్ పోర్స్ లో దాగున్న మురికి అలాగే బాక్టీరియా తొలగిపోతాయి. దీన్ని రెగ్యులర్ గా వాడితే యాక్నే సమస్య తగ్గిపోతుంది.ఆపిల్ సిడర్ వినేగార్ ని యాక్నే ప్రోన్ స్కిన్ కలిగిన వారు ఏ విధంగా వాడితే వారి చర్మానికి మేలు కలుగుతుందో ఇక్కడ సరళంగా వివరించాము.యాక్నే సమస్యను తగ్గించుకునేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ టోనర్ ను తయారుచేయడమెలా?కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్2 కప్పుల డిస్టిల్డ్ వాటర్1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ఎలా వాడాలి:̰ ఈ పదార్థాలన్నిటినీ కలిపి మిశ్రమాన్ని తయారుచేయండి.̰ఈ మిశ్రమాన్ని ఒక స్ప్రే బాటిల్ లోకి తీసుకుని చల్లటి



అలాగే పొడి ప్రాంతంలో భద్రపరచండి.̰ ఈ టోనర్ ని కాటన్ బాల్ పై కాస్తంత స్ప్రే చేయండి.̰ ఈ కాటన్ బాల్ తో చర్మాన్ని సున్నితంగా రుద్దండి.ఎలా పనిచేస్తుంది?ఆపిల్ సిడర్ వినేగార్ లో ఉండే యాసిడిక్ ప్రాపర్టీస్ అనేవి అలోవెరా జెల్ లో లభించే యాంటీ ఆక్సిడెంట్స్ తో కలిసి చర్మాన్ని సంరక్షిస్తాయి. యాక్నేకి దారితీసే బాక్టీరియాను తొలగిస్తాయి. అలాగే, ఈ టోనర్ అనేది తరచూ యాక్నే బారిన పడే వారికి ఇంఫ్లేమేషన్ మరియు ఇచీనెస్ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది.యాక్నేను తొలగించడం కోసం యాపిల్ సిడర్ వినేగార్ పేస్ట్ ను తయారుచేయడమెలాకావాల్సిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్3 టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా1 టీస్పూన్ డిస్టిల్డ్ వాటర్ఎలా వాడాలి:̰ పైన పేర్కొన్న పదార్థాలని బాగా కలిపి పేస్ట్ ను తయారుచేయండి.̰ ప్రభావిత ప్రాంతంపై దీనిని అప్లై చేయండి.̰ ఐదు నుంచి పది నిమిషాల పాటు అలాగే ఉంచండి.̰ గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడగండి.ఎలా పనిచేస్తుంది:యాపిల్ సిడర్ వినేగార్ లోని సుగుణాలు బేకింగ్ సోడాలోని యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ తో కలిసి చర్మాన్ని డీటాక్సిఫై చేసేందుకు తోడ్పడతాయి. తద్వారా, యాక్నేకు దారితీసే బాక్టీరియాను తొలగిస్తాయి. యాక్నేను తొలగించేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ స్క్రబ్:కావాల్సిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్2 టేబుల్ స్పూన్ల గ్రాన్యులేటెడ్ షుగర్ఎలా వాడాలి:̰ ఈ పదార్థాలని బాగా కలపండి.̰ తయారైన మిశ్రమంతో ముఖంపై స్క్రబ్ చేయండి.̰ గోరువెచ్చటి నీటితో రిన్స్ చేయండి.ఎలా పనిచేస్తుందిఈ స్క్రబ్ చర్మాన్ని ఎక్స్ఫోలియెట్ చేసేందుకు తోడ్పడుతుంది. పోర్స్ లో పేరుకున్న మురికిని తొలగించి ఇన్ఫెక్షన్ కు దారితీసే బాక్టీరియాపై పోరాటం జరుపుతుంది. ఆపిల్ సిడర్ వినేగార్ లో ఉండే యాసిడిక్ ప్రాపర్టీస్ షుగర్ లో ఉండే హ్యూమెక్టన్ట్ ఏజెంట్స్ తో కలిసి చర్మం యొక్క పీ హెచ్ లెవల్స్ ని బాలన్స్ చేసేందుకు తోడ్పడతాయి. ఆ విధంగా యాక్నే బ్రేకవుట్స్ ను తొలగిస్తాయి.ఆపిల్ సిడర్ వినేగార్ స్టీమ్కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్స్ ఆపిల్ సిడర్ వినేగార్2 కప్పుల బాయిల్డ్ వాటర్3 లేదా నాలుగు చుక్కల టీ ట్రీ ఆయిల్ఎలా వాడాలి:̰ బాయిల్డ్ వాటర్ ని ఒక పెద్ద పాత్రలోకి తీసుకోండి. అందులో పైన పేర్కొన్న పదార్థాలను వేయండి.̰ ఈ నీటిని ముఖానికి ఆవిరి పట్టించండి. ఈ క్రమంలో ఆవిరి బయటకు పోకుండా తలపై టవల్ తో కవర్ చేసుకోండి.̰ ఇలా పది నుంచి పదిహేను నిమిషాల పాటు ఆవిరి పట్టండి.̰ గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఇదెలా పనిచేస్తుంది:పోర్స్ లో పేరుకుపోయిన డెడ్ స్కిన్ సెల్స్ అలాగే మురికి వలన యాక్నే సమస్య తలెత్తుతుంది. ముఖానికి ఆవిరిపట్టేటప్పుడు మూసుకుపోయిన పోర్స్ అనేవి తెరుచుకుంటాయి. ఆ విధంగా పోర్స్ క్లీన్ అవుతాయి. ఈ విధానంలో ఆవిరి పెట్టడం ద్వారా ఆపిల్ సిడర్ వినేగార్ మరియు టీ ట్రీ ఆయిల్ లోని సుగుణాలు చర్మంలోకి ప్రవేశించి చర్మాన్ని నరిష్ చేస్తాయి.

## వెరికోస్ వెయిన్స్ ను బయటకు స్పష్టంగా కనపడకుండా చేసే అలంకరణ చిట్కాలు!




హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వెరికోస్ వెయిన్స్ / స్పైడర్ వెయిన్స్ కారణంగా మీకు ఇష్టమైన చిన్న స్కర్టులు మరియు దుస్తులను వేసుకోలేకపోతున్నారా? మీ సమాధానం అవును అయితే, ఈ వ్యాసం మీ కోసమే! ఈ వ్యాసంలో, వెరికోస్ వెయిన్స్ / స్పైడర్ వెయిన్స్ కవర్ చేయడానికి పనికొచ్చేకొన్ని మేకప్ చిట్కాలను మీకు తెలియజేస్తున్నాము, తద్వారా ఆత్మవిశ్వాసంతో మీరు బయటికి అడుగు పెట్టవచ్చు.కాళ్ళలో వాచి, ఉబ్బినట్లు కనిపించే సిరలను సాధారణంగా వెరికోస్ వెయిన్స్ / స్పైడర్ వెయిన్స్ అంటారు. రక్త ప్రసరణ సరిగ్గా లేనప్పుడు ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితి సాధారణంగా పెద్దలలో కనిపిస్తుంది. వీటిని వైద్యపరంగా మరియు సహజంగా చికిత్స చేయడానికి అనేక పద్ధతులు ఉన్నాయి.వెరికోస్ వెయిన్స్ చికిత్సకు కొన్ని గృహవైద్య సహజ నివారణలు ఉన్నప్పటికీ, ఈ చికిత్సలు ఫలితం ఇవ్వడానికి కొంత సమయం పడుతుంది. కానీ, అలంకరణ ఉత్పత్తుల సహాయంతో, వీటిని బయటకు స్పష్టంగా కనపడకుండా చేయడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి. మేకప్ తో, వీటిని ఎలా దాచి పెట్టవచ్చో, దానికై మనం ఏమి చెయ్యాలో తెలుసుకుందాం.వెరికోస్ వెయిన్స్ ను బయటకు స్పష్టంగా కనపడకుండా చేసే అలంకరణ చిట్కాలు! స్టెప్ 1: టానింగ్ లోషన్ ను ఉపయోగించండిమీరు దుస్తులను ధరించదానికి ముందే, టానింగ్ లోషన్ మీ కాళ్ళపై రాసుకోవాలి. ఇలా చేస్తే కనుక, మీ దుస్తులపై మరకలు పడే అవకాశం ఉండదు. లేదు. టానింగ్ లోషన్ ను ఎంపిక చేసుకున్నప్పుడు, మీ చర్మం యొక్క రంగుకు దగ్గరగా ఉన్నదాన్ని ఎంచుకోండి. అప్పుడు, మీ వెరికోస్ వెయిన్స్ ను పూర్తిగా దాచి పెట్టవచ్చు. మీ చేతిలోకి కొంచెం టానింగ్ లోషన్ ను తీసుకుని, మీ కాళ్ళకు రాసుకోండి.

స్టెప్ 2: శరీరానికి మేకప్ వేసుకోవడం.టానింగ్ లోషన్ ను ఉపయోగించిన తరువాత దశలో, మీ శరీరానికి మేకప్ వేసుకోండి. చర్మం యొక్క రంగును పోలి ఉండే మేకప్ వేసుకుని, స్పాంజితో దానిని అద్దుతూ, వ్యాపించేలా చేయండి. వెరికోస్ వెయిన్స్ కలిగి ఉన్న భాగాన్ని మాత్రమే కాక, మొత్తం కాలంతా సమానంగా, చర్మం సహజంగా, అందంగా కనపడేలా రాసుకోండి. మీ మొకాళ్ళ దిగువ భాగంలో వెరికోస్ వెయిన్స్ ఉన్నట్లైతే, పాదం నుండి మోకాలి వరకు మేకప్ వేసుకోండి. మేకప్ మీ చర్మంపై సమానంగా పరచుకునేలా సహజంగా ఉంటూనే, వెరికోస్ వెయిన్స్ ను పూర్తిగా కప్పి ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి.స్టెప్ 3: కన్సీలర్ఈ దశలో, మీకు ఒక వాటర్ ప్రూఫ్ కన్సీలర్ మరియు ఒక సన్నని ఐలైనర్ బ్రష్ అవసరం. మీరు ఎంచుకున్న కన్సీలర్, మీ శరీరం యొక్క రంగు కంటే తేలికైనదై ఉండాలి. కన్సీలర్ లో ఐలైనర్ బ్రష్ ముంచి మరియు వెరికోస్ వెయిన్స్ / స్పైడర్ వెయిన్స్ ను కప్పేయాలి. కన్సీలర్ ను సన్నని పొరలా మాత్రమే రాసుకోవాలి.స్టెప్ 4: కన్సీలర్ ను బ్లెండ్ చేయండి.కన్సీలర్ ను రాసుకున్న తరువాత, మీ వెరికోస్ వెయిన్స్ ను దాచిపెట్టడానికి దానిని వాటి మీద సమానంగా పరచుకునేట్టు అద్దటం చాలా ముఖ్యం. దీనికై ఒక పరిశుభ్రమైన స్పాంజ్ ను ఉపయోగించండి. దీనితో సమానంగా మీ చర్మంపై ఏ విధమైన ప్యాచులు ఏర్పడకుండా అద్దండి.మీకు ఉన్న వెరికోస్ వెయిన్ సమస్య, శాశ్వతమైనది కానట్లయితే, మీరు దానిని తాత్కాలికంగా వదిలించుకోవాలని కోరుకుంటే, దాన్ని కనిపించకుండా దాచాలంటే, ఏరోసోల్ లెగ్ స్ప్రే ఉత్పత్తులను ఉపయోగించవచ్చు. “ఎయిర్ బ్రష్ లెగ్స్” అని పిలువబడే ఈ ఉత్పత్తులను, మొదట మీ చేతులపై చల్లుకుని, మునివేళ్ళ సహాయంతో వేరికోస్ వెయిన్స్ మీదుగా నెరపండి. వెరికోస్ వెయిన్స్ ను కనపడకుండా చేయడానికి అవలంబించవలసిన ఇతర చిట్కాలు:కలబంద గుజ్జు:కలబంద గుజ్జు యొక్క నయం చేసే లక్షణాలు ప్రభావవంతంగా వేరికోస్ వెయిన్ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. తగినంత మొత్తంలో కలబంద గుజ్జును తీసుకుని, ప్రభావిత ప్రదేశంలో కనీసం రోజుకు రెండుసార్లు మర్దన చేసుకోండి. గోరువెచ్చని నూనెను ఉపయోగించండి:వేరికోస్ వెయిన్స్ చికిత్సకు వేడి నూనెతో మర్దన చేసుకోవడం మరో ప్రత్యామ్నాయం. ఇలా చేస్తే రక్త ప్రసరణను మెరుగవుతుంది.

## శారీరిక బలానికి ఈ 5 యోగాసనాలు చేసే సహాయం అంతా ఇంతా కాదు. .!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీ ఆత్మస్థైర్యానికి శరీరాకృతి మరియు అంతర్గత శక్తి చేసే సహాయం అంతా ఇంతా కాదు. ఈ రెండు విషయాలు, దైనందిక జీవనంలో ప్రతి అంశం మీద కూడా సానుకూల మరియు ప్రతికూల ప్రభావాలను కలిగి ఉంటాయి. సరైన శారీరికబలంలేని వ్యక్తి అనేక ఆరోగ్య మరియు మానసిక సమస్యలను ఎదుర్కోక తప్పదు. ముఖ్యంగా, నరాల అస్థిరత, నరాల బలహీనత, బలహీన రోగ నిరోధక వ్యవస్థ, డీ హైడ్రేషన్, రక్తపోటు అసాధారణ ఫలితాలతో పాటు హార్మోనుల అసమతౌల్యం వంటి దారుణమైన పరిస్థితులను కూడా ఎదుర్కోక తప్పదు.కావున ఎటువంటి శారీరిక అసాధారణ స్థితులను లేదా ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు మీకు అనిపించిన ఎడల, క్రమంగా జీవనశైలిలో మార్పులు తీసుకుని రావాలని అర్థం. ముఖ్యంగా ఆహార ప్రణాళిక, మరియు వ్యాయమం.యోగాభ్యాసం, బలహీనతను నివారించడానికి, మరియు మానసికంగా, శారీరికంగా నూతనోత్తేజం పెరిగే క్రమంలో ఉపయోగపడే, సహజమైన మరియు ఆచరణాత్మక మార్గంగా ఉంటుంది. ఇది మీ శరీరం యొక్క భౌతిక మరియు మానసిక స్థితిగతులను క్రమబద్ధీకరించడానికి అద్భుతంగా పనిచేస్తుంది. రోజులో కనీసం అరగంట నుండి గంట సమయం యోగాసానాలకు కేటాయించడం ద్వారా అద్భుతమైన ఫలితాలను పొందగలరని నిపుణుల అభిప్రాయం.యోగాలో కొన్ని ఆద్యాత్మిక ధోరణి కలిగినవిగా కూడా ఉన్నాయి, క్రమంగా ఇది శరీరం లోపలి విస్తృత శ్రేణి కండరాలను మరియు కీళ్ళను బలపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మానసిక స్థితిగతులను చక్కదిద్దేక్రమంలో ఎంతగానో సహాయపడుతుంది. శారీరిక బలం అంటే ఏమిటి?శరీరం యొక్క బలం, ఒక వస్తువును కదిలించడం లేదా, ఏదైనా శారీరిక శ్రమ సంబంధించిన అంశాలలో బయటపడుతుంది. యోగాభ్యాసం ముఖ్యంగా శారీరిక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుంది. శారీరిక శ్రమతో పాటు, ఇతర బాహ్య మరియు మానసిక శక్తులను ఎదుర్కోవడం వంటివి తరచుగా దైనందిక జీవనంలో తారసపడే అంశాలుగా ఉంటాయి. కావున శరీరానికి తగినంత బలాన్ని చేకూర్చడం ఖచ్చితంగా అవసరం.ఇక్కడ చెప్పబోయే ఈ 5 యోగాసనాలు, మీ దైనందిక జీవనంలో శారీరిక, మానసిక బలానికి అత్యంత దోహదం చేసే ఉత్తమమైన ఆసనాలుగా ఉన్నాయి.దృఢమైన శరీరాకృతి, బలానికి ఈ 5 యోగాసనాలు చేసే సహాయం అంతా ఇంతా కాదు. .!1. పాదహస్తాసన:ఈ యోగాసనం మీ శరీర ఉదర కండరాలను బలపరుస్తుంది మరియు ఈ అభ్యాసనం వేగంగా నిర్వహించిన ఎడల, ఇది కడుపు చుట్టూ పేరుకున్న కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ వ్యాయామం చేయుడానికి, మీరు నేరుగా వెన్నెముకతో నిలబడాలి. మీ చేతుల్ని పైకి ఎత్తి, ఊపిరి పీలుస్తూ, క్రిందికి వంగుతూ ఊపిరి వదలాలి. ఈక్రమంలో మీ నుదురును మోకాలి వద్దకు తీసుకురావటానికి ప్రయత్నించండి మరియు మీ చేతులు నేలను తాకేలా, లేదా కనీసం మీ బ్రొటనవేలిని తాకడానికైనా ప్రయత్నించండి. మీరు మీ చీలమండను పట్టుకొని కూడా ప్రయత్నించవచ్చు. కొన్ని సెకండ్ల పాటు ఉండి తిరిగి యధాస్థితికి రావలసి ఉంటుంది. 2. భుజంగాసనం లేదా కోబ్రా పోజ్:మీ వెన్నెముకకు ఉత్తమమైన వంగే గుణాన్ని ఇవ్వదలచిన ఎడల, ఈ ఆసనం మీకు ఉపయోగపడుతుంది. వెన్ను నొప్పి నుండి ఉపశమనం కలిగించడంలో మరియు మీ వెన్నెముక దృఢత్వ%శీ% మెరుగుపరచడంలో ఈ ఆసనం సహాయం చేస్తుంది. అది అమలు చేయడానికి, మీ పొత్తికడుపును మరియు గడ్డాన్ని నేలమీద ఉంచాలి మరియు మీ అరచేతులను నేలపై ఉంచి, నెమ్మదిగా ఉదరం మీదుగా నిలబడాలి. ఈ సమయంలో మీ కాలి బొటన వేళ్ళు, నేలకు తాకి ఉన్నాయని నిర్ధారించుకోండి. మూడు నిమిషాలు ఇదే స్థానంలో ఉండి, తిరిగి యధాస్థితికి రావలసి ఉంటుంది. పలుమార్లు చేయడం ద్వారా ఉత్తమమైన ఫలితాలను పొందగలరు.3. శలభాసన:మీ పిరుదుల భాగం మరియు తొడల నుండి ఒత్తిడిని తగ్గించడానికి శలాభాసనం పనిచేస్తుంది. తత్ఫలితంగా మీ పిరుదులు మరియు కటి ప్రాంతం ఉత్తమంగా బలపడుతుంటుంది. మీ ఉదరం మరియు గడ్డం మీద పడుకుని ఈ ఆసానాన్ని చేయవలసి ఉంటుంది. మీరు మీ చేతులను, భుజాలకు సమాంతరంగా ఉంచండి, తర్వాత నెమ్మదిగా రెండు కాళ్ళను పిరుదుల మీదుగా పైకి లేపవలసి ఉంటుంది. కాళ్ళు లేపిన తర్వాత, నెమ్మదిగా ఊపిరి పీల్చి వదులుతూ ఉండాలి. కనీసం 5 నుండి 10 సార్లు ఈ ఆసనాన్ని పునరావృతం చేయండి.4. గజాసనం:కటి కండరాలను, వెన్నెముక మరియు ఉదర కండరాలను బలపరుచుటకు గజాసనం ఉత్తమంగా సహాయం



చేస్తుంది. నేరుగా నిలబడి మీ అరచేతులను జోడించండి. జోడించిన చేతులు పైకెత్తే క్రమంలో ఊపిరి తీసుకుంటూ, తిరిగి మోకాళ్ళ మధ్యలోకి తీసుకొచ్చే క్రమంలో ఊపిరి వదులుతూ ఈఆసనాన్ని చేయవలసి ఉంటుంది. ఈ యోగాభ్యాసాన్ని 20 సార్లు పునరావృతం చేయడం ద్వారా మంచి ఫలితాలను పొందగలరు. 5. డాల్ఫిన్ భంగిమ:డాల్ఫిన్ భంగిమ, సాధారణంగా తలను సక్రమంగా ఉంచే క్రమంలో ఒక సన్నాహక వ్యాయామంగా నిర్వహిస్తారు. ఇది మీ చేతులను పటిష్టంగా కూడా ఉంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. మీరు మోకాళ్ళు మరియు మోచేతులపై కూర్చుని, వెన్నెముకను బల్లపరుపుగా నిటారుగా ఉంచే భంగిమ ద్వారా ఈప్రక్రియ ప్రారంభమవుతుంది. నెమ్మదిగా మీరు విలోమ %ఎ% ఆకారంలో, మోచేతులు మరియు బ్రొటన వేళ్ళపై నిలబడవలసి ఉంటుంది. ఆ భంగిమలో ఊపిరి తీసుకుంటూ, తిరిగి యధాస్థితికి వచ్చే క్రమంలో ఊపిరి వదలవలసి ఉంటుంది. కానీ తల, నేలను తాకేలా చేయకూడదని గుర్తుంచుకోండి. మీరు విలోమ %ఎ% భంగిమకు తిరిగి వెళ్ళే క్రమంలో ఊపిరి తీసుకుంటూ ఉండాలి. ఈ ప్రక్రియ సుమారు 15మార్లు కొనసాగించడం ద్వారా మంచి ఫలితాలను పొందగలరు.ఈ వ్యాసం మీకు నచ్చినట్లయితే మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇటువంటి అనేక ఆసక్తికర, ఆహార, ఆరోగ్య, జీవన శైలి, ఆద్యాత్మిక, వ్యాయామ, లైంగిక తదితర సంబంధిత విషయాల కోసం బోల్డ్స్కై పేజీని తరచూ సందర్శించండి. ఈ వ్యాసం పై మీ అభిప్రాయాలను, వ్యాఖ్యలను క్రింద వ్యాఖ్యల విభాగంలో తెలియజేయండి.

## నోటి దుర్వాసన వేధిస్తోందా? ఈ రెమెడీస్ నోటి దుర్వాసన నుంచి విముక్తి కలిగిస్తాయి

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): నోటి దుర్వాసన సమస్య బారిన ప్రపంచంలో ప్రతి నలుగురిలో ఒకరు గురవుతున్నారు. నోటి దుర్వాసనను హాలిటోసిస్ అని కూడా అంటారు. దీని వలన మానసిక ఒత్తిడి అధికమయ్యే అవకాశం ఉంది. ఈ సమస్యతో బాధపడుతున్నవారు ఎంబరాస్మెంట్ కి గురవుతారు. డెంటిస్ట్ ల ప్రకారం టూత్ డీకే మరియు చిగుళ్ల వ్యాధి తరువాత నోటి దుర్వాసన వలెనే చాలా మంది డెంటల్ కేర్ ను తీసుకుంటారు.ఈ ఆర్టికల్ లో నోటి దుర్వాసనకు దారితీసే కారణాల గురించి అలాగే పాటించవలసిన రెమెడీస్ గురించి వివరించాము. లైఫ్ స్టైల్ లో చిన్న చిన్న మార్పులతో పాటు నివారణ పద్దతులను కూడా వివరించాము. అయితే, మీరెన్ని జాగ్రత్తలు తీసుకున్నా నోటి దుర్వాసన సమస్య తగ్గుముఖం పట్టకపోతే మీరు వెంటనే వైద్యున్ని సంప్రదించాలి. ఈ సమస్య వెనకున్న కారణాన్ని తెలుసుకోవాలి.బ్యాడ్ బ్రెత్ కి దారితీసే కారణాలు?̰ ఓరల్ హైజీన్ ను పాటించకపోవడం̰ కట్టుడు పళ్ళు̰ స్మోకింగ్̰ చిగుళ్ల వ్యాధి, కేవిటీస్ మరియు ఇన్ఫెక్షన్స్̰ డ్రై మౌత్̰ ఆరోగ్య స్థితి̰ సరైన ఆహారం తీసుకోకపోవడం̰ డయాబెటిస్నోటి దుర్వాసన సమస్యను తగ్గించేందుకు తోడ్పడే నేచురల్ రెమెడీస్ప్రకృతిలో మనకు లభ్యమవనివి లేనే లేవు. అనారోగ్య సమస్య వలన కాకుండా సాధారణంగా ఎదురయ్యే నోటి దుర్వాసనను తగ్గించేందుకు హోమ్ రెమెడీస్ తోడ్పడతాయి. నోటి దుర్వాసన సమస్యను ఇంటి వద్దే సులభంగా తొలగించుకునేందుకు తోడ్పడే [illegible] మైక్రోబయాల్ నేచర్ కలిగినది. మరోవైపు పెరుగులో నోటి దుర్వాసనని కలిగించే బాక్టీరియాను హరించే సామర్థ్యం కలదు.ఒక కప్పు ఆపిల్ గుజ్జును, ఒక కప్పు తురిమిన క్యారట్ మరియు మూడు నుంచి ఐదు టేబుల్ స్పూన్ల లో ఫ్యాట్ పెరుగును తీసుకుని బాగా కలపండి. దీనిపైన దాల్చిన పొడిని చల్లండి. దీన్ని తీసుకోండి. ఈ మిశ్రమం నోటి దుర్వాసన సమస్యను తగ్గిస్తుంది.2. వార్మ్ సాల్ట్ వాటర్ రిన్స్:సెలైన్ సొల్యూషన్ తో మౌత్ రిన్స్ అనేది నోటి దుర్వాసనను తొలగించేందుకు తోడ్పడే గొప్ప రెమెడీ. ఈ సెలైన్ సొల్యూషన్ అనేది నోటిలో అలాగే గొంతులో బాక్టీరియా బిల్డ్ అప్ ను తొలగిస్తుంది. 3. టీ ట్రీ ఆయిల్:ఒకటి లేదా రెండు చుక్కల టీ ట్రీ ఆయిల్ ను గ్లాసుడు వెచ్చటి నీళ్లలో వేయండి. ఈ నీళ్లతో ఐదు నిమిషాల వరకు గార్గిల్ చేయండి. టీ ట్రీ ఆయిల్ అనేది అద్భుతమైన యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ గా పనిచేస్తుంది. తద్వారా, బాక్టీరియాపై పోరాడి నోటి దుర్వాసన నుంచి విముక్తిని తీసుకొస్తుంది. 4. లవంగాలు, మెంతులు మరియు ఇలాచీని నమలండి:నేచురల్ మౌత్ ఫ్రెషనర్ కోసం మీరు అన్వేషిస్తున్నట్టయితే మెంతులు, లవంగాలు అలాగే ఇలాచీని వాడండి. ఇవి నేచురల్ మౌత్ ఫ్రెషనర్ లా పనిచేస్తాయి. 5. మింట్, బేసిల్ మరియు సీలాంట్రోను ప్రయత్నించండి:నేచురల్ రెమెడీస్ తో చిగుళ్లను అలాగే దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని మీరు భావిస్తున్నట్టయితే సీలాంట్రో , మింట్ మరియు తులసాకులను నమలడం ప్రారంభించండి. వీటిలో ఉండే క్లోరోఫిల్ అనేది శరీరాన్ని లోలోపల నుంచి డియోడరైజ్ చేస్తుంది. తద్వారా, నోటి దుర్వాసన సమస్య తొలగిపోతుంది.6. గ్రీన్ టీ:గ్రీన్ టీ అనేది తాత్కాలికంగా నోటిదుర్వాసన సమస్యను తగ్గిస్తుంది. ఇందులో డియోడరెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ ఏజెంట్స్ ఇందుకు తోడ్పడతాయి. గ్రీన్ టీ లో లభ్యమయ్యే పోలీ ఫెనాల్స్ అనేవి నోటి దుర్వాసనను అరికడతాయి. రోజుకు మూడు కప్పుల గ్రీన్ టీ ను తీసుకోవడం ద్వారా హాలిటోసిస్ నుంచి ఉపశమనం పొందండి. 7. అలో వెరా:అలోవెరా అనేది యాంటీ ఫంగల్ మరియు యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ గా పనిచేస్తుంది. ఇది ప్లేక్ ని నియంత్రించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. మౌత్ వాష్ లా పనిచేస్తుంది. 8. ఆపిల్ సైడర్ వినేగార్:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సైడర్ వినేగార్ ని ఒక గ్లాసుడు నీళ్ళల్లోకి తీసుకుని దీన్ని మౌత్ వాష్ లా ఐదు నిమిషాల పాటు వాడండి. ఆ తరువాత ప్లెయిన్ వాటర్ తో రిన్స్ చేయండి. వినేగార్ లో లభ్యమయ్యే యాంటీ బాక్టీరియల ప్రాపర్టీస్ అనేవి నోటి దుర్వాసనను అరికడతాయి.9. కొబ్బరి నూనె:ఒక టేబుల్ స్పూన్ వర్జిన్ కోకోనట్ ఆయిల్ ను తీసుకుని ఐదు నిమిషాల పాటు పుక్కిలించండి. ఈ ప్రాసెస్ తరువాత గోరువెచ్చటి నీటితో మౌత్ వాష్ చేసుకోండి. ఈ పద్దతిని ప్రతి రోజూ పాటిస్తే నోటి దుర్వాసన సమస్య తొలగిపోతుంది. కొబ్బరి నూనె నోటి ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు తోడ్పడుతుంది. నోట్లోని బాక్టీరియాను నిర్మూలిస్తుంది. 10. అల్లం రసం:ఒక టీస్పూన్ అల్లం రసాన్ని గ్లాసుడు వేడి నీటిలో జోడించి ఈ సొల్యూషన్ తో నోటిని రిన్స్ చేయండి. ఈ ప్రాసెస్ ను ప్రతి రోజూ మీల్స్ తరువాత పాటించండి. నోటి దుర్వాసన తొలగిపోతుంది. అల్లంలో యాంటీ మైక్రోబయాల్ ప్రాపర్టీస్ కలవు. ఇవి ఇన్ఫెక్షన్ ను తొలగించి నోటి దుర్వాసనకు పోగొడుతుంది.11. ఇలాచీ:మీరు తీసుకునే ఆహారంలో వెల్లుల్లి మరియు ఉల్లిపాయను ఎక్కువగా ఉపయోగించడం వలన కూడా నోటి దుర్వాసన సమస్య ఎదురవవచ్చు. భోజనం తరువాత ఇలాచీను నమలండి. ఇలాచీను మొత్తంగా నమలవచ్చు. లేదా, ఇలాచీ లోని గింజలను తీసుకుని నమలవచ్చు. ఇలాచీ అనేది మౌత్ ఫ్రెషనర్ గా పనిచేస్తుంది. నోటి దుర్వాసనను తొలగిస్తుంది.12. నిమ్మ, దాల్చిన మరియు తేనె:రెండు తాజా నిమ్మకాయల నుంచి సేకరించిన



నిమ్మరసాన్ని ఎయిర్ టైట్ కంటైనర్ లోకి తీసుకోండి. అందులోకి అర టేబుల్ స్పూన్ దాల్చిన పొడిని అలాగే రెండు టేబుల్ స్పూన్ల తేనెను జోడించండి. ఒక కప్పుడు వేడి నీటిని పోసి కంటైనర్ ను షేక్ చేయండి. రెండు టేబుల్ స్పూన్ల ఈ మిశ్రమాన్ని మౌత్ వాష్ గా బ్రష్ చేసిన తరువాత వాడండి. ప్లెయిన్ వాటర్ తో రిన్స్ చేయండి. మిగిలిన సొల్యూషన్ ను ఫ్యూచర్ యూజ్ కోసం భద్రపరచుకోండి. దాల్చిన మరియు తేనెలో యాంటీ బాక్టీరియల్ ప్రాపర్టీస్ కలవు.



# సినిమా




## ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న హాలీవుడ్ మూవీ

హాలీవుడ్ హర్రర్ ఫిల్మ్ ఫ్రాంచైజీ 'ఫైనల్ డెస్టినేషన్' నుంచి వచ్చిన తాజా చిత్రం 'బ్లడ్‌లైన్స్' ఇండియాలో విడుదలైన మొదటి రోజే భారీ వసూళ్లను రాబడుతుంది. మే 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలిరోజు ఏకంగా రూ. 5.25 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను సాధించింది. దీంతో ఇండియాలో హాలీవుడ్ హర్రర్ సినిమాల్లో అత్యధిక ఓపెనింగ్ డే కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో ఇది నాలుగో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో 'ది కాంజురింగ్' సిరీస్ సినిమాలు టాప్-3లో ఉన్నాయి. 'ది నన్' చిత్రం రూ. 10.80 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా, 'ది కాంజురింగ్ 2' రూ. 7 కోట్లు, 'అన్నాబెల్లే: క్రియేషన్' రూ. 6 కోట్లతో ఆ తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇండియాలో 'ఫైనల్ డెస్టినేషన్' సిరీస్‌కు మంచి క్రేజ్ ఉన్నప్పటికీ, గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. 2011లో విడుదలైన 'ఫైనల్ డెస్టినేషన్ 5' ఇండియాలో కేవలం రూ. 7.65 కోట్లు మాత్రమే వసూలు చేసింది. అయితే 'బ్లడ్‌లైన్స్' విడుదలైన రెండు రోజుల్లోనే ఈ ఫ్రాంచైజీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలవనుందని ట్రేడ్ అనలిస్టులు భావిస్తున్నారు. మొదటి రోజు నుంచే పాజిటివ్ రివ్యూలు రావడంతో ఈ సినిమా రాబోయే రోజుల్లో మరింత మంచి కలెక్షన్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే మే 17న విడుదల కానున్న టామ్ క్రూజ్ నటించిన భారీ చిత్రం 'మిషన్: ఇంపాజిబుల్ %-% డెడ్ రెకనింగ్' నుంచి దీనికి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రానికి ఆడమ్ స్టెయిన్ %ఙ% జాక్ లిపోవ్స్కీ సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. బుసిక్ %ఙ% లోరి ఎవాన్స్ టేలర్ స్క్రీన్ ప్లే అందించారు. కైట్లిన్ శాంటా జువానా, టెయో బ్రియోన్స్, రిచర్డ్ హార్మన్, ఓవెన్ పాట్రిక్ జాయ్నర్, అన్నా లోరే ముఖ్య పాత్రల్లో నటించారు.

### హిట్ జోడీ మళ్లీ కలుస్తోంది..

## షారుఖ్ ఖాన్ 'కింగ్'లో రాణీ ముఖర్జీ



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్, అందాల నటి రాణీ ముఖర్జీ మరోసారి వెండితెరపై కలిసి సందడి చేయనున్నారు. పఠాన్ సినిమాతో షారుఖ్‌కి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మరోసారి షారుఖ్‌తో కలిసి ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. కింగ్ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం మే 20 నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌లో షారుఖ్‌కి జోడిగా రాణీ ముఖర్జీ నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరూ కలిసి 'కుచ్ కుచ్ హోతా హై', 'కభీ ఖుషీ కభీ గమ్', 'కభీ అల్విదా నా కెహనా ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించారు. వీరిద్దరూ మళ్లీ కలిసి నటిస్తుండటంతో అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈ సినిమాలో రాణీ ముఖర్జీ షారుఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ తల్లి పాత్రను పోషించనున్నారు. ఈ పాత్ర సినిమా కథలో ఒక కీలకమైన మలుపు తిప్పుతుందని తెలుస్తోంది. 'కింగ్' సినిమాలో షారుఖ్ ఖాన్ ఒక కిల్లర్ పాత్రలో కనిపించనుండగా, ప్రముఖ నటుడు అభిషేక్ బచ్చన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. వీరితో పాటు దీపికా పదుకొనే, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, సుహానా ఖాన్, అర్షద్ వార్సీ, అభయ్ వర్మ వంటి భారీ తారాగణం కూడా ఈ చిత్రంలో భాగం కానున్నారు. ముంబైలో మే 20 నుంచి ప్రారంభమయ్యే మొదటి షెడ్యూల్ అనంతరం, యూరప్‌లో ఒక భారీ అంతర్జాతీయ షెడ్యూల్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారు. 'కింగ్' చిత్రం 2026 అక్టోబర్ మరియు డిసెంబర్ మధ్య విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌ను మళ్లీ చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## 'కన్నప్ప' కామిక్ మూడో ఎపిసోడ్ రిలీజ్!

మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటించగా, ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్‌లు, పాటలు పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది. ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.

## బిగ్ బాస్ తర్వాత ఓనో కంట్రోల్.. అలా మాట్లాడేలా చేశారు



'బిగ్ బాస్ తర్వాత నాకు చాలా మైనస్ అయింది. ప్లస్ కూడా అయింది. ముఖ్యంగా మైనస్ గురించి చెప్పుకొంటే.. ఆ టైంలో నాకు విపరీతంగా బలుపు పెరిగింది. ఓవర్ కాన్ఫిడెన్స్ ఎక్కువైపోయింది. అస్సలు కంట్రోల్ లో లేను. కొన్ని మాటలు నోరు జారాను. నా ఫ్రెండ్సే.. నన్ను అలా మాట్లాడేలా చేశారు. ఏందన్నా నువ్వు కానియ్ అనేవారు. అప్పట్లో నా ముందు ఎవరైనా మైక్ పెడితే నోటికొచ్చింది మాట్లాడేవాడిని. కప్పుది ఏముంది చేయించుకుందాం లాంటి అతి మాటలు మాట్లాడేవాడిని. దీనంతటికీ పక్క వాళ్ల ప్రభావమే కారణం' 'జీరోగా బిగ్ బాస్ షోకి వెళ్లాను. బయటకు వచ్చిన తర్వాత క్రేజ్ చూసేసరికి బలుపు పెరిగిపోయింది. కానీ నేను కావాలని నోరు జారలేదు. 'లక్కీ లక్ష్మ్మన్' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కూడా.. 'నా కొడకల్లారా ఇంటికి వచ్చి కొడతా' అని వార్నింగ్స్ ఇవ్వడం చేశా. ఇప్పుడు ఆ బలుపు మొత్తం తగ్గిపోయింది. సమయం రావాలంతే. అదే మొత్తం సెట్ చేస్తుంది. నాకు ఇప్పుడు టైమ్ వచ్చింది' 'చాలామంది బిగ్ బాస్ షోని తిట్టుకుంటారు కానీ.. అది నాకు చాలా నేర్పించింది. అక్కడ రియల్ గానే ఉన్నాను. బిగ్ బాస్ సీజన్ 4 బెస్ట్ అంటారు. గెలవాలనే తపన అక్కడ నేర్చుకున్నాను. ఇప్పుడు ఎలా ఉందో తెలియదు కానీ మా సీజన్ మాత్రం విలువలతో కూడిన సీజన్' అని సొహెల్ చెప్పుకొచ్చాడు. సొహెల్ మాటల బట్టి చూస్తే అతడు చెప్పింది అక్షరాలా నిజమేననిపిస్తుంది. ఎందుకంటే తొలి సీజన్ నుంచి ఇప్పటివరకు గెలిచిన ఎవరూ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేకపోయారు. పైపెచ్చు పూర్తిగా కనుమరుగైపోయారు కూడా. ఇకపై వచ్చే సీజన్లలో పాల్గొనే కంటెస్టెంట్స్ సొహెల్ మాటలు ఓసారి వింటే బెటర్ ఏమో?



## ప్రెగ్నెన్సీతో లావణ్య త్రిపాఠి.. మెగా హీరో కొత్త అవతారం చూశారా?

మెగా హీరో వరుణ్ తేజ్ ఇటీవలే అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. తాను త్వరలోనే తండ్రిగా ప్రమోట్ కాబోతున్నట్లు ప్రకటించారు. తన భార్య లావణ్య త్రిపాఠితో కలిసి ఈ శుభవార్తను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ఇక తన భార్య ప్రస్తుతం ప్రెగ్నెన్సీ ధరించడంతో మెగా హీరో కొత్త అవతారం ఎత్తాడు. తన ముద్దుల సతీమణి కోసం చెఫ్‌గా మారిపోయారు. స్వయంగా తానే పిజ్జా తయారు చేసి తన భార్యకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు మెగా హీరో. వరుణ్ తేజ్ పిజ్జా తయారు చేస్తోన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. 2023లో వీరిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. త్వరలోనే ఈ జంట మొదటి బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించనున్నారు. 2017లో వరుణ్, లావణ్యల మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది.వీరిద్దరు కలిసి 'మిస్టర్' అనే సినిమాలో తొలిసారి నటించారు. ఆ సమయంలోనే వీరికి పరిచయం ఏర్పడింది. చివరికీ వీరిద్దరి ప్రేమ సక్సెస్ కావడంతో కుటుంబ సభ్యుల ఏడడుగుల బంధంలోకి ?అడుగుపెట్టారు. వరుణ్, లావణ్యల పెళ్లి ఇటలీలో జరగగా.. హైదరాబాద్‌లో రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో నటిస్తున్నారు. మెగా కోడలు లావణ్య త్రిపాఠి సైతం సతీ లీలావతి అనే సినిమాలో కనిపించనుంది. వరుణ్‌తేజ్‌తో పెళ్లి తర్వాత మెగా కోడలిగా లావణ్య త్రిపాఠి నటిస్తోన్న మొదటి చిత్రం కావడం విశేషం.

# బీఆర్ఎస్‌లో చీలక!

-మొదటిపేజీ తరువాయి

సహకరించేందుకు రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని ఆరోపించారు. తండ్రి, కొడుకు, కూతురు, అల్లుడు మధ్య విభేదాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. రజతోత్సవ సభలో కేటీఆర్‌దే పెత్తనమని.. కవిత, హరీశ్ రావుకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని అన్నారు. హరీశ్, కవిత డమ్మీగా మిగిలారని చెప్పారు. పలు కారణాలతో కేసీఆర్ క్రియాశీలకంగా ఉండటం లేదని తెలిపారు. సభలో కూడా అంత యాక్టివ్‌గా లేరని అన్నారు. తన తరువాత బీఆర్ఎస్ చీఫ్ కేటీఆర్ అని పరోక్షంగా ఇండికేషన్ ఇచ్చారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. డీఫాల్ట్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారని, కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని వ్యాఖ్యానించారు. సభలో తండ్రీకొడుకులు కీలకంగా వ్యవహరించారని, కవిత, హరీశ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కవిత ఒంటరి అయ్యారని, ఆదిపత్య పోరు తారస్థాయికి చేరిందని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. మహిళా సమానత, సామాజిక తెలంగాణ సాధన అంశంలో బీఆర్ఎస్ విఫలమైందని కవిత అన్న వ్యాఖ్యలు వ్యూహాత్మకమేనని అన్నారు. పదవులు, ఆస్తులు అన్ని కేటీఆర్‌కేనా అంటే లేఖాస్త్రంలో కవిత తిరుగుబాటు చేశారని తెలిపారు. కవిత కేసీఆర్ పదేళ్ల పాలనపై విమర్శలు చేస్తున్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ కు రాసిన లేఖ త్వరలోనే బయటపెట్టే అవకాశం ఉందని అన్నారు. కేటీఆర్‌కే అన్ని ఇస్తుండటంతో కవిత తిరుగుబాటు జెండా ఎగురవేశారని చెప్పారు. తనను రాజకీయంగా అణిచి వేసేందుకు కేటీఆర్ కుట్ర చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. మేడే రోజున తండ్రి పాలనా వైఫల్యాలు ఎండగట్టారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు. తనను రెచ్చగొడితే మరింత రెచ్చిపోతానని చెప్పడం ఆమెలోని ఆవేదన బయటపడిందని అన్నారు. బీఆర్ఎస్‌లో ఒకే పవర్ సెంటర్ ఉండాలని కేటీఆర్ అభిమతమని అన్నారు. బీఆర్ఎస్ పై విమర్శలు చేసిన వెంటనే హరీశ్ రావు మీడియా సమావేశం పెట్టడం వెనక కేసీఆర్ హస్తం ఉందని చెప్పారు. పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ అయితే ఎల్పీ నేత



అవకాశం తనకు ఇవ్వాలని హరీశ్ రావు కండీషన్ పెట్టారని మహేశ్వర్ రెడ్డి అన్నారు. పదిమందిని తీసుకుని వేస్తే ఎల్పీ నేత అవకాశం ఇస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆరోపించారు. అందుకే హరీశ్ రావు దగ్గరికి కేటీఆర్ వచ్చి చర్చించారని అన్నారు. ఎల్పీతో పాటు అధ్యక్షుడిగా కూడా తానే ఉంటానని కేటీఆర్ చెప్పారని తెలిపారు. హరీశ్ రావు ఆలోచనలు మారిపోయాయని అన్నారు. ముందు వెళ్లిన పది మందికి తోడు మరో పదిమందిని తీసుకుని వస్తే ఎల్పీ నేత చేస్తానని హరీశ్‌కి రేవంత్ రెడ్డి చెప్పారని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇదే జరిగితే కొంప మునుగుతుందని కేటీఆర్ భయపడ్డారని అన్నారు. హరీశ్ వెంట 13 మంది, కవితతో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్‌ను వీడిన పది మందిని కలుపుకుంటే మొత్తం 27 మంది అవుతారని, ఎల్పీ నేతను చేయడానికి సహకరిస్తానని హరీశ్‌తో సీఎం అన్నారని ఆరోపించారు

బీఆర్ఎస్‌ను చీల్చడం రేవంత్ రెడ్డితో కాలేదని.. అందుకే హరీష్‌ను అడ్డం పెట్టుకొని తన పంతం నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఫారిన్ టూర్‌లోకి వెళ్లగానే బీఆర్ఎస్‌లో చీలిక రాబోతోందంటూ సంచలన కామెంట్స్ చేవారు. ఈ నెలాఖరులోగా లేదా మొదటి వారంలో చీలిక వస్తుందన్నారు. చీలిక కోసం తెరవెనుక జరగాల్సిన తంతు రేవంత్ రెడ్డి సహకారంతో హరీష్ రావు, కవితలు చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌లో ఉంటే తమకు ఎదిగే అవకాశం ఉండదని హరీష్, కవితలు ఈ వ్యూహానికి తెరతీశారంటూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

# అధికారులపై మంత్రులు గుర్రు

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులకు, ఉన్నతాధికారులకు మధ్య అంతగా పొసగడంలేదన్న వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రులు, అధికారుల మధ్య ఎక్కడా సమన్వయం కుదరడంలేదన్న వార్తలు ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మంత్రుల సూచనల మేరకు పని చేయాల్సిన ఉన్నతాధికారులు నిబంధనల సాకుతో వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది. పదిమంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులకు ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయన్న గుసగుసలు సచివాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయ్.. మంత్రులుగా ఉన్న తమ మాట కూడా తమ శాఖ అధికారులే వినకపోతే ఇంకెవరి మాట వింటారంటూ అమాత్యులు ఫైర్ అవుతున్నారట. మంత్రులు-అధికారులు పాలు, నీళ్లలా కలిసిపోయి పరిపాలనను పరుగులు పెట్టించాల్సింది పోయి? ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇద్దరి మధ్య గ్యాప్ రోజు రోజుకి పెరిగిపోతుందట. దీంతో కొంతమంది మంత్రులు.. తమ తమ పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులపై ఏకంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు, వాటి అమలు కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాలపై, పాలనలో తమ మార్కు వేసుకునేలా మంత్రులు పావులు కదుపుతున్నా అధికారులు మాత్రం.. అమాత్యుల ఆదేశాలను ఎక్కడికక్కడ బ్రేకులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా శాఖల్లో గుసగుసలు విన్పిస్తున్నాయి. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఒకటైతే అధికారుల ప్రాధాన్యతలు మరోలా ఉంటుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తుందన్న చర్చ సచివాలయవర్గాల్లో జరుగుతోంది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ కనీసం సంబంధిత మంత్రి సీతక్కకి సమాచారం ఇవ్వకుండా టెండర్లను రద్దు చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క? సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ఆది తనకు సంబంధం లేదని .. పై అధికారులు నిర్ణయం తీసుకున్నారంటూ సదరు అధికారి చెప్పినట్లు తెలిసింది . ఇక టూరిజం పాలసీ విషయంలోను సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే పాలసీలో మార్పులు చేయడంతో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాఖ ఉన్నతాధికారిపై అసహనం వ్యక్తం చేశారనే టాక్ అప్పట్లో వినిపించింది .. అటు ఎక్సైజ్ శాఖలోనూ నిబంధనలను బూచిగా చూపిస్తూ అధికారులు మంత్రి మాట వినడం లేదట .. ఇక ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల కొన్ని పనులను చేసిపెట్టాలని ఆదేశించినా సదరు




ఉన్నతాధికారి ఆ పనులు చేయడం సాధ్యంకాదని మంత్రి ముందే స్పష్టం చేశారట. ఫలానా పని చేయాలని తాను చెప్పినా అధికారి సాధ్యంకాదని చెప్పడంతో మంత్రి సైతం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. ఇక ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తన శాఖల పరిధిలోని ఓ ఉన్నతాధికారికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా .. ఆయన ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాక తల పట్టుకుంటున్నారట ? అటు ఇరిగేషన్ శాఖలో కూడా ఉన్నతాధికారి వ్యవహరించిన తీరు గతంలో చర్చనీయాంశంగా మారిందట. సదరు అధికారి కి మంత్రి కాల్ చేసినా రెస్పాండ్ కాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది .. ఇదంతా ఒక ఎత్తైతే మరికొందరు మంత్రులు తమ శాఖ అధికారులకు ఇతర మంత్రులెవరూఎలాంటి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారట .. దేనితో ఆయా శాఖలా ఉన్నతాధికారులెవరూ ఇతర మంత్రుల కాల్స్ కూడా అటెండ్ అవ్వడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి

మంత్రులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే అప్పుడప్పుడూ సమస్యలు పరిష్కరం కావడంలో కొంత జాప్యం జరుగుతుంటుంది. కానీ అధికారులు, మంత్రుల మధ్య అసలు సమన్వయమే లేకుండా వ్యవహరిస్తుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా కొంతమంది ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అమాత్యులు కూడా వారి తీరుపై ఎలా వ్యవహరించాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. అంతేకాదు? తమ తమ పేషీల్లో కొన్ని ఫైల్స్ క్లియరెన్స్ కూడా తమ అనుమతి, ప్రమేయం లేకుండా నేరుగా సీఎంవో కార్యాలయంతోనే కొందరు అధికారులు సంప్రదిస్తు క్లియర్ చేసుకోవడంపైన కూడా మంత్రులు తీవ్ర ఆగ్రహం తో తమలో తామే గింజుకుంటున్నారట. తమ పేషీల్లోనే పనిచేస్తూ తమకే తెలియకుండా నేరుగా సీఎంవో ఆఫీసు నుంచే ఉన్నతాధికారులు పనిచేస్తుండడాన్ని అమాత్యులు జీర్ణించులేకపోతున్నారట.. ఓ మంత్రి పని తీరుపై ఫిర్యాదులు రావడంతో ఆ శాఖ ఫైల్స్ ను సీఎం రేవంతే నేరుగా పరిశీలిస్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో కలకలం రేపుతోంది ? అయితే తమ తమ శాఖలపై అమాత్యులు పట్టు సాధించకపోవడంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. ఏదేమైనా ఈ వ్యవహారం మాత్రం సచివాలయం లో తీవ్ర చర్చకు దారితీస్తుందిమరి ఇప్పటికైనా మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు మినిస్టర్స్ ఆదేశాలను పాటిస్తారా? లేక ఎప్పటిలాగే డోంట్ కేర్ అనే రీతిలోనే ఉంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రుల మాట వినని అలాంటి ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఎలాంటి స్టెప్స్ తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## ఎన్ ఆర్ ఐలకు అమెరికా షాక్

**హైదరాబాద్ :** ఔఖీఎలకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న ఊ-1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే డబ్బులపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, బూ వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. ఇది ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఊ-1ః లేదా ఒ-1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది.

## 2017 నాటి కేసు..
## మంత్రి శ్రీధర్ బాబుపై కేసు కొట్టివేత

-మొదటిపేజీ తరువాయి

2017లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూసేకరణపై ప్రజా విచారణ జరుగుతున్న సమయంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన తాము నిలిచామని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. "రైతుల హక్కులను కాపాడాలని, వారికి న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే, అప్పటి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు బనాయించింది" అని ఆయన వివరించారు. దాదాపు ఎనిమిదేళ్లపాటు ఈ కేసు విచారణ కొనసాగిందని, తాజాగా నాంపల్లి కోర్టు ఈ కేసును కొట్టివేయడం సంతోషకరమని శ్రీధర్‌బాబు తెలిపారు. "ఇది ప్రజా విజయం, రైతుల విజయం. పేద రైతుల ఆవేదనను న్యాయస్థానం ఆలకించింది. నాడు అధికారం చేతిలో ఉందని మాపై అక్రమంగా కేసులు పెట్టారు, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు" అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ఉందని, తాము చట్టాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మాకు అధికారం ఉందని ఎక్కడా దాన్ని దుర్వినియోగం చేయడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత కూడా సరిగా లేదు. దానిపై విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వారు ఎవరైనా సరే, చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందే" అని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

## మహిళలే దేశానికి ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

కల్పించి మహిళలకు సోనియాగాంధీ నజరానా అందించారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించాం. విద్యార్థుల యునిఫాం కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా కల్పించాం. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలను చేసేందుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్ ను కేటాయించాం ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని మేం నమ్ముతున్నాం. స్వయం సహాయక సంఘాల సభ్యుల సంఖ్యను కోటికి పెంచుకోవాలి. మీకు ప్రోత్సాహం అందిస్త దేశంలో 16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారు. కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారు ఆర్థిక క్రమశిక్షణ మా ఆడబిడ్డల సొంతం. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించాం. మీరు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నాం. మా ఆడబిడ్డలను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ విధానం. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని' రేవంత్ రెడ్డి అన్నారు.

## జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ

-మొదటిపేజీ తరువాయి

కేసు పెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న సరస్వతి పుష్కరాలు..
## హాజరైన మంత్రి తుమ్మల

**భూపాలపల్లి:** కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

పుష్కరాలకు వెళ్లే భక్తులకు టోల్ ట్యాక్స్ రద్దు

కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ

-మొదటిపేజీ తరువాయి

తీయలేదు. మన దేశాన్ని కాపాడకోవడానికి ఎదురు దాడికి దిగాం. ప్రధాని నరేంద్ర మోదీ విలక్షణమైనటువంటి వ్యూహంతో వ్యవహరించారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఇండియా ఉంది. దేశ ఐకమత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. టెర్రరిజాన్ని అణిచివేయాల్సిన అవసరం ఉంది. కశ్మీర్ సమస్య కాదు...కశ్మీర్ ఇండియాలో పార్ట్. పీవోకేపై మాత్రమే ఇప్పుడు చర్చ. మధ్యవర్తిత్వం వర్తించడానికి అమెరికా జోక్యం అవసరం లేదు. మన సమస్యను మనం పరిష్కరించుకోగలం' అని ఆయన స్పష్టం చేశారు.

## పోలీస్ వాహనాలకు పెట్రో బకాయిలు

**అదిలాబాద్ :** తెలంగాణలో పోలీసు శాఖ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. పోలీస్ వాహనాలకు పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతోపాటు, స్టేషన్ నిర్వహణ, వాహన మరమ్మతులకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు పెండింగ్‌లో ఉండడం వల్ల పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పోలీస్ కమిషనరేట్‌లు, ఎస్పీ కార్యాలయాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. పోలీస్ వాహనాలకు ఇంధన సరఫరా కొరత రాష్ట్రవ్యాప్తంగా సమస్యగా మారింది. జనవరి 2025 నుంచి పెట్రోల్, డీజిల్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇంధన సరఫరాదారులు సేవలు నిలిపివేస్తున్నారు. కరీంనగర్ కమిషనరేట్‌లో రూ. కోటికి పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండగా, సిరిసిల్ల, రామగుండం ప్రాంతాల్లో రూ.40 లక్షలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపడం కష్టతరంగా మారింది. పోలీస్ స్టేషన్‌ల నిర్వహణకు కేటాయించాల్సిన బడ్జెట్ కూడా గత మూడు నెలలుగా అందడం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని రెండు కమిషనరేట్‌లు, రెండు ఎస్పీ కార్యాలయాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. స్టేషన్‌లలో కనీస సౌకర్యాలైన కార్యాలయ సామగ్రి, విద్యుత్ బిల్లులు, ఇతర నిత్యావసరాలకు కూడా నిధులు అందక, సిబ్బంది సొంత ఖర్చులతో ఈ బాధ్యతలను నిర్వహిస్తున్నారు .పోలీస్ వాహనాల మరమ్మతులకు సంబంధించిన బిల్లులు కూడా చెల్లించకపోవడంతో, వాహనాలు రిపేర్ కాకుండా గ్యారేజీల్లోనే ఉంటున్నాయి. దీనివల్ల అత్యవసర సమయాల్లో పెట్రోలింగ్, నేర నియంత్రణ వంటి కీలక విధులు దెబ్బతింటున్నాయి. కొన్ని సందర్భాల్లో, పోలీసులు సొంత డబ్బుతో రిపేర్‌లు చేయించి, బిల్లులు సమర్పించిన తర్వాత సర్దుబాటు చేసుకునే పరిస్థితి నెలకొంది. నిధుల కొరతతో పోలీసు సిబ్బంది తమ సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంధనం, స్టేషన్ నిర్వహణ, వాహన రిపేర్‌ల కోసం ఖర్చు చేసిన డబ్బును తిరిగి పొందడానికి నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఆర్థిక ఒత్తిడి వల్ల పోలీసుల ఉత్సాహం, విధి నిర్వహణపై ప్రభావం పడుతోందని వారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.